మూలపేట పోర్టుకు
భూమి పూజ
శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలంలో
రూ. 4,362 కోట్ల వ్యయంతో చేపట్టనున్న
మూలపేట పోర్టు పనులకు
నేడు భూమి పూజ చేయనున్న
గౌరవ ముఖ్యమంత్రి
శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..





తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త



మూలపేట పోర్టుకు
భూమి పూజ
శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల మండలం బుడగట్లపాలెం తీరంలో
రూ. 365.81 కోట్లతో ఫిషింగ్ హార్బర్ కు,
గొట్టా బ్యారేజ్ నుండి హిర మండలం రిజర్వాయర్ కు
రూ. 176.35 కోట్లతో వంశధార లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు,
కూడా నేడు శంకుస్థాపన..





epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ : fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
19-4-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 78, పేజీలు : 12 వెల : 6.50



10 ఏళ్లలో ఒక పోర్టు కడితే గొప్ప అనుకునే పరిస్థితులలో, కేవలం 4 ఏళ్లలోపే 4 పోర్టుల నిర్మాణానికి శ్రీకారం చుట్టిన జగనన్న ప్రభుత్వం..
ఇందులో భాగంగా.. ఇప్పటికే రామాయపట్నం పోర్టు పనులు ప్రారంభం, శరవేగంగా నిర్మాణం..
కాకినాడ సెజ్ పోర్టులో శరవేగంగా సాగుతున్న పనులు.. రేపటి నెలలోనే మచిలీపట్నం పోర్టుకు కూడా శంకుస్థాపన..

...ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల కలను నెరవేరుస్తూ...

నేడు
# మూలపేట పోర్టుకు
## భూమి పూజ

శ్రీకాకుళం జిల్లా రూపురేఖలు మార్చి, సమగ్ర అభివృద్ధికి బాటలు వేసే విధంగా..
సంతబొమ్మాళి మండలంలో రూ. 4,362 కోట్ల వ్యయంతో చేపట్టనున్న
మూలపేట పోర్టు పనులకు నేడు భూమి పూజ చేయనున్న
గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ..

ఎచ్చెర్ల మండలం బుడగట్లపాలెం తీరంలో రూ. 365.81 కోట్లతో ఫిషింగ్ హార్బర్ కు,
గొట్టా బ్యారేజ్ నుండి హిర మండలం రిజర్వాయర్ కు రూ. 176.35 కోట్లతో వంశధార లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు,
రూ. 300 కోట్ల వ్యయంతో మహేంద్ర తనయ ఆఫ్ షోర్ రిజర్వాయర్ ప్రాజెక్ట్ పనులకు
కూడా నేడు శంకుస్థాపన..



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి
శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి

23.5 మిలియన్ టన్నుల వార్షిక సామర్థ్యంతో జనరల్ కార్గోకు, బొగ్గుకు, కంటైనర్ తోపాటు ఇతర ఎగుమతి, దిగుమతులకు వినియోగపడేలా మొత్తం 4 బెర్తుల నిర్మాణం.. 30 నెలల్లో పూర్తి కానున్న పోర్టు పనులు..

ఆంధ్రప్రదేశ్ తో పాటు ఛత్తీస్ ఘడ్, జార్ఖండ్, మధ్యప్రదేశ్, దక్షిణ ఒడిశాల నుండి ఎగుమతులు, దిగుమతులకు అత్యంత కీలకంగా మారనున్న మూలపేట పోర్టు..

సుమారు రూ.16,000 కోట్ల వ్యయంతో రాష్ట్రంలో కొత్తగా రామాయపట్నం, మచిలీపట్నం, కాకినాడ సెజ్, మూలపేట పోర్టుల నిర్మాణం.. తద్వారా పెద్ద ఎత్తున ఉపాధి.. తక్కువ రవాణా ఖర్చుతో ఎగుమతులు..

విష్ణుచక్రం, మూలపేట గ్రామాలకు చెందిన 594 నిర్వాసిత కుటుంబాలకు పరిహారం, పునరావాసానికి రూ. 109 కోట్ల కేటాయింపు.. నౌపడలో 55 ఎకరాల్లో అధునాతన వసతులతో ఆర్ అండ్ ఆర్ కాలనీ నిర్మాణం..

మూలపేట పోర్టు ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు 25,000 మందికి ఉపాధి..

## మూలపేట పోర్టు విశేషాలు..

- పోర్టు సామర్థ్యం - సంవత్సరానికి 23.5 మిలియన్ టన్నులు..
- బెర్తుల సంఖ్య - 4
- ఎన్ హెచ్16 ను అనుసంధానం చేస్తూ 13.8 కి.మీ నాలుగు లైన్ల రహదారి..
- నౌపడ జంక్షన్ నుండి పోర్టు వరకు 10.6 కి.మీ. రైల్వే లైన్ నిర్మాణం..
- గొట్టా బ్యారేజీ నుండి 50 కి.మీల పైప్ లైన్ తో 0.5 MLD (మిలియన్ లీటర్స్ పర్ డే) నీటి సరఫరా..
- పోర్టుకు అనుబంధంగా 5000 ఎకరాల విస్తీర్ణంలో కార్గో హ్యాండ్లింగ్ మరియు పోర్టు ఆధారిత పరిశ్రమలు..

### సిక్కోలు మత్స్యకారులకు బాసటగా..

- 2018లో పాకిస్తాన్ భద్రతా దళాలకు పట్టుబడి 13 నెలలు కరాచీ జైలులో గడిపిన 20 మంది మత్స్యకారులను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే, విదేశాంగ శాఖతో పలుసార్లు మంతనాలు జరిపి 6 జనవరి 2020న వారిని విడుదల చేయించడంలో సఫలీకృతమైన జగనన్న ప్రభుత్వం..
- కరోనా లాక్‌డౌన్ సమయంలో గుజరాత్ లో చిక్కుకున్న జిల్లాకు చెందిన 3,064 మంది మత్స్యకారులను రూ. 3 కోట్ల ఖర్చుతో 46 బస్సులలో స్వస్థలాలకు చేర్చిన జగనన్న ప్రభుత్వం.. ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకూడదనే సంకల్పంతో రాష్ట్రంలో 4 కొత్త పోర్టులు, 10 ఫిషింగ్ హార్బర్లు, 3 ఫిష్ ల్యాండింగ్ సెంటర్ల ఏర్పాటు.. మరో 3 ఫిష్ ల్యాండింగ్ సెంటర్ల పనులు కూడా త్వరలో ప్రారంభం.. రాష్ట్రంలో దాదాపు ప్రతి 50 కి.మీ.ల పొడవునా ఒక పోర్టు లేక ఒక ఫిషింగ్ హార్బర్ ఏర్పాటు దిశగా అడుగులు..




ఇప్పటికే ఉన్న 6 పోర్టులు, రానున్న 4 పోర్టులతో ఆగ్నేయాసియాకు ముఖ ద్వారంగా ఆంధ్రప్రదేశ్..

## మారనున్న ఉత్తరాంధ్ర ముఖ చిత్రం..

- శరవేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖ నగరం.. రేపటి నెలలోనే భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టుకు శంకుస్థాపన.. భోగాపురం- విశాఖపట్నం మధ్య ఆరు లైన్ల రహదారి..
- విశాఖపట్నంలో ఇంటర్నేషనల్ డేటా సెంటర్ ఏర్పాటు, వచ్చే నెలలోనే..
- చురుగ్గా మంచినీళ్ల పేట ఫిషింగ్ హార్బర్ పనులు..
- పలాసలో కిడ్నీ రీసెర్చ్ సెంటర్, కురుపాంలో ట్రైబల్ ఇంజనీరింగ్ కాలేజీ, పాడేరులో వైఎస్సార్ ట్రైబల్ మెడికల్ కాలేజీ, అనకాపల్లి, విజయనగరం మెడికల్ కాలేజీల పనులు చురుగ్గా జరుగుతున్నాయి.. పార్వతీపురం మెడికల్ కాలేజీ పనులు కూడా ప్రారంభం..
- విద్యకు మరింత ప్రోత్సాహమిస్తూ ఇప్పటికే విజయనగరంలో జేఎన్‌టీయూ గురజాడ యూనివర్సిటీని ఏర్పాటు చేసిన జగనన్న ప్రభుత్వం..
- ఉద్దానం కిడ్నీ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతూ ఏకంగా రూ. 700 కోట్లతో వంశధార సర్ఫేస్ వాటర్ తో ఇచ్ఛాపురం, పలాస నియోజకవర్గాలలోని ఇళ్లకు నీళ్ళందించే బృహత్తర కార్యక్రమంలో 95 శాతం పనులు పూర్తి.. త్వరలో జాతికి అంకితం.. పాతపట్నం నియోజకవర్గానికి కూడా దీన్ని విస్తరిస్తూ మరో రూ. 265 కోట్ల పనులకు త్వరలో శంకుస్థాపన..
- సాలూరులో సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీకి జూన్ నెలలో శంకుస్థాపన..
- శ్రీకాకుళం జిల్లాలోని 11 తీర ప్రాంత మండలాల పరిధిలో విస్తారంగా లభిస్తున్న మత్స్య సంపద, టెక్కలి ప్రాంతంలోని ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన నీలి గ్రానైట్‌కు అంతర్జాతీయ స్థాయిలో మార్కెట్ సదుపాయం..
- కీలక పరిశ్రమలకు అవసరమైన ముడి సరుకులు, థర్మల్ కోల్, కోకింగ్ కోల్, ఎరువులు, ముడి జీడి గింజలు, సున్నపురాయి, వంటనూనెల దిగుమతికి కేంద్ర బిందువు కానున్న మూలపేట పోర్టు..
- ఉక్కు తయారీ కంపెనీలకు అవసరమైన బొగ్గు, ముడి ఇనుము ఎగుమతి, దిగుమతులకు, మత్స్య ఎగుమతులకు మినరల్ శాండ్, జీడి పప్పు, సోయా మీల్, గ్రానైట్, ఫెర్రో ఉత్పత్తులు, జూట్, ఐరన్ అండ్ స్టీల్ ఉత్పత్తుల ఎగుమతికి అవకాశం..
- పోర్టు అనుసంధానిత లాజిస్టిక్స్ ఏర్పాటు ద్వారా రైతులు వ్యవసాయ ఉత్పత్తులను ఎగుమతి చేసుకునే సౌలభ్యం.. తీర ప్రాంత మరియు పోర్టు పరిసర ప్రాంతాల పారిశ్రామికీకరణ దిశగా అడుగులు..
- రూ. 35 కోట్లతో పోర్టు పరిసర ప్రాంతాల అభివృద్ధి..





రాష్ట్రానికి ప్రకృతి ప్రసాదించిన అతి పెద్ద సముద్ర తీర ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు సమగ్ర ప్రణాళికతో ముందుకెళ్తున్న జగనన్న ప్రభుత్వం ...

శ్రీ. గుడివాడ అమర్‌నాథ్, పరిశ్రమలు, మౌలిక వసతులు, పెట్టుబడులు, వాణిజ్యం మరియు ఐటీ శాఖా మాత్యులు

గమనిక: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి 19 ఏప్రిల్, 2023 నాడు ఉదయం 10.30 గంటలకు శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలంలో "మూలపేట పోర్టు" పనులకు భూమి పూజ చేస్తారు. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్లలో లైవ్ లో వీక్షించవచ్చు.

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



మంగళవారం జబల్‌పూర్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్

# మూలపోర్టుకు నేడు సిఎం శంకుస్థాపన

≫ అమర్నాథ్ తెలిపారు. మూలపేట పోర్టు, సిక్స్‌లైన్ హైవే నిర్మాణం పూర్తయితే శ్రీకాకుళం జిల్లా పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందుతుందని అమర్నాథ్ ఆశాభావం వ్యక్తం చేశారు. వచ్చేనెల మూడవ తేదీన సుమారు 3,500 కోట్ల రూపాయలతో నిర్మించనున్న భోగాపురం ఎయిర్‌పోర్టుకు జగన్మోహన్‌రెడ్డి శంకుస్థాపన చేయనున్నారని అమర్నాథ్ తెలిపారు. గత ప్రభుత్వం ఈ ప్రాంతానికి ఎప్పుడైనా ఇంత మేలు చేసిందా అని ఆయన ప్రశ్నించారు. భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ మూలపేట పోర్ట్ నిర్మాణం పూర్తయితే పెట్రోకెమికల్, ఒడిశా తదితర రాష్ట్రాల నుంచి మినరల్స్, గ్రానైట్స్, వివిధ రకాల ఉత్పత్తులు దేశ, విదేశాలకు ఎగుమతి చేయడానికి ఎంతగానో ఉపకరిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఇటీవల విశాఖలో జరిగిన ఇండస్ట్రియల్ సమ్మిట్లో వచ్చిన ఎంఓయులు ఒక్కొక్కటిగా కార్యరూపం దాలుస్తున్నాయని చెప్పారు. రామాయపట్నం పోర్టుకు సమీపంలో 3,500 ఎకరాల భూమిని పారిశ్రామిక అవసరాల కోసం సిద్ధంచేశామని, అలాగే మూలపేట వద్దఉన్న కేంద్రప్రభుత్వ భూములను కూడా రాష్ట్రప్రభుత్వానికి బదలాయించమని కోరామని ఆయన వివరించారు. ఏది ఏమైనా మూలపేట పోర్ట్, భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులతో ఉత్తరాంధ్ర ముఖచిత్రం మారబోతుందని మంత్రి అమర్నాథ్ స్పష్టం చేశారు.

**విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను కేంద్ర ప్రభుత్వమే నడపాలి:** ఇదిలాఉండగా విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణపై కేంద్రప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలకు సంబంధించి విలేకరులు అడిగిన ప్రశ్నకుమంత్రి అమర్నాథ్ సమాధానంచెబుతూ విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ కేంద్రప్రభుత్వ సంస్థగానే ఉండాలని, ప్లాంట్‌ను విక్రయించడానికి కేంద్రప్రభుత్వంచేస్తున్న ప్రయత్నాలను విరమించుకోవాలని మంత్రి అమర్నాథ్ విజ్ఞప్తి చేసారు.

# అవినాష్‌కు ఊరట!

≫ రని తెలిపారు. అయితే దీనిపై సిబిఐ తరపు న్యాయవాది తన వాదనలు వినిపిస్తూ మంగళవారం నాటి విచారణకు అవినాష్ రెడ్డి రానవసరం లేదని, హైకోర్టులో దీనిపై విచారణ వున్నందున మినహాయింపు ఇవ్వామని, బుధవారం నుంచి వరుసగా విచారణకు రావాలని ఆయన తెలి పారు. ఇదే సమయంలో వివేకా హత్య కేసులో కస్టడీలోకి తీసుకున్న భాస్కర్ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డిలతో కలిపి అవినాష్ రెడ్డిని విచారిస్తామని సిబిఐ తరపు న్యాయవాది హైకోర్టుకు విన్నవించారు. వివేకా హత్య కేసులో అవినాష్ రెడ్డి నుంచి మరింత సమాచారం సేకరించాల్సి వుందని, ఈ క్రమంలోనే ఆయనకు ముందస్తు బెయిలు ఇవ్వరాదని సిబిఐ తరపు న్యాయవాది హైకోర్టును కోరారు. వివేకా హత్య గురించి అవినాష్ రెడ్డితో పాటు ఆయన తండ్రి భాస్కర్ రెడ్డికు ముందుగానే తెలుసు నని, అయితే వీటిని తండ్రి కొడుకులు దాచిపెట్టారని ఆయన వాదించారు. గతంలో నాలుగుసార్లు అవినాష్ రెడ్డిని విచారించిన సమయంలో ఆయన సిబిఐ అధికారులకు సహకరించలేదని సిబిఐ తరపు న్యాయవాది తెలిపారు. ఈ కేసులో సిబిఐ అధికారులు పూర్తి శాస్త్రీయత ఆధారంగా విచారణ చేశారని, ఇదే క్రమంలో నిందితులకు సంబంధించి అన్ని ఆధారాలను సేకరించారని ఆయన తెలిపారు. ఇక వివేకా హత్య కేసుకు ఆర్థిక కారణాలు, కుటుంబ కలహాలు, వివాహేతర సంబంధాలు వంటి కారణాలు లు ఎంతమాత్రం కాదని సిబిఐ తరపు న్యాయవాది వాదించారు. ఇక వివేకా హత్యకు వాడిన ఆయుధం ఇప్పటి వరకు రికవరీ కాలేదని, హత్య జరిగిన తరువాత నిం దితుడు ఆయుధంతో అవినాష్ రెడ్డి ఇంటికి వెళ్లినట్లు సిబిఐ వద్ద కచ్చితమైన ఆధారాలు వున్నాయని న్యాయవాది హైకోర్టుకు విన్నవించారు. ఇక ఇదే కేసులో వివేకా కు నయ డాక్టర్ సునీత రెడ్డి తరపు న్యాయవాది తన వాదనలు కూడా హైకోర్టుకు వినిపిస్తూ సిబిఐ విచారణకు పిలిచిన ప్రతిసారి అవినాష్ రెడ్డి విచారణకు హాజరవుతున్నా రని, అయితే నిందితులు మాత్రం అవినాష్ ప్రమేయంపై సిబిఐకి ఆధారాలు అందించారని, దీనిని కచ్చితంగా పరిశీలించాలని ఆయన హైకోర్టును కోరారు. ఈ కేసులో అందరి వాదనలు విన్న హైకోర్టు అవినాష్ రెడ్డి ముందస్తు బెయిలుపై ఈ నెల 25వ తేదీన తీర్పును వెలువరిస్తామని, అప్పటి వరకు ఆయనను అరెస్టు చేయరాదని సి బిఐని ఆదేశించింది. ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులను జారీ చేసింది. అదే సమయంలో సిబిఐ విచారణను వీడియో, ఆడియో తీయడంతో పాటు వీటిని కోర్టుకు సమర్పించాలని హైకోర్టు ఆదేశించింది.

ఇదిలావుండగా వివేకా హత్య కేసులో భాస్కర్ రెడ్డి, ఉదయ్‌కుమార్ రెడ్డిలకు ఆరు రోజుల పాటు సిబిఐ కస్టడీ ఇస్తూ హైకోర్టు ఆదేశించింది. బుధవారం నుంచి ఈ నెల 24వ తేదీ వరకు వీరిని సిబిఐ కస్టడీలోకి తీసుకుని విచారించవచ్చని హైకోర్టు ఆదేశించింది. హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో బుధవారం నుంచి చంచల్‌గూడ జైలు లో వున్న భాస్కర్ రెడ్డి, ఉదయ్‌కుమార్ రెడ్డిలను సిబిఐ అధికారులు ఆరు రోజుల పాటు కస్టడీలోకి తీసుకుని కోఠిలోని సిబిఐ కార్యాలయానికి తరలించి విచారించనున్నారు. ఇదే సమయంలో బుధవారం నుంచి అవినాష్ రెడ్డిని కూడా సిబిఐ విచారించనుండటంతో, వివేకా హత్య కేసులో భాస్కర్ రెడ్డి, ఉదయ్‌కుమార్ రెడ్డిలతో పాటు అవి నాష్ రెడ్డిలను సిబిఐ అధికారులు తొలిసారిగా ఏకకాలంలో విచారించనున్నారు. కాగా భాస్కర్ రెడ్డి, ఉదయ్‌కుమార్ రెడ్డి, అవినాష్ రెడ్డిల విచారణను పురస్కరించుకుని కోఠిలోని సిబిఐ కార్యాలయం వద్ద భారీ భద్రతను ఏర్పాటు చేశారు. వైకాపా అను చరులు, కార్యకర్తలు ఎవరూ సిబిఐ కార్యాలయం వద్దకు దారిదాపుల రాకుండా చూసే ందుకు స్థానిక పోలీసులను కూడా రంగంలో దించారు.



మంగళవారం న్యూఢిల్లీలో రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో భేటీ అయిన అసోం గవర్నర్ గులాబ్‌చంద్

# పంట కాల్వల ఆధునీకరణ

≫ అయ్యే వ్యయం తదితరంశాలపై సిఎం సమావేశంలో అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఉభయగోదావరి, కృష్ణా, గుంటూరు నాలుగుజిల్లాలతో పాటుగా, పులివెందుల, విశాఖ పట్టణంలను కాలుష్యరహిత కాల్వల అభివృద్ధి పరిధిలో చేర్చాలన్నారు. సెల్ఫ్ సస్టెయినబిలిటీ వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమాలన్ని నాడు, నేడు కార్యక్రమాల పరిధిలో నిర్వహిస్తున్నందున ప్రస్తుత స్థితిలో ఫోటోలు తీయాలన్నారు. కాల్వలపై పార్కులు, పార్కింగ్ నిర్మాణానికి ముందుకు వచ్చే దాతల పేర్లలతో వాటిని ఏర్పాటు చేయా లన్నారు. మిషన్ కార్యక్రమాలను ముఖ్యమంత్రి కార్యాలయాధికారి ఒకరు నిరంతరం పర్యవేక్షిస్తారన్నారు. కాల్వకట్టల ఆధునీకరణ కోసం వాటిపై ఉండే నివాశితులపు ఖాళీ చేయించే సందర్భంలో వారికి కచ్చితంగా ప్రత్యామ్నయం చూపించాలన్నారు.

# సిఎం జగన్‌తో డిజిపి రాజేంద్రనాథ్ భేటీ

**విజయవాడ,ఏప్రిల్ 18,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితులపై సీఎం జగన్మోహనరెడ్డి మంగళవారం తన వ్యక్తిగత కార్యాల యంలో కీలక సమీక్షను నిర్వహించారు. డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డితో సీఎం జగన్ ఈ సమీక్షను నిర్వహించినట్లు సమాచారం. ప్రస్తుతం శాంతి భద్రతల పరిస్థితులు, కరోనా కొత్త వేరియంట్ కన్పిస్తుందనే అంశాలను దృష్టిలో పెట్టుకుని సీఎం జగన్ పలు అంశాలను ఈ సమావేశంలో చర్చించినట్లు సమాచారం. వివేకానందరెడ్డి హత్య కేసులో కీలక పరిణామాలు చోటు చేసుకోవడం, భాస్కరరెడ్డి అరెస్ట్ అనంతర పరిణామాలు. సీబీఐ విచారణకు నేటి ఉదయం ఎంపీ అవినాష్‌రెడ్డి హాజరు కావడం తదితరంశాలపైన సమీక్షలో చర్చ జరిగినట్లు సమాచారం. అవినాష్‌రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు నిర్ణయంతో పాటుగా, సాయంత్రం అయిదుగంటలకు సీబిఐ విచారణ అవినాష్‌రెడ్డి హాజరయ్యే సందర్భంలో అరెస్ట్ చేసేందుకు అవకాశం ఉందన్న సీబీఐ న్యాయవాదులు కోర్టులో చేసిన వ్యాఖ్యలను దృష్టిలో ఉంచుకోవాలని సీఎం జగన్ డీజీపీని ఆదేశించినట్లు సమాచారం. అవినాష్‌రెడ్డిని అరెస్ట్ చేస్తే రాష్ట్రంలో శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనే అంశంపై డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డితో కీలకంగా మాట్లాడినట్లు సమాచారం. శాంతియుత వాతావరణానికి భంగం కలిగే దిశలో ఏ ఆందోళన ఉన్నా పోలీసు తీవ్రంగానే స్పందించాలని డీజీపీకి సూచించినట్లు సమాచారం. ఎట్టి పరిస్థితుల్లో సున్నిత పరిస్థితులు తలెత్తకుండా చట్టపరంగా తీవ్రం గానే వ్యవహరించాలని సూచినట్లు చెబుతున్నారు. ఇక ఇదే సందర్భంలో పార్టీ పరంగా ఎలాంటి వ్యూహం అమలు చేయాలన్న విషయంపై సీఎం జగన్ ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామ కృష్ణారెడ్డితో చర్చించినట్లు సమాచారం.

# మేలోగా 5 లక్షల ఇళ్లు రెడీ

≫ పూర్తి సహాయ సహకారాలు అందించి సిఎం జగన్ లక్ష్యానికి అనుగుణంగా ముందుకు సాగాలని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖా మంత్రి జోగి రమేష్ చెప్పారు. మంగళవారం ఏలూరు జిల్లాలో నిర్మితమవుతున్న జగనన్న కాలనీలను మాజీ ఉప ముఖ్యమంత్రి ఆళ్ళనానితో కలిసి మంత్రి రమేష్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏలూరు కలెక్టరేట్‌లోని గోదావరి సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆళ్ళనానితో కలిసి పాల్గొన్న మంత్రి రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో 30 లక్షల మందికి స్థలాలు కేటాయించడంతో పాటు ఇళ్ళు కూడ నిర్మించి పేదోడి సొంతింటి కల నెరవేర్చేందుకు సిఎం జగన్ అన్ని చర్యలు తీసుకున్నారన్నారు. ఈ ఏడాది మే నెలలో సిఎం జగన్ 5 లక్షల మందికి ఇల్లు ప్రారంభించడానికి శ్రీకారం చుట్టారన్నారు. అందువల్ల అధికారులు ఇల్లు నిర్మాణ లక్ష్యాలను బరువుగా కాకుండా బాధ్యతగా అనుకుని నిర్ణీత కాల వ్యవధిలో పూర్తి చేసేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. జూన్ 10వ తేదీ తర్వాత వర్షాకాలం కావడంతో ఈ నెలన్నర ఎంతో కీలకమైన సమయమని, అందువల్ల ఈలోగా సాధ్యమైనంత మేర ఇల్లు నిర్మాణాలు నిరాటకంగా పూర్తి చేయాలని చెప్పారు. జగనన్న ఇళ్ళ పధకాన్ని సిఎం జగన్ 2020 డిసెంబర్ నెలలో ప్రారంభించారని, ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని 30 లక్షల మంది నిరుపేదలకు ఇళ్ళ స్థలాలు అందించడంతో పాటు ఇల్లు కూడ నిర్మించి ఇస్తున్నామన్నారు. ఇందుకోసం 25 వేల ఎకరాలను సేకరించామని, ఇందుకు 12 వేల కోట్లు ఖర్చు చేశామన్నారు. వీరిలో 21 లక్షల 30 వవేల మంది పేదలకు ఇళ్ళు మంజూరు చేశామని, ఇందుకు 45 వేల కోట్లు ఖర్చవుతుందన్నారు. జగనన్న ఇళ్ళ పధకానికి గత ఆర్థిక సంవత్సరంలో 10 వేల 500 కోట్లు ఖర్చు చేశామని, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 15 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాన్ని 2024వ సంవత్సరంలోగా పూర్తి చేసేందుకు లక్ష్యంగా నిర్ణయించామని, ప్రస్తుతం 3.50 లక్షల జగనన్న ఇళ్ళ నిర్మాణాలు పూర్తి చేశారన్నారు. ఈ ఇళ్ళ నిర్మాణానికి నిధుల కొరత లేదని, ఇప్పటికే మౌలిక సదుపాయాలకు సంబంధించి 600 కోట్లు బిల్లులు చెల్లించడం జరిగిందన్నారు.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:18/04/23

DAY - SINGAM SERIES Dr No:183
1st Prize Rs.100000/- 169639
2nd Prize Rs.7000/- 27637
3rd Prize Rs.3500/-
05877 21094 27688 50116 55890
60445 65603 68781 89159 92744
4th Prize Rs.200/-
0541 0915 2355 2635 2644 4418 4935
5786 7653 8845
5th Prize Rs.100/-
0077 1323 2319 2856 3041 4945 5007
5075 7028 9120
6th Prize Rs.50/-
0018 1611 3229 4616 5856 7709 9062
0124 1632 3370 4650 5879 7850 9161
0133 1678 3399 4679 6025 7938 9178
0137 1692 3434 4772 6046 8138 9222
0489 1757 3567 4985 6220 8167 9494
0583 1783 3833 5055 6233 8175 9536
0925 1910 3838 5247 6435 8233 9610
0935 2091 3884 5338 6697 8319 9812
1076 2129 3997 5365 6847 8345 9820
1116 2265 4136 5447 7072 8513 9888
1218 2568 4278 5498 7131 8520
1320 2649 4283 5670 7236 8862
1514 2690 4293 5725 7433 8924
1565 2728 4471 5732 7516 8950
1574 2766 4557 5809 7692 9055

DAY - KUIL SERIES Dr No:183
1st Prize Rs.100000/- 523243
2nd Prize Rs.7000/- 09397
3rd Prize Rs.3500/-
21369 31715 34256 42226 48213
52348 65588 74170 97280 97802
4th Prize Rs.200/-
0181 0623 2366 2541 3432 4306 5125
6041 6826 9739
5th Prize Rs.100/-
0075 0892 1503 2608 4291 5139 5889
5923 7091 8500
6th Prize Rs.50/-
0048 1333 2587 4173 6287 7538 9141
0058 1348 2633 4506 6415 7577 9202
0141 1364 2725 4513 6599 7686 9210
0157 1383 3150 4529 6706 7737 9340
0203 1528 3192 4632 6747 7760 9430
0233 1595 3277 5087 6765 7976 9460
0346 1606 3370 5229 6858 8367 9597
0665 1963 3371 5303 6865 8479 9661
0773 1976 3373 5426 6876 8489 9672
0789 2304 3454 5442 6898 8818 9863
0873 2309 3478 5541 7042 8894
0904 2316 3573 5803 7056 8910
1067 2410 3739 5963 7074 8911
1289 2446 3993 6009 7419 9012
1291 2483 4112 6191 7452 9096

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:18/04/23

DAY - ROSA SERIES Dr No:183
1st Prize Rs.100000/- 789564
2nd Prize Rs.7000/- 56128
3rd Prize Rs.3500/-
05486 14005 14822 22793 24407
28199 41081 41183 54151 97352
4th Prize Rs.200/-
0202 1108 2263 3259 4322 5594 5675
9170 9200 9261
5th Prize Rs.100/-
0069 0174 1539 2650 2760 3314 3728
4561 5155 5425
6th Prize Rs.50/-
0019 1850 4175 5075 6271 7676 8826
0037 2045 4205 5212 6414 7737 8906
0079 2069 4247 5265 6516 7803 8921
0102 2089 4284 5353 6544 7895 8964
0230 2411 4291 5411 6547 8103 9374
0648 2483 4525 5467 6553 8187 9378
0664 2561 4637 5576 6615 8229 9618
0809 2731 4674 5667 6754 8336 9632
0859 2957 4698 5774 6790 8473 9904
0879 3056 4811 5787 7072 8491 9927
1200 3237 4847 5790 7318 8513
1430 3307 4848 5825 7388 8685
1459 3916 4849 5872 7470 8698
1516 4012 4893 6040 7531 8701
1645 4063 4919 6165 7674 8713

DAY - DEAR SERIES Dr No:183
1st Prize Rs.100000/- 693852
2nd Prize Rs.7000/- 24081
3rd Prize Rs.3500/-
10652 19596 29708 36203 47539
54213 60214 66849 70038 81747
4th Prize Rs.200/-
0329 0575 1682 4980 5428 5536 7083
7311 7321 8522
5th Prize Rs.100/-
2410 3851 4797 4807 7042 7208 7753
8075 8250 9121
6th Prize Rs.50/-
0003 0980 1754 2912 4172 6500 8551
0156 0999 1786 2927 4631 6598 8593
0255 1302 1913 3010 4840 6663 8704
0297 1304 2095 3030 4878 6714 8729
0324 1333 2118 3031 4935 6884 9081
0454 1421 2282 3205 4952 7115 9173
0563 1463 2378 3297 5150 7194 9233
0566 1483 2395 3429 5299 7349 9419
0592 1526 2403 3620 5467 7390 9677
0624 1618 2428 3748 5616 7591 9952
0708 1632 2459 3886 5737 7669
0742 1661 2490 3922 5832 7778
0746 1707 2499 4072 5841 7889
0830 1713 2791 4100 5927 8067
0963 1738 2832 4106 5997 8172

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:18/04/23

DAY - THANGAM SERIES Dr No:183
1st Prize Rs.100000/- 134695
2nd Prize Rs.7000/- 12814
3rd Prize Rs.3500/-
04542 40399 43791 67810 70871
71236 74338 89182 92421 99065
4th Prize Rs.200/-
0371 1783 2613 3162 3839 4728 6599
9465 9714 9798
5th Prize Rs.100/-
0180 0867 1884 1900 1929 3504 4319
5449 6134 6658
6th Prize Rs.50/-
0045 2430 4271 5578 6928 8082 9555
0050 2479 4279 5682 6955 8169 9567
0329 2677 4346 5709 7118 8575 9573
0375 3189 4576 5850 7198 8614 9576
0503 3236 4591 5923 7224 8710 9656
0840 3251 4672 6084 7238 8711 9711
0982 3390 4702 6462 7349 8980 9812
1475 3433 4779 6537 7369 9100 9845
1731 3577 4787 6540 7461 9153 9922
1771 3702 4918 6600 7481 9187 9966
1781 4013 5194 6726 7581 9200
2039 4036 5369 6754 7656 9323
2162 4108 5476 6789 7728 9411
2244 4181 5511 6808 8022 9463
2403 4198 5520 6838 8026 9542

DAY - VAIRAM SERIES Dr No:42
1st Prize Rs.50000/- 219478
2nd Prize Rs.7000/- 88875
3rd Prize Rs.3500/-
04470 10977 12994 19703 60679
63000 71886 83880 85961 87865
4th Prize Rs.200/-
0116 0361 0576 0900 2579 3128 4948
5337 7795 9411
5th Prize Rs.100/-
0394 2453 3122 3456 3507 4653 5821
7024 9876 9933
6th Prize Rs.50/-
0088 2071 4077 5209 6444 7652 9208
0160 2340 4114 5233 6482 7661 9256
0262 2345 4226 5321 6509 7687 9365
0273 2427 4246 5345 6705 7972 9448
0387 2570 4295 5542 6711 8094 9453
0520 2808 4416 5568 7092 8180 9565
0528 2835 4474 5713 7099 8275 9657
0793 3002 4586 5773 7174 8372 9697
0805 3335 4684 5805 7253 8477 9772
0909 3447 4800 5808 7360 8524 9854
1405 3496 4834 5817 7361 8643
1577 3630 4903 5917 7372 8829
1621 3739 5054 6163 7519 9110
1793 4036 5097 6348 7593 9182
1906 4052 5147 6362 7604 9204

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:18/04/23

DAY - NALLANERAM SERIES Dr No:183
1st Prize Rs.50000/- 259178
2nd Prize Rs.7000/- 57758
3rd Prize Rs.3500/-
14017 15447 27518 31922 36399
42818 43875 47720 60341 88456
4th Prize Rs.200/-
0829 0831 2974 3018 3530 3894 4577
7273 7468 8704
5th Prize Rs.100/-
0265 1054 1715 2003 2184 2890 3901
5656 6906 7994
6th Prize Rs.50/-
0030 1340 2779 4136 6211 7804 9223
0159 1372 3251 4139 6251 7879 9230
0197 1430 3252 4159 6322 8031 9236
0339 1479 3328 4220 6349 8098 9474
0378 1483 3370 4282 6631 8376 9488
0385 1511 3397 4320 6652 8408 9598
0447 1782 3476 4610 6808 8440 9698
0834 1909 3697 5045 6815 8491 9864
0869 1923 3782 5134 7111 8548 9898
0929 1990 3876 5275 7142 8645 9936
0941 2255 3898 5374 7333 8709
1020 2289 4027 5628 7340 8996
1076 2321 4050 5636 7404 9027
1172 2462 4081 5836 7455 9171
1188 2718 4126 6133 7545 9197

DAY - MANI SERIES Dr No:42
1st Prize Rs.50000/- 644542
2nd Prize Rs.7000/- 89139
3rd Prize Rs.3500/-
03754 13084 21810 28361 57660
63605 86704 88130 95696 96253
4th Prize Rs.200/-
0268 0778 0791 1974 2359 4191 6327
6363 8352 8437
5th Prize Rs.100/-
1819 2566 4430 5385 5721 5929 6429
7303 8115 8604
6th Prize Rs.50/-
0005 1350 2737 4274 5847 7269 8846
0183 1449 2766 4299 5857 7352 8929
0290 1504 2821 4365 5901 7355 9027
0388 1522 2890 4440 5956 7402 9065
0578 1775 2974 4514 5968 7414 9082
0701 2111 3295 4633 6013 7718 9184
0733 2118 3323 4841 6175 7833 9535
0857 2196 3329 4866 6220 7986 9824
0877 2276 3474 4948 6383 8006 9844
0879 2315 3612 4958 6539 8048 9931
0900 2479 3776 5070 6561 8120
0925 2526 3889 5217 6716 8246
1172 2608 3901 5368 6886 8479
1225 2724 3927 5450 7013 8536
1275 2727 4166 5758 7151 8627

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:18/04/23

DAY - KUMARAN SERIES Dr No:183
1st Prize Rs.50000/- 328393
2nd Prize Rs.7000/- 39460
3rd Prize Rs.3500/-
01750 28430 48829 49881 66588
66888 86672 86776 87292 90821
4th Prize Rs.200/-
0765 1623 2222 2921 3394 5624 7452
7790 8722 9890
5th Prize Rs.100/-
0039 0516 0587 1874 2047 5396 5980
8964 9428 9563
6th Prize Rs.50/-
0076 1845 3032 4789 6354 7923 8982
0223 1920 3137 5066 6385 7924 9103
0241 1955 3202 5119 6634 8002 9159
0298 1976 3913 5191 6682 8049 9239
0352 2241 3996 5367 6766 8092 9240
0586 2294 4024 5408 6805 8210 9243
0719 2314 4027 5630 6808 8334 9263
0781 2419 4192 5686 6922 8414 9332
0852 2550 4208 5779 6931 8447 9722
0863 2564 4387 5840 6956 8479 9932
0870 2631 4472 5912 7075 8628
1026 2766 4474 5970 7107 8758
1517 2862 4481 6013 7238 8832
1675 2865 4503 6207 7723 8931
1680 2893 4577 6328 7761 8934

DAY - VISHNU SERIES Dr No:183
1st Prize Rs.50000/- 435245
2nd Prize Rs.7000/- 57122
3rd Prize Rs.3500/-
00179 12058 24460 26041 26986
27009 34768 75424 85573 86256
4th Prize Rs.200/-
1696 2274 4172 4422 5135 6079 7157
7245 7730 8496
5th Prize Rs.100/-
0547 0918 1868 2105 3249 3605 3666
7590 8308 8556
6th Prize Rs.50/-
0095 1679 3179 4434 6298 7537 8744
0140 1721 3242 4437 6316 7581 8792
0202 1775 3310 4515 6365 7645 8881
0386 2033 3335 4574 6450 7703 9191
0442 2077 3354 4737 6694 7802 9282
0666 2167 3630 4785 6844 7828 9466
0755 2372 3651 4805 6879 7877 9612
0789 2382 3801 5583 6907 8025 9723
1310 2385 3826 5591 6936 8058 9761
1412 2634 3901 5726 7021 8257 9963
1446 2662 3911 5871 7143 8322
1456 2843 4231 5921 7153 8334
1532 2924 4287 6218 7254 8482
1589 3010 4346 6252 7284 8523
1637 3054 4382 6286 7400 8664

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:18/04/23

SWARNALAXMI SERIES Dr No:183
1st Prize Rs.50000/- 831719
2nd Prize Rs.7000/- 64229
3rd Prize Rs.3500/-
18742 29230 29952 31303 42612
53103 64730 86374 86822 97227
4th Prize Rs.200/-
1266 1786 2564 3054 5530 7001 7697
7997 9444 9841
5th Prize Rs.100/-
0582 0756 1256 3958 4463 5175 5190
5700 6797 7264
6th Prize Rs.50/-
0204 1765 3042 4908 6083 7736 9059
0239 2110 3072 5027 6103 7830 9129
0488 2144 3369 5172 6164 8068 9164
0681 2170 3707 5393 6301 8115 9240
0778 2209 3767 5451 6502 8141 9277
0809 2363 3818 5464 6541 8165 9303
0885 2380 3886 5588 6609 8216 9331
0908 2387 3918 5621 6635 8266 9623
1094 2409 4150 5694 6664 8569 9734
1188 2442 4191 5727 6683 8632 9898
1330 2499 4221 5882 6711 8678
1355 2718 4234 5921 6742 8737
1439 2837 4235 5930 6855 8777
1506 2905 4419 5992 7335 8793
1678 2951 4682 6059 7455 9034

DAY - LION SERIES Dr No:42
1st Prize Rs.50000/- 952928
2nd Prize Rs.7000/- 96633
3rd Prize Rs.3500/-
17977 28121 28874 39462 41330
52195 63870 74802 85374 85700
4th Prize Rs.200/-
3085 3449 3807 4033 5398 7751 7973
8059 8361 9192
5th Prize Rs.100/-
0704 1699 2842 4457 4704 5845 6720
7079 7113 8962
6th Prize Rs.50/-
0146 1555 2668 3983 5900 7056 9247
0247 1600 2778 4121 6014 7405 9353
0279 1694 2876 4162 6203 7577 9448
0331 1702 3095 4440 6309 7697 9491
0653 1777 3182 4475 6317 8041 9540
0768 1778 3193 4523 6357 8422 9560
0795 1801 3228 4823 6475 8445 9701
0838 1818 3327 4979 6500 8510 9741
1001 1961 3335 5055 6557 8620 9746
1016 1972 3436 5135 6612 8630 9960
1060 2189 3713 5244 6702 8654
1192 2326 3774 5334 6752 8704
1291 2366 3854 5376 6859 9054
1386 2444 3922 5629 6926 9070
1484 2655 3977 5774 7027 9082

# 'భూ'రిజిస్ట్రేషన్‌లో గోల్‌మాల్!

≫ 44 సెంట్లు, 125/2ఎలో 99 సెంట్లు, 124/2సిలో 26 సెంట్లు కలిపి 20.19 ఎకరాల భూమి ఉందని, జిరాయితి పట్టా అనువంశీకమని 1బిలో వెబ్‌ల్యాండ్‌లో పొందు పరిచారు. 27.12.2021న చింతకొమ్మదిన్నె తహశిల్దారు మహేశ్వర్‌రెడ్డి, 08.03.2022న తహశిల్దారు విజయ్‌కుమార్ పేరుతో ఉన్న పత్రాలను ఆధారంగా పెట్టుకొని కడప రూరల్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ కోసం ఈ యేడాది ఫిబ్రవరిలో వెళ్లారు. సబ్‌రిజిస్ట్రార్ శ్యామలాదేవి వెంటనే రిజిస్ట్రేషన్ చేయకుండా పెండింగ్ డాక్యుమెంట్ కింద 16.02.2023న (పెండింగ్ నంబరు 80/2023) నమోదు చేశారు. తర్వాత 27.02.2023న పెండింగ్ పెట్టిన డాక్యుమెంట్‌ను సబ్‌రిజిస్ట్రార్ రిజిస్ట్రేషన్ (డాక్యుమెంట్ నంబరు 2066/2023) చేశారు. అయితే రిజిస్ట్రేషన్ ప్రకారం తహశిల్దారు కె.విజయ్‌కుమార్ డిజిటల్ సంతకంతో చూపిన భూములు రెవెన్యూ వెబ్‌ల్యాండ్‌లో అదృశ్యమ య్యాయి. దీన్నిబట్టి చూస్తే వెబ్‌ల్యాండ్‌లో 6మందికి సంబంధించిన సర్వేనంబర్లను నమోదు చేసి వెంటనే తొలగించినట్లు తెలుస్తోంది. రిజిస్ట్రేషన్ కోసం ఇచ్చిన ఖాతా నంబరు కూడా బోగస్ అని తెలుస్తోంది. అసలు 1బిలో ఎలాంటి ఆధారాలు లేకుండానే సబ్‌రిజిస్ట్రార్ 50కోట్ల విలువైన భూములు రిజిస్ట్రేషన్ చేయడం వెనుక పెద్దఎత్తున అక్రమాలు చోటు చేసుకొన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. జాతీయ రహదారి పక్కనే ఉన్న భూములను తక్కువ విలువతో రిజిస్ట్రర్ చేసినట్లు తెలుస్తోంది. రింగ్‌రోడ్ పక్కనే భూములు ఉన్నట్లు 1బిలో స్పష్టంగా కనిపిస్తోంది. అలాంటప్పుడు ప్లాట్ల కింద కాకుండా ఎకరా చొప్పున విలువ కట్టి ఎలా రిజిస్ట్రేషన్ చేశారో అంతుబట్టడంలేదు. వీటన్నింటిని పరిశీలిస్తే అక్రమ రిజిస్ట్రేషన్‌కు రెరెవెన్యూ అధికారులు కూడా సహకరించినట్లు తెలుస్తోంది. రాష్ట్ర స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్‌శాఖ ఐజి ఆదేశాలను సబ్‌రిజిస్ట్రార్ ఏమాత్రం ఖాతరు చేయకుండా 50 కోట్ల విలువైన భూములను రిజిస్ట్రేషన్ చేసినట్లు స్పష్టమవుతోంది. ఈ రిజిస్ట్రేషన్‌పై కడప రిజిస్ట్రార్ చెన్నకేశవరెడ్డికి కూడా అసలు బాధితులు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. జిల్లా రిజిస్ట్రార్ పట్టించుకోకపోండంతో ఐజి రామక్రిష్ణకు ఫిర్యాదు చేసినట్లు విశ్వసనీ యవర్గాల ద్వారా తెలిసింది. ఈ నేపథ్యంలో ఈ అక్రమ రిజిస్ట్రేషన్ వ్యవహారంలో అటు రెవెన్యూ అధికారులు, ఇటు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్‌శాఖ ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వేచి చూడాల్సిందే.

# మళ్లీ ప్రత్యక్ష రాజకీయాల్లోకి రఘువీరా

≫ రాజకీయాల గురించి ప్రస్తావించే వారు కాదు. పిసిసి అధ్యక్షులుగా రఘువీరారెడ్డి పని చేసిన తర్వాత డా.శైలజానాథ్ పిసిసి అధ్యక్షులు అయ్యారు. ఆయన పదవి కాలం ముగిసింది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా రుద్రమరాజు కొనసాగుతున్నారు. డా.శైలజానాథ్ పిసిసి అధ్యక్షులుగా పని చేసినప్పుడు ఎక్కడ సభలు, సమావేశాల్లో పాల్గొనలేదు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం కర్ణాటకలో జరుగుతున్న ఎన్నికల్లో మాజీ మంత్రి రఘువీరారెడ్డి సేవలను కాంగ్రెస్ అధిష్టాన వర్గం వినియోగించుకోవాలని యోచించింది. ఈ పరిస్థితుల్లో పిసిసి మాజీ అధ్యక్షులు ఎన్.రఘువీరారెడ్డిని ఇటీవల ఢిల్లీకి కాంగ్రెస్ అధిష్టాన వర్గం పిలిపించి పార్టీలో చురుగ్గా పని చేయాలని చెప్పడంతోపాటు పలు విషయాలు చర్చించినట్లు సమాచారం. ఇటీవలే బెంగుళూరు సిటీ ఎన్నికల పరిశీలకులుగా కాంగ్రెస్ పార్టీ తరుపున ఎన్.రఘువీరారెడ్డిని నియమించింది. మడకశిర, హిందూపురం ప్రాంత కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో మంగళవారం ప్రత్యేక సమావేశాన్ని ఎన్.రఘువీరారెడ్డి నిర్వహించారు. కర్ణాటక ఎన్నికల్లో ప్రచారం చేసి అక్కడ కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి మీరు కూడా కృషి చేయాలని తన అనుచరులు అయిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు ఎన్.రఘువీరారెడ్డి దిశ నిర్దేశం చేయడం చర్చనీయాంశంగా మారింది. మడకశిర సమావేశం తరువాత సరిహద్దుల్లోని కర్ణాటకలోగల పావగడలో కాంగ్రెస్ ఎన్నికల సభలో ఎన్.రఘువీరారెడ్డి పాల్గొని కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతుగా ప్రచారం చేయడం విశేషం. ఈ సంఘటనతో కర్ణాటకలో కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి ఎన్.రఘువీరారెడ్డి చురుగ్గా పని చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. కర్ణాటక ఎన్నికల తర్వాత ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీలో కూడా క్రియా శీలకంగా పనిచేస్తారాలేదా, ముఖ్యంగా అనంతపురం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తనవంతు చర్యలు తీసు కుంటారా లేదా అని వేచి చూడాల్సిందే.

# వివేకా హత్యకేసు 'క్రైం'కే సవాలు

≫ వందల, వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారని ఆయన తీవ్ర స్థాయిలో విమర్శించారు. ఈ కేసు అధికారులకు కేసు స్టడిగా ఉపయోగపడుతుందన్నారు. తన తండ్రిని చంపిన వారెవో తెలియాలని పోరాడుతున్న సునీతను బాబు అభినందించారు. ఇలాంటి వారికి అందరూ సంఘీ భావం తెలపాలని సూచించారు. రాయలసీమలో ఫ్యాక్షనిజాన్ని తాము అనచివేస్తే ఈ ప్రభుత్వంలో హత్యలు, దౌర్జన్యాలు, బలహీన వర్గాలపై దాడులు చేస్తూ ప్రతిపక్షాలు, పత్రికలపై తప్పుడు కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు. వివేకా హత్య కేసు ప్రజా కోర్టులో పెడతామని వీరి నాటకాలు చూసి ఊసరవెళ్ళే సిగ్గుపడుతుందన్నారు. జగన్ నమ్మకం కాదని ఈ రాష్ట్రానికి పట్టిన దరిద్రమని తీవ్ర స్థాయి మండిపడ్డారు. తమ హయాంలో ఉద్యోగులకు ఠంచన్‌గా జీతాలు చెల్లించేవారమని రంజాన్ సందర్భంలో తోఫా ఇచ్చేవారమన్నారు. పైచాచిక ఆనందం పొందే జగన్‌మోహన్‌రెడ్డికి ఇదే ఆఖరి అవకాశమని జోష్యం చెప్పారు. తప్పుడు కేసులు బనాయిస్తే తాము బయపడమని ప్రజల కోసం ప్రాణాలు ఇచ్చే పార్టీ టిడిపి అన్నారు. 2009,2014, 2019 ఎన్నికల్లో ఓట్లు ఎలా వచ్చాయో తెలుసుకొని పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ పనిచేయాలని నామమాత్రంగా పనిచేస్తే కుదరదని హెచ్చరించారు. వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమేనని వైనాట్ పులివెందుల అని అన్నారు. మూడు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలు గెలవడంతో వైసిపిలో భూకంపం ప్రారంభమైందన్నారు. తాము అధికారంలో ఉండి ఉంటే కడప ఉక్కు పరిశ్రమ పూర్తి అయ్యేదని ఈ స్టీల్ ప్లాంట్‌కు ఎన్నిసార్లు శంఖుస్థాపన చేస్తారో జగన్‌కు సిగ్గులేదా అని ప్రశ్నించారు. నా హయంలో రాయలసీమలో ప్రాజెక్టులను పరుగులు పెట్టించి 8,500 కోట్లు ఖర్చు చేశామన్నారు. పోలవరం పూర్తి అయితేనే సీమ సస్యశ్యామలం అవుతుందని, పట్టిసీమను నిర్మించి 100 టిఎంసిల నీటిని శ్రీశైలంకు తరలించడం వల్లనే సీమ ప్రాజెక్టుల్లో నీరు ఉంటుందన్నారు. టిడిపి హయాంలో 5.5లక్షల మందికి ఉద్యోగాలు కల్పించడంతో పాటు రాష్ట్రానికి 16లక్షల కోట్లు పెట్టుబడులు తెచ్చామని అంతేగాక కియా పరిశ్రమను తెచ్చిన ఘనత తమదేనని పునర్ఘుఘాటించారు. కష్టపడి పనిచేసే కార్యకర్తలకు తగిన గుర్తింపు ఉంటుందని భవిష్యత్‌లో వారికి పదవుల్లో పెద్ద పీఠ వేస్తామని భరోసా ఇచ్చారు. పార్టీ స్థాపించి 45 సంవత్సరాలు అయిందని ఎప్పటికప్పుడు పార్టీ అభివృద్ధికోసం శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తూ అన్ని విషయాల్లో ముందుకు తీసుకెళ్తున్నామన్నారు. రాబోయే ఎన్నికల్లో ఒక్క బోగస్ ఓటు లేకుండా చూసే బాధ్యత ఎమ్మెలే , నియోజకవర్గ ఇన్‌చార్జిలేదేనన్నారు. సదస్సులో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చంనాయుడు, పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసుల రెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్, కడప, నంద్యాల, కర్నూలు, అనంతపురం, హిందుపూరం పార్లమెంట్ పరిధిలోని 35 నియోజకవర్గాలకు చెం దిన ఇన్‌చార్జీలు ఇతర నేతలు పాల్గొన్నారు.

## 24న కాంగ్రెస్ 'ఛలో విజయవాడ'

≫ బిజెపి తీరును ఎండగడుతాం అని గిడుగు అన్నారు. దాంట్లో భాగంగానే ఏఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖార్గే ఇచ్చిన ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఆయా జిల్లా కలెక్టరేట్ ముందు జైభారత్ సత్యాగ్రహ సభలు నిర్వహిస్తున్నామని, ఆయా డిసిసిల ఆధ్వర్యంలో జరుగుతున్నా యన్నారు. 19న భీమవరంలో జరుగుతుందని, ఈ నెల 20వ తేదీతో పూర్తవుతుందన్నారు. ఇందులో జిల్లా అధ్యక్షులు కామన ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

19-4-2023 బుధవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, చైత్ర మాసం, కృష్ణ పక్షం, కార్తె అశ్వని
చతుర్దశి ఉ.10-59; రేవతి రా.11-47
వర్జ్యం మ.12-12 ల 01-44
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** .ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఉద్యోగులకు శుభ యోగం.

**వృషభం:** అదనపు ఆదాయ మార్గాలకై అన్వేషిస్తారు. ఉద్యోగులకు పనివత్తిడి.

**మిథునం:** విద్యార్థులకు అధిక శ్రమ. వ్యాపారులకు రుణాలు లభిస్తాయి.

**కర్కాటకం:** దేశాంతర ప్రయాణ సూచనలు న్నాయి. ఆర్థికంగా బాగుంటుంది.

**సింహం:** భాగస్వామ్య వ్యాపారులు విడిపోతారు. రుణాలు చేయాల్సి వస్తుంది.

**కన్య:** వృత్తి రంగాల్లో ఉన్నవారికి బాగుంటుంది. శుభ వార్తలు వింటారు.

**తుల:** వాహన యోగం. దంపతుల మధ్య అన్యోన్యత ఏర్పడుతుంది.

**వృశ్చికం:** ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది. ఆరోగ్య సమస్యలుంటాయి.

**ధనస్సు:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. మానసిక ప్రశాంతత లభిస్తుంది.

**మకరం:** శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. విందు-వినోదాల్లో పాల్గొంటారు.

**కుంభం:** ప్రశాంతంగా గడుస్తుంది. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**మీనం:** క్రయ-విక్రయాలు సామాన్యం. చిరు వ్యాపారులకు లాభాలుంటాయి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

19-4-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 78, పేజీలు : 12 వెల : 6.50

అతిక్ సోదరుల ఎన్‌కౌంటర్‌పై 24న సుప్రీం విచారణ

బిల్కిస్‌బానో కేసులో కేంద్రం, గుజరాత్‌కు నోటీసులు

9లో



## మూలపోర్టుకు నేడు సిఎం శంకుస్థాపన

### తొలిదశలో రూ.3వేల కోట్లతో నాలుగు బెర్తుల నిర్మాణం

### 23.5 మిలియన్ టన్నుల హ్యాండ్లింగ్ సామర్థ్యం

### రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్

**విశాఖపట్నం, ఏప్రిల్ 18,ప్రభాతవార్త:** ఉత్తరాంధ్రలో ఒక చారిత్రాత్మక ఘట్టానికి అంకురార్పణ జరగబోతోంది. ర్టాష్టంలో పూర్తిగా వెనుకబడిన ప్రాంతంగా గుర్తింపు పొందిన శ్రీకాకుళం జిల్లా పారిశ్రామికంగా ఆర్థికంగా పరిపుష్టి చెందాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తీసుకున్న పలు నిర్ణయాలు ఇప్పుడు సఫలీకృతం కాబోతున్నాయి. ఇందులో భాగంగానే మూలపేట పోర్టు నిర్మాణానికి అంకురార్పణ జరగబోతుంది. మూలపూట వద్ద 3000 కోట్ల రూపాయలువ్యయంతో చేపట్టనున్న పోర్టు నిర్మాణానికి సిఎం జగన్ బుధవారంశంకుస్థాపన చేయనున్నారు. భావనపాడు పోర్టు నిర్మిస్తామనిచెప్పి గత ప్రభుత్వం ఉత్తరాంధ్రప్రాంత ప్రజలను ముఖ్యంగా శ్రీకాకుళంజిల్లా వాసులను మోసంచేసింది. కానీ జగన్‌మోహన్‌రెడ్డి ఆవిధంగా చేయలేదు. ఎన్నికల సమయంలో శ్రీకాకుళంజిల్లాలో పోర్టు నిర్మిస్తామని ఇచ్చినహామిని వాస్తవరూపంలో తీసుకువచ్చేందుకు అడుగులు ముందుకు వేసిన సిఎం జగన్ బుధవారం పోర్టునిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ తెలిపారు. ఈ మూలపేట తొలదశలోపోర్టులో 23.5 మిలియన్‌టన్నుల హ్యాండ్లిగ్‌సామర్థ్యం కలిగిన నాలుగు బెర్తులను నిర్మిస్తున్నామన్నారు. మంగళవారం స్థానిక సర్క్యూట్ హౌస్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న సముద్రతీరాన్ని, వనరులను సద్వినియోగం చేసుకుంటామని సిఎం అనేక సందర్భాల్లో చెప్పారని,అందులో భాగంగానే మ్యారీటైంబోర్డు సహకారంతో మూలపేట పోర్టు నిర్మాణాన్ని చేపడుతున్నామని చెప్పారు. బందరు, రామాయపట్నం పోర్టుల నిర్మాణాన్ని మరింత వేగవంతం చేసి రామాయపట్నం పోర్టుకు ఈఏడాది డిసెంబర్ లేదా వచ్చే ఏడాది జనవరిలో తొలివెసల్ వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇదిలా ఉడగా జువ్వలదిన్నె షిప్పింగ్‌హార్బర్ నిర్మాణ పనులు పూర్తికావస్తున్నాయని,శ్రీకాకుళంజిల్లా ఎచ్చెర్లలో 170 కోట్లరూపాయలతో బుడగట్లపాలెంలో మరొక పిషింగ్ హార్బర్ నిర్మించనున్నామని మంత్రి ≫2

# అవినాష్‌కు ఊరట!



## వివేకా హత్యకేసులో 25దాకా అరెస్టు చేయొద్దన్న తెలంగాణ హైకోర్టు

## మధ్యంతర ఉత్తర్వులు జారీ

## భాస్కర్ రెడ్డి, ఉదయ్‌కుమార్ రెడ్డికి ఆరు రోజుల సిబిఐ కస్టడీ

**హైదరాబాద్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:** ఉమ్మడి ఎపి మాజీ మంత్రి వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో కడప ఎంపి అవినాష్ రెడ్డికి తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. ఈ నెల 25వ తేదీ వరకు అవినాష్ రెడ్డిని అరెస్టు చేయవద్దని హైకోర్టు మంగళవారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఇదే సమయంలో అప్పటి వరకు అవినాష్ రెడ్డి ప్రతీరోజు సిబిఐ విచారణకు హాజరు కావాలని, విచారణ సందర్భంగా సిబిఐ అధికారులకు పూర్తిగా సహకరించాలని హైకోర్టు ఆదేశించింది. ఇదే సమయంలో వివేకా హత్య కేసులో ఇప్పటికే అరెస్టయిన భాస్కర్ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డిలకు ఆరురోజుల సిబిఐ కస్టడీకి హైకోర్టు ఆదేశించింది. వై.ఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో ముందస్తు బెయిలుకు ప్రయత్నించిన కడప ఎంపి అవినాష్ రెడ్డికి తెలంగాణ హైకోర్టులో తాత్కాలిక ఊరట లభించింది. ఈ కేసులో తన తండ్రి భాస్కర్ రెడ్డిని అరెస్టు చేసినట్లుగానే తనను కూడా సిబిఐ అరెస్టు చేసే అవకాశం వున్నందున ముందస్తు బెయిలు ఇవ్వాలని అవినాష్ రెడ్డి తెలంగాణ హైకోర్టులో సోమవారం అత్యవసర పిటిషన్ దాఖ లు చేయడం తెలిసిందే. ఈ పిటిషన్‌ను వెంటనే విచారించడంతో పాటు తనకు ము ందస్తు బెయిలు మంజూరు చేయా లని ఆయన కోరడం విదితమే. దీనిపై విచారించిన హైకోర్టు సిబిఐ అభిప్రా యాలను కోరింది. హైకోర్టు కోరిన మీదట సిబిఐ తరపు న్యాయ వాది తన వాదనలు వినిపిస్తూ వివేకా హత్య కేసులో అవసరం అయితే అవినాష్ రెడ్డిని అరెస్టు చేస్తామని హైకోర్టుకు తెలిపారు. దీనిపై విచారణను మంగళవారానికి వాయిదా వేసిన హైకోర్టు తిరిగి మంగళవారం ఉదయం విచారణ మొదలు పెట్టింది. ఈ సందర్భంగా అవినాష్ రెడ్డి తరపున సీని యర్ న్యాయవాది నిరంజన్ రెడ్డి తన వాదనలు వినిపించారు. కేవలం దస్తగిరి వాంగ్మూలం తప్పించి ఇతరత్రా ఎలాంటి ఆధారాలు లేకున్నా వివేకా హత్య కేసులో అవినాష్ రెడ్డిని సిబిఐ అధికారులు దోషిగా చిత్రీకరించడం సరికాదని, ఇ ది ఎంతమాత్రం హేతుబద్ధంగా లేదని ఆయన తెలిపారు. కుటుంబ కలహాలు, వివాహేతర సంబంధాలు, ఆర్థిక విబేధాల వల్ల వివేకా హత్య జరిగి వుండవచ్చని, బంధువు అయినందున అవినాష్ రెడ్డి ఘటనా స్థలికి వెళ్లారని, అంతమాత్రానా హత్యలో ఆయన పాత్ర వుందని ఎలా నిర్ధారిస్తారని న్యాయవాది ప్రశ్నించారు. వివేకా హత్య జరిగిన గదిని శుభ్రం చేయడం వెనుక ఎలాంటి దురుద్దేశం లేదని, కుట్రకూడా లేదని ఆయన వాదించారు. అక్కడ వున్న వారు గుండెపోటువల్ల వివేకా చనిపోయాడని చెప్పడం వల్లే అవినాష్ రెడ్డి అలా చెప్పారని, ఇందులో కూడా ఎలాంటి మతలబు లేదని న్యాయవాది తెలిపారు.ఇదే సమయంలో మంగళవారం సిబిఐ విచారణకు అవినాష్‌రెడ్డి వెళ్లేందుకు సిద్దంగా ఉన్నా ≫2

## సిఎం వ్యక్తిగత విదేశ పర్యటన రద్దు

**విజయవాడ,ఏప్రిల్18,ప్రభాతవార్తప్రతినిధి:** సీఎం జగన్,ఆయన కుటుంబ సభ్యులు వ్యక్తిగత విదేశ పర్యటన రద్దయినట్లు సమాచారం.ఈ నెల 21న సీఎం జగన్,తన సతీమణితో కలిసి లండన్ వెళ్ళనున్నట్లు సీఎంవో కార్యాలయవర్గాల ద్వారానే ప్రచారంలోకి వచ్చింది.ఆయన ఈ నెల21న బయలుదేరి లండన్‌లో వారం పాటు అక్కడ ఉన్న తన కుమార్తెలతో గడుపుతారని సీఎంవో తొలుత తెలిపింది. అయితే తాజాగా సీఎం జగన్ తన విదేశీ పర్యటన రద్దు చేసుకున్నారన్న సమాచారం బలీయంగా ప్రచారంలోకి వచ్చింది.దీనిపై అదికారికంగా సీఎంవో ఎలాంటి ప్రకటన ఇంకా చేయలేదు.ఆయన ఇటీవల అనంతపురం పర్య టన రద్దయింది.ఈపర్యటన ఈ నెల 17న అనంతపురం, జిల్లా శింగనమల నియోజకవర్గం నార్పలలో పర్యటించాల్సి ఉంది.రద్దయిన అనంతపురం పర్యటనను సీఎం జగన్ 26న చేస్తున్నారు. ఆ రోజున సీఎం జగన్ శింగనమల నియోజకవర్గం నార్పలలో పర్యటనకు సంబంధించి అధికారిక షెడ్యూల్ ఖరారైంది.దీంతో పాటు 19న సీఎం జగన్ శ్రీకాకుళంలో పర్యటిస్తున్నారు.ఈ పరిణామాల నడుమ సీఎం జగన్ విదేశీ పర్యటన రద్దయిందంటున్నారు.వివేకానంద హత్య ఘటనలో చోటు చేసుకుంటున్న పరిణామాలు, వైఎస్ భాస్కరరరెడ్డిఅరెస్ట్, ఎంపీ అవినాష్‌రెడ్డిను అరెస్ట్ చేసే అవకాశాలున్నట్లు సీబీఐ కోర్టుకు వెల్లడించిన నేపథ్యంలోను సీఎం జగన్ తన విదేశీపర్యటన రద్దు చేసుకున్నారని భావిస్తున్నారు. అయితే సీఎం తన విదేశీపర్యటనను కుదించుకున్నట్లు మరో సమాచారంఉంది.ఆయన ఈ నెల 21వ తేదిన బయలుదేరి వెళ్ళి 25వ తేదీనాటికి తిరిగి వచ్చే అవకాశం ఉందంటున్నారు.

# పంట కాల్వల ఆధునీకరణ



## నాడు, నేడు కింద కాల్వకట్టల సుందరీకరణ

## మిషన్ ఫర్ క్లీన్ కృష్ణా, గోదావరి వెంటనే అమలు చేయాలి: సిఎం జగన్

**విజయవాడ,ఏప్రిల్18,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని పంట కాల్వలన్నింటిని నాడు,నేడు కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి చేయాలన్న సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలకు అనుగుణంగా ఇరిగేషన్ అధికార యంత్రాంగం కాల్వల ఆధునీకరణపై దృష్టిని కేం ద్రీకరించింది.కాల్వల ఆధునీకరణకు సంబంధించి ఆయా అధికారులకు ప్రత్యేకంగా ఉత్తర్వులు జారీ చేస్తూ.మిషన్ ఫర్ క్లీన్ కృష్ణా,గోదావరి కెనాల్స్‌ను పరిశీలించినప్పుడు తగినరీతిలో అభివృద్ధి చెందలేదన్నారు.వీటి ద్వారా పూర్తి స్థాయిలో సాగునీరు అందాలన్నారు.అందుకు అనుగుణంగా వీటిని అభివృద్ధి చేసుకోవాలన్నారు.వీటి పూడికతీత ,విస్తరణతో పాటుగా కట్టలు అభివృద్ధి చేయడంతో పాటుగా నిర్దేశిత ప్రాంతాల్లో నీటిశుద్ధి యూనిట్లు ఏర్పాటు చేయాలన్నారు. విశాఖ, విజయవాడ నగరాల్లో కాల్వల సుందరీకరణ,అభివృద్ధి పనులను తక్షణం చేపట్టాలన్నారు.కాల్వలను కాలుష్యరహితంగా ఉండే విధంగా నీటిశుద్ధిని చేయాలన్నారు.కాలుష్యానికి గురైన పంట కాల్వలన్నింటి కాలుష్య రహితంగా తీర్చిదిద్దే కీలక ఉద్దేశంలో మిషన్ ఫర్ క్లీన్ కృష్ణా,గోదావరి కెనాల్స్ కార్యక్ర మాన్ని అమలు చేస్తామన్నారు. మంచినీటి అవసరాలను తీర్చిదిద్దే విధంగానే కాల్వలను వినియోగించుకోవాలన్నారు. మిషన్ ఫర్ క్లీన్ కృష్ణా, గోదావరి కెనాల్స్ కార్యక్రమంపై పూర్తి స్థాయిలో దృష్టిని పెట్టాలని ముఖ్యమంత్రి జగన్ అధికారులకు పలు అంశాలను వివరించారు.కీలక ఆదేశాలు జారీ చేసారు. సాగుకు,మంచినీటికి స్వచ్ఛమైన నీటిని అందించడంతో పాటు కృష్ణా,గోదావరి నదులపై ఉన్న అన్ని నగర, గ్రామీణ ప్రాంతాల్లోని కాలు వలను శుద్ధి చేయడమే లక్ష్యంగా వున్నయన్నారు,కాలవల గట్టుపై ప్రజలకు ఉపయోగపడే రీతిలో వాకింగ్ ట్రాకింగ్‌లు,పార్కులుగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.ఇందుకు అవసరమైన మిషన్ ఏర్పాటు చేయాలన్నారు.ఇందులో వివిధ ప్రభుత్వ సంస్థలను భాగస్వామ్యం చేసే విధంగా మిషన్ రూపుదిద్దుకోవాలన్నారు.నీటి శుద్ధి,పర్యావరణ కాలుష్యం నియంత్రణలో భాగంగా రాష్ట్రంలోని పంట కాల్వలన్నింటికి విస్తరించడం. పూడిక తీయడం,కట్టలను అభివృద్ధి వంటి కార్యక్రమాలను సత్వరం పూర్తిచేసే దిశలో ఏపీ ప్రభుత్వం ముమ్మర కార్యచరణ చేపట్టింది. సీఎం జగ న్మోహనరెడ్డి ఈ మిషన్‌కు చెందిన వెబ్‌సైట్‌ను ఇదే సమావేశంలో ముఖ్యమంత్రి ఆవిష్కరించారు.కాల్వల కాలుష్యంపై అధికారులకు ఖచ్చితమైన దృష్టిని అధికారులు పెట్టాలన్నారు.10 వేల కిలో మీటర్ల గోదావరి డెల్టాపరిధిలోని కాలువలు,9800ల కృష్ణా డెల్టా పరిధిలోని కాలువలున్నాయన్నారు.ముందుగా 1344 కిలో మీటర్లు ,36 మేజరు కెనాల్స్‌లో పనులు చేపడతున్నట్లు అధికారులు సిఎంకు వివరించారు.కాల్వల సౌందర్యరీకరణ విషయంలో లైనింగ్ లేని చోట గ్రీనింగ్ చేయాలన్నారు. కాల్వల కట్టలపై సిమెంట్ కాంక్రీటును వినియోగించకుండా పాత్ వేలు రాళ్ళతో ఏర్పాటు చేయాలన్నారు.అన్ని మున్సిపాలిటీలు ఈ కార్యక్రమంలో కాల్వకట్ల అభివృద్ధి,సుందరీకరణ భాగస్వామ్యం కావాలన్నారు. టాస్క్‌పోర్సు ఏర్పాటుచేసి ఇరిగేషన్,పొల్యూషన్ కంట్రోలు బోర్డు, పంచాయతీరాజ్,మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్,ఎన్‌జీవోలను భాగస్వామ్యం చేస్తూ కాల్వ గట్ల ఆధునీకరణ జరుగాల్సి వుందన్నారు.ఒక్కో కాలువతో ఎంత మురికి నీరువస్తుంది.దాన్ని నివారించేందుకు ఎంత ఖర్చు అవుతుందన్నారు. ఎస్టీపీల నిర్మాణం వివరాలు,మెయిటెనెన్స్ వివరాలపై అధికారులు ఈ సమావేశంలో జగన్‌కు వివరించారు.ఔట్‌లెట్ పాయింట్లు వద్ద అకౌంటబులిటీ ఉండాలన్నారు. అందకు అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేయాలన్నారు.ఎస్టీపీ ప్లాంటు నడిపేందుకు సొంత నిధులు సిద్ధం చేసుకోవాలన్నారు. సాలిడ్ వేస్ట్ మేనేజిమెంట్ వివరాలు, సుందరీకరణ ≫2



మంగళవారం కడపలో జరిగిన ప్రాంతీయ సదస్సులో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న చంద్రబాబు

## వివేకా హత్యకేసు 'క్రైం'కే సవాలు

### సునీతను అభినందిస్తున్నా..

### వచ్చేది టిడిపి ప్రభుత్వమే

### టిడిపి ప్రాంతీయ సదస్సులో చంద్రబాబు

**కడప, ఏప్రిల్ 18 ప్రభాతవార్త బ్యూరో :** మాజీ మంత్రి వై.ఎస్.వివేకానందరెడ్డి హత్య కేసు క్రైంథ్రిల్లర్‌ను తలపిస్తూ దేశంలోనే క్రైంకే సవాల్‌గా మారిందని మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు అభిప్రాయపడ్డారు. వివేకా హత్యను తమపై నెట్టి గత ఎన్నికల్లో సానుభూతి పొంది అధికారంలోకి వచ్చిన జగన్‌మోహన్ రెడ్డి తర్వాత ఈ కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నాడని విమర్శించారు. టిడిపి జోన్-5ప్రాంతీయసదస్సు మంగళవారం కడప నందు జరిగింది. ఈ సదస్సులో చంద్రబాబు మాట్లాడుతూ వివేకాకేసులో దోషులను రక్షించేందుకు ≫2



## మళ్లీ ప్రత్యక్ష రాజకీయాల్లోకి రఘువీరా

**అనంతపురం, ఏప్రిల్ 18 ప్రభాతవార్త బ్యూరో :** ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్‌కమిటీ మాజీ అధ్యక్షులు ఎన్. రఘువీరారెడ్డి మళ్లీప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చారు. ఇక కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటానని ప్రకటించడం విశేషం. 2019లో శాసనసభఎన్నికల తర్వాత రాజకీయాలకు దూరంగా ఉంటూ మడకశిర మండలం నీలకంఠాపురం గ్రామంలో ఆధ్యాత్మిక సేవలో రఘువీరారెడ్డి మునిగిపోయారు. చరిత్రలో నిలిచిపోయే విధంగా అధునాథన హంగులతో పెద్ద పెద్ద దేవాలయాలను నీలకంఠాపురంలో నిర్మించి నిత్యం రఘువీరారెడ్డికుటుంబం ఆధ్యాత్మిక సేవలో ఉంటున్నారు. నీలకంఠాపురం గ్రూప్ ఆఫ్ టెంపుల్స్ గాతక్కువ కాలంలో గుర్తింపు వచ్చాయి. 2019ఎన్నికల తర్వాత ఇప్పటి వరకు రాజకీయాలకు దూరంగా ఉంటూ వచ్చారు. భవిష్యత్తులో ఏ పార్టీలో చేరుతారు? కాంగ్రెస్‌లోనే ఉంటారా లేదా తదితర ప్రశ్నలను విలేకర్లు గుచ్చిగుచ్చి ప్రశ్నించినప్పటికీ ఇప్పుడు రాజకీయాల గురించి ఏమీ మాట్లాడనని రఘువీరారెడ్డి సుతిమెత్తగానే సమాధానం చెబుతూవచ్చారు. ఏ పార్టీ వారు కలిసినా మాట్లాడే వారేకానీ ≫2



అమలాపురంలో మంగళవారం ఛలో విజయవాడ గోడపత్రికను ఆవిష్కరిస్తున్న గిడుగు రుద్రరాజు

## 24న కాంగ్రెస్ 'ఛలో విజయవాడ'

### జై భారత్ సత్యాగ్రహ సభను విజయవంతం చేయాలని పిసిసి చీఫ్ గిడుగు పిలుపు

**అమలాపురం, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:** బిజెపి ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై పోరాటంలో భాగంగా ఈనెల 24న కాంగ్రెస్ పార్టీ విజయవాడలో తలపెట్టిన జై భారత్ సత్యాగ్రహ సభను విజయవంతం చేయాలని పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు కోరారు. డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో ఈ సభకు సంబంధించిన ఛలో విజయవాడ గోడపత్రికను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్స్ సుంకర పద్మశ్రీ, జంగా గౌతమ్‌లతో కలిసి గిడుగు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటి వద్ద జరిగిన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు.విజయవాడ జింఖానా గ్రౌండ్స్‌లో జరిగే ఈ బహిరంగ సభలో కాంగ్రెస్ ప్రముఖులు ఉమెన్ చాంది, మరియాప్పన్, కృష్టఫర్ తిలక్, రఘువీరారెడ్డి, ఎంఎం పల్లం రాజు, డాక్టర్ శైలజానాథ్ తదితర ప్రముఖులు హాజరవుతారన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వ హయాంలో ఎన్నో స్కాంలు జరుగుతున్నాయని, వేల కోట్ల రూపాయలు ఎగవేసి విదేశాలకు పారిపోతున్నారని పిసిసి అధ్యక్షుడు గిడుగు ఆరోపించారు. తమ నేత రాహుల్ గాంధీ 2019లో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ లలిత్ మోడీ, నిరవే మోడీల స్కాంలపై మాట్లాడితే గుజరాత్‌లో పరువు నష్టం దావా వేశారన్నారు. ఈ కేసులో రాహుల్ గాంధీకి దేశంలో ఎప్పుడూ లేని విధంగా రెండు సంవత్సరాలు శిక్ష వేయడం దారుణమన్నారు. కేవలం దీన్ని అడ్డు పెట్టుకుని కక్ష సాధింపు చర్యలు చేపట్టారని ఆరోపించారు. రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వం రద్దు ఆయన వుంటున్న అధికారిక నివాసంను ఖాళీ చేయించారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంకు ఇన్కమ్ టాక్స్, తదితర దాడులు జరిగాయన్నారు. ప్రతిపక్షాల నోరు మూయించడానికి కుతంత్రాలు పన్నుతోందన్నారు. 23వేల కోట్ల రూపాయలని సెల్ ద్వారా విదేశాలకు తరలించడం నిజం కాదాఅని ప్రశ్నించారు. ప్రజాక్షేత్రంలో ≫2

# 'భూ'రిజిస్ట్రేషన్‌లో గోల్‌మాల్!




జాతీయ రహదారి పక్కనే ఉన్న పబ్బాపురం భూములు

### 50 కోట్ల విలువైన భూములకు నకిలీ పత్రాలు

### లబోదిబోమంటున్న అసలు పట్టాదారులు

### కడపజిల్లాలో శోత్రియం భూముల కుంభకోణం

**రాజంపేట అర్బన్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:** శోత్రియం భూములకు రైత్వారీ పట్టాలు జారీ చేస్తున్నారు. రెవెన్యూ వెబ్‌ల్యాండ్‌లో కొందరు అవినీతి రెవెన్యూ అధికారులు తమకిష్టం వచ్చినట్లు ఎంట్రీలు చేస్తున్నారు. నకిలీ పత్రాలతో రిజిస్ట్రేషన్లు జరిగిపోతున్నాయి. జాతీయ రహదారికి పక్కనే భూములు ఉండడంతో కోట్ల రూపాయలు పలుకుతున్నాయి. కడప జిల్లా చింతకొమ్మదిన్నె మండలంలో పబ్బాపురం భూముల రిజిస్ట్రేషన్‌లో జిల్లా కలెక్టర్ విజయరామరాజుకు ఫిర్యాదులు వెళ్లడంతో అవినీతి భాగోతం వెలుగు చూసింది. వివరాల్లోకి పబ్బాపురం గ్రామంలో దాదాపు శోత్రియం భూములే ఉన్నాయి. 2000 సంవ త్సరంలో శోత్రియం భూములపై సమగ్ర సర్వే జరిగింది. సర్వే తర్వాత ఈ భూములకు ఎఫ్ ఆర్ ఎల్ పుట్టింది. కొందరు అవినీతి రెవెన్యూ అధికారులకు పబ్బాపురం భూములు కల్పత రువుగా మారాయి. ఇష్టారాజ్యంగా అనర్హులకు కూడ రైత్వారీ పట్టాలు జారీచేశారు. శోత్రియం భూములకు రైత్వారీ పట్టాలు జారీ చేసే అధికారం తహశిల్దారులకు ప్రభుత్వం కల్పిం చడంతో అది వారికి వరంగా మారింది. ఈ నేపథ్యంలో పబ్బాపురం వద్ద జాతీయ రహ దారిలో ఉన్న 20 ఎకరాల భూముల రిజిస్ట్రే షన్‌లో గోల్‌మాల్ జరిగింది. రెవెన్యూ రికార్డుల్లో ఎలాంటి అధారాలు లేకుండానే కడప రూరల్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్‌లు జరగడంతో అసలు పట్టాదారులు లబోదిబమంటూ కడప కలెక్టర్ విజయ రామరాజుకు స్పందనలో ఫిర్యాదు చేశారు. దీంతో అక్రమ రిజిస్ట్రేషన్ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. పబ్బాపురం రెవె న్యూ గ్రామం సర్వేనంబరు 119/1బిలో 7.99 ఎకరాలు, 124/2ఎలో 9.79 ఎకరాలు, 125/1ఎలో 81 సెంట్లు, 124/2బిలో 44 సెంట్లు, 125/2ఎలో 99 సెంట్లు, 124/2సిలో 26 సెంట్ల భూమి మొత్తం కలిపి 20.19 ఎకరాల భూమికి 6 మందికి సంబంధం చిందంటూ 27.12.2021న అప్పటి తహశి ల్దారు రైత్వారీ పట్టా జారీ చేసినట్లు అప్పటి తహశిల్దారు రైత్వారీ పట్టా జారీ చేసినట్లు కడప రూరల్ రిజిస్ట్రేషన్ కార్యాలయానికి రిజిస్ట్రేషన్ కోసం కొందరు వెళ్లారు. శోత్రియం భూములు కావడంతో రిజిస్ట్రేషన్ చేసేందుకు జనవరిలో కార్యాలయం అధికారులు సమ్మతించలేదని తెలిసింది. ఆ తర్వాత 8.03.2022న తహ శిల్దారు విజయ్‌కుమార్ హయాంలో పడకండ్ల రాఘవేంద్ర పేరుతో ఖాతా నంబరు 1221లో 119/1బి సర్వేనంబరు 7.90 ఎకరాలు,124/2ఎలో 9.79ఎకరాలు, 125/1ఎలో 81సెంట్లు, 124/2బిలో ≫2



ఏలూరులో జగనన్న కాలనీలను సందర్శించిన అనంతరం మాజీ ఉప ముఖ్యమంత్రి ఆళ్ళనానితో కలిసి విలేకరులతో మాట్లాడుతున్న మంత్రి జోగి రమేష్

## మేలోగా 5 లక్షల ఇళ్లు రెడీ

### గృహ నిర్మాణ సమీక్షలో మంత్రి జోగి రమేష్

**ప్రభాతవార్త-ఏలూరు:** పేదోడి సొంతింటి కల నెరవేర్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహనరెడ్డి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారని అందుకు అధికారులు సైతం తమ ≫2

వార్త

పదిమందికి మన గురించి మనమే చెప్పుకోవలసిన స్థితిలో ఉన్నామంటే మనం సాధించింది ఏమీ లేదన్నమాట.

-గ్రెగరీలెక్

# పటిష్టమైన చట్టమే పరిష్కారం!


ఒర్లిఒర్లి వారుపోతారు వందుకతిని మనం పోదాం అన్నట్లుగా ఉంది దేశంలో నకిలీ, నాసిరకం విత్తనాల పరిస్థితి. నకిలీ, నాసిరకం విత్తనాలు సరఫరా చేసి రైతులను మోసం చేసే వారిని ఏ పరిస్థితుల్లోనూ వదిలిపెట్టేది లేదని, పిడిచట్టాలను ఉపయోగించి కటకటలవెనక్కి పంపేందుకు కూడా వెనుకాడమని పాలకులు హెచ్చరికల మీద హెచ్చరికలు జారీచేస్తున్నా నకిలీ విత్తనాల వ్యాపారులు అవేమీ పట్టించుకునే పరిస్థితిలో లేరు. రాబోయే ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ఇప్పటికే కొందరు నకిలీ విత్తన వ్యాపారులు పెద్దఎత్తున సమాయత్తం అవుతున్నట్లు వార్తలు అందుతున్నాయి. కొందరు ఉత్తరభారతం నుంచి నకిలీ విత్తనాలను తెలుగు రాష్ట్రాలకు చేరవేసినట్లు చెప్తున్నారు. అందులో ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో ప్రధానంగా తెలంగాణలో సాగు ఊహించని రీతిలో పెరిగింది. పత్తి, మిర్చి, మొక్కజొన్న లాంటిపంటల సాగును పాలకులు ప్రోత్సహిస్తున్నారు. ముఖ్యంగా పత్తికి అంతర్జాతీయ మార్కెట్‌ను దృష్టిలో ఉంచుకొని మంచి ధర వస్తుందనే అంచనాలతో రాబోయే వర్షాకాలంలో భారీఎత్తున పత్తి సాగుకు రైతులు సమాయత్తం అవుతున్నారు. అయితే అందుకు అనుగుణంగా విత్తనాలు సరఫరా చేయడంలో విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. దీంతో ప్రైవేట్ వ్యాపారులు కొందరు నకిలీ, నాసిరకం విత్తనాలను ఖరీఫ్ సీజన్‌కు ఎంతో ముందుగానే రైతులకు చేరవేస్తున్నారు. మరొకపక్క నకిలీ వ్యాపారులపై దాడులు చేసి గత రెండు, మూడేళ్లుగా వేలాది క్వింటాళ్ల నకిలీ విత్తనాలను స్వాధీనం చేసుకొని నిందితులపై కేసులు పెడుతున్నారు. అయితే పంపిణీ అవుతున్న నకిలీ విత్తనాల్లో పట్టుబడుతున్నది పదిశాతం కూడా ఉండకపోవచ్చునని వ్యవసాయరంగ నిపుణులే అభిప్రాయపడుతున్నారు. ప్రధానంగా కూరగాయలకు సంబంధించి నకిలీ విత్తనాలకు అదుపే లేకుండాపోతున్నది. రసీదులు, బిల్లులు ఎలాంటి ఆధారాలు లేకుండా వందలాది క్వింటాళ్ల కూరగాయల విత్తనాలు ఇతర రాష్ట్రాల నుంచి వివిధ మార్గాల ద్వారా తెలుగు రాష్ట్రాలకు తెప్పించి ఇష్టానుసారంగా అమ్ముకుంటున్నారు. వీటికి రైతులు అడిగినా ఎలాంటి రసీదులు కానీ, మరే ఇతర ఆధారాలు కానీ లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. ఎక్కడో మారుమూలల్లో ఈ వ్యాపారం జరగడం లేదు. హైదరాబాద్‌తోసహా పరిసర ప్రాంతాల్లోనూ, కరీంనగర్, ఖమ్మం, అదిలాబాద్, వరంగల్ అటు ఆంధ్రప్రదేశ్‌లో నెల్లూరు, ప్రకాశం, కృష్ణా, ఒక్కటేమిటి అన్ని ప్రాంతాల్లోనూ జీరో వ్యాపారం ఒకపక్క, మరొకపక్క నకిలీ, నాసిరకం విత్తనాలఅమ్మకాలు యేడాది యేడాదికి పెరిగిపోతున్నాయి. ఇంకొకపక్క విత్తనాల కొరత లేకుండా చూస్తామని ఎప్పటికప్పుడు అధికారగణం చెప్తూనే ఉన్నది. కానీ అవి మాటలవరకే పరిమితమవుతున్నాయి. పోలీసులన్నా, చట్టాలన్నా వ్యవసాయాధికారులన్నా ఈవ్యాపారుల్లో భయభక్తులు లేకుండాపోయాయి. విత్తన చట్టం రైతులకంటే ఇలాంటి వ్యాపారులకే ఉపయోగకరంగా ఉండడం వల్లనేమళ్లీ ఈ పరిస్థితి దాపురిస్తున్నది. కొత్త పటిష్టమైన చట్టం కావాలని రైతులు ఏనాటి నుంచో కోరుతున్నా కార్యరూపం దాల్చడంలేదు. ప్రస్తుతం అమలులో ఉన్న నిబంధనలు కఠినంగా లేకపోవడంతో కొన్ని కంపెనీలు అధికారులను ప్రభావితం చేస్తూ కొద్దిపాటి జరిమానాలతో తప్పించుకుంటున్నాయి. పెద్దసంఖ్యలో రైతులు నష్టపోయినప్పుడు లైసెన్సు రద్దు చేస్తే మారు పేర్లతో అవే విత్తనాలు తయారుచేస్తూ రైతులను బురిడీకొట్టిస్తున్నారు. ఐరోపా దేశాల్లో విత్తనకంపెనీలు తాము తయారుచేసే విత్తనాలకు ప్రభుత్వ ఏజెన్సీ నుంచి ధృవీకరణ పత్రం తప్పనిసరిగా ఉండాలి. కానీ భారత్‌లో పరి స్థితి అందుకు భిన్నంగా ఉంది. ఆకంపెనీలు తయారు చేసే విత్తనాలు నాణ్యమైనవేనని కంపెనీలే సొంతంగా తమకు తామే ధృవీకరించుకొని 'ట్రూత్‌ఫుల్ లేబుల్'అతికించి విక్రయించే అవకాశాన్ని చట్టమే కల్పిస్తున్నది. ఇలా ట్రూత్‌ఫుల్ లేబుల్ అతికించి అమ్ముతున్నవాటిలో నాసిరకం విత్తనాలు ఉండటంతోరైతులు భారీగా నష్టపోతున్నారు. అంతెందుకు అంతర్జాతీయ మార్కెట్లో విత్తననాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తారు. అందుకే మన విత్తనాలు అక్కడ ఆమోదం పొందలేకపోతున్నాయి. భారత దేశంలో దాదాపు నాలుగుకోట్ల క్వింటాళ్ల నాణ్యమైన విత్తనాలు ఉత్పత్తి చేస్తున్నట్లు చెప్పుకుంటున్నా అందులో నాలుగోవంతు విత్తనాలు కూడా అంతర్జాతీయ మార్కెట్లో అమ్మలేకపోతున్నారంటే అర్థం చేసుకోవచ్చు. అసలు విత్తనాలు ఎలా తయారుచేస్తున్నారు? వారికి ఉన్నవనరులు ఏమిటి? సిబ్బంది ఎంత? తదితర వివరాలు ఏవీ ప్రభుత్వాలు పట్టించుకోకపోవడానికి ఎన్నో కారణాలున్నాయి. తనిఖీలు కూడా అంతంత మాత్రంగానే ఉన్నాయి. విదేశాల్లో విత్తనాల మోసాలను పకడ్బందీగా పట్టుకోవడమేకాక రైతులను మోసగిస్తే తీవ్రమైన శిక్షలు అమలు చేస్తున్నారు. పెట్టుబడంతాపెట్టి తీరా పంటచేతికి వచ్చే సమయంలో నాసిరకం అని తేలి దిగుబడులు గణనీయంగా తగ్గిపోతే రైతు కుప్పకూలిపోతున్నాడు. దేశంలో జరుగుతున్న రైతుల ఆత్మహత్యల్లో అధికశాతంఇలా మోసపోయినవారే. నిజమైన భారతదేశం గ్రామాల్లోనే ఉందని, గ్రామస్వరాజ్యం సాధించిన నాడే నిజమైన స్వాతంత్ర్య ఫలాలు అందినట్లని మహాత్ముడు చేసిన ప్రవచనం ఈనాటికీ ప్రామాణికమైనదే. మనదేశానికి సేద్యమే జీవనాధారమన్న వాస్తవాన్ని గ్రహించాలి. అన్నిటి కంటే ముఖ్యంగా రైతులను దగాచేస్తున్న నకిలీవ్యాపారులపై ఉక్కుపాదంమోపడం మాటల్లోకాకుండా చేతల్లో చూపాలి. పటిష్టమైన కొత్త చట్టమే సమస్యకు పరిష్కారం.

నీ ప్రతి మాటను, ప్రతి చర్యను అభినందించే వారు విశ్వసనీయులని భావించకు, నీ లోపాలను అభిమానంతో తెలియచెప్పే వారే నీ అభిమానులని తెలుసుకో.



సోక్రటీస్

దేశం అభివృద్ధి చెందడం అంటే అద్దాల మేడలు, రంగులగోడలు నిర్మించడం కాదు. పౌరుని నైతికాభివృద్ధే నిజమైన దేశాభివృద్ధి.



గాంధీజీ

# దేశానికి రెండో రాజధానిగా హైదరాబాద్ సబబేనా?

**హైదరాబాద్‌ను రెండో రాజధాని చేయడం వల్ల హస్తినపై కొంత ఒత్తిడి తగ్గుతుంది. మహానగరంపై భారం తగ్గి కొంతకోలుకుని ఊపిరితీసుకునే అవకాశం ఉంటుంది. హైదరాబాద్ ఇప్పటికే మహానగరంగా విస్తరించింది. విశ్వనగరంగా పేరు సంపాదించుకుంటోంది. దేశానికి రెండో రాజధాని అయితే ఇక ఆ పరుగును ఊహించడం కూడా కష్టమే. అందుకు అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. ఢిల్లీ ఇంకా విస్తరణకు కూడా అవకాశం లేదు. కానీ భాగ్యనగరం గ్రేటర్ పరిధితోపాటు ఇంకా చుట్టుపక్కల జిల్లాలకు కూడా విస్తరించేందుకు అపారమైన అవకాశాలున్నాయి.**

ముద్దం నరసింహస్వామి

హైదరాబాద్ విశ్వనగరం దిశగా పరుగులు పెడుతోంది. మహానగరం దినదినాభివృద్ధి చెందుతూ మరింత విస్తరిస్తోంది. ఆకాశాన్నంటేలా ఎత్తైన భవనాలతో వెలుగు జిలుగులు వెదజల్లుతోంది. హైటెక్‌సిటీ అంతర్జాతీయ ఖ్యాతి గడిస్తోంది. ప్రపంచంలోని ప్రఖ్యాత సంస్థలు ఇక్కడ కార్యాలయాలు నెలకొల్పుతున్నాయి. సైబర్‌సిటీలో భాగస్వామ్యం అవుతున్నాయి. ఎకరా ధర ఏకంగా వంద కోట్లు పలుకుతోంది. ఒక్కో లగ్జరీ ఫ్లాట్ రూ.20 కోట్లకుపైనేఉంది. అటు రాష్ట్ర రాజధానిగా, తెలంగాణకు గుండెకాయగా మారింది మహానగరం. తెలంగాణ జనాభాలో దాదాపు పావువంతు ఇక్కడే నివాసం ఉంటున్నారు. కోటికిపైగా జనాభాతో నగరం కిటకిటలాడుతోంది. అంతర్జాతీయ విమానాశ్రయం, మెట్రో రైల్ తదితర సౌకర్యాలతో దేశంలోని మిగతా మెట్రో నగరాలతో భాగ్యనగరం పోటీపడుతోంది. దేశరాజధాని ఢిల్లీకి దీటుగా హైదరాబాద్ దూసుకెళ్తోంది. భవిష్యత్‌లో అన్ని నగరాల కంటే ముందు వరుసలో నిలుస్తుందనే అంచనాలు ఉన్నాయి. ఈక్రమంలో హైదరాబాద్ రెండో రాజధాని అంశం మరోసారి తెరపైకి వచ్చింది. దేశ సరిహద్దుల్లో తరచుగా ఏర్పడుతున్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో హైదరాబాద్‌ను రెండో రాజధానిగా చేయాలన్న అంశంపై యావద్దేశం దృష్టి సారించింది. భారత రాజ్యాంగ నిర్మాత, తన తాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ హైదరాబాద్‌ను దేశానికి రెండో రాజధానిగా చూడాలని అనుకున్నారని, 60ఏళ్లయినా ఈ ప్రతిపాదన అమలులోకి రాలేదని అంబేద్కర్ మనవడు ప్రకాశ్ అంబేద్కర్ హైదరాబాద్‌లో ఇటీవల అంబేద్కర్ జయంతి రోజున చేసిన ప్రకటన మరోసారి చర్చకు దారి తీసింది. ఈ ప్రతిపాదన మరోమారు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఈ అంశాన్ని ఎవరో సాధారణ వ్యక్తి ప్రతిపాదిస్తే పెద్దగా పట్టించుకునే పరిస్థితి ఉండదు. కానీ అంబేద్కర్ మనవడే చెప్పడంతో అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. ఆనాడు అంబేద్కర్ హైదరాబాద్‌ను పలుమార్లు సందర్శించిన సందర్భంగా ఇక్కడి వాతావరణం ఆయన్ను కట్టిపడేసిందని, దేశంలోని అన్ని ప్రాంతాలకు కేంద్ర స్థానంలో ఉండడంతో రెండో రాజధానిగా చేయాలని తన పుస్తకంలో కూడా రాశారని ప్రకాశ్ అంబేద్కర్ వేలాదిమంది ప్రజల హర్షధ్వానాల మధ్యప్రకటించారు. హైదరాబాద్ రెండో రాజధానిగా మారాలని కోరుకుంటున్నానని కూడా ఆయన అన్నారు. హైదరాబాద్ లేదా సికింద్రబాద్‌ను రెండో రాజధానిగా మార్చాలనే ప్రతిపాదన దేశానికే స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో కూడా వచ్చింది. తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్‌నెహ్రూ వద్ద ఈ విషయం చర్చకువచ్చింది. రెండో రాజధానిగా మార్చేందుకు ఇక్కడ అనువైన పరిస్థితులున్నాయని, ఢిల్లీతో పోలిస్తే భద్రతాపరంగా దేశానికే రక్షణ కవచంగా హైదరాబాద్ ఉంటుందని ఆనాడే గుర్తించారు. దేశ రాజధాని ఢిల్లీ మహానగరం పాకిస్థాన్ సరిహద్దుకు కేవలం 300కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. అదే విధంగా చైనా సరిహద్దుకు కేవలం 500 కిలోమీటర్ల దూరంలోనే ఉండడంతో రాజధానితోపాటు రెండో రాజధానికూడా ఉంటే బాగుంటుందనేది జవహర్‌లాల్ నెహ్రూ ఆనాడే అనుకున్నారు. 1947లో దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత హైదరాబాద్ సంస్థానం భారత్‌లో విలీనం కాకపోవడంతో నాటి ప్రధాని నెహ్రూ ఆదేశాల మేరకు అప్పటి హోంశాఖ మంత్రి సర్దార్ పటేల్



నిజాంపాలకులపై సైనిక చర్యకు దిగడంతో హైదరాబాద్ సంస్థానం దేశంలో విలీనమైన సంగతి ఒక చరిత్ర. సైనిక చర్య అనంతరం దేశానికి రెండోరాజధాని అవసరాన్ని నాటి కేంద్ర ప్రభుత్వం గుర్తించింది. అంతటితో ఆగకుండా ఆనాటి కేంద్రమైన్స్, పవర్ అండ్ వర్క్స్ శాఖమంత్రి వివిఎన్ గాడ్గిల్‌ను మహారాష్ట్రలోని నాసిక్, హైదరాబాద్ స్టేట్‌లోని సికింద్రాబాద్‌ను సందర్శించాలని పంపించింది. నాసిక్ కంటే కూడా సికింద్రాబాద్ అయితేనే అనువైన ప్రదేశమని గాడ్గిల్ కేంద్రానికి నివేదిక సమర్పించినట్లు ఆధారాలున్నాయి. ఆ తర్వాత పట్టించుకునే వారు లేనందున ఈ అంశం మూలకుపడింది. ఆ తర్వాత 1950లో అంబేద్కర్ రెండో రాజధాని అంశాన్ని మరోమారు తెరపైకి తెచ్చారు. అందుకు హైదరాబాద్ అయితేనే బాగుంటుందని కూడా సూచించారు. అంతేగాక అదే సంవత్సరం తాను రాసిన థాట్స్ ఆఫ్ లింగ్విస్టిక్ స్టేట్స్ అనే పుస్తకంలో కూడా హైదరాబాద్ నగరాన్ని రెండో రాజధానిగా చేస్తే ఉమ్మడి ప్రయోజనాలు ఉంటాయని అంబేద్కర్ ప్రస్తావించారు. ముఖ్యంగా పాకిస్థాన్, చైనా సరిహద్దులకు హైదరాబాద్ దూరంగా ఉంది. దీనివల్ల భద్రతాపరంగా అనువైన ప్రాంతం. రాజధానిగా అభేద్యమైన కోటగా ఉంటుంది. ఇక్కడి వాతావరణం అన్ని సీజన్‌లలో సౌకర్యంగా ఉంటుంది. అంతేగాక భిన్నసంస్కృతులకు నిలయమని, తెలుగు, ఉర్దూ, హిందీ భాషలు మాట్లాడేవారు ఉన్నందున హైదరాబాద్‌ను రెండో రాజధానిగా చేయాలని ఆయన ప్రతిపాదించారు. అంబేద్కర్ ఈ ప్రస్తావన చేసిన చాలాకాలం తర్వాత 2013లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవిభజన సమయంలో కూడా హైదరాబాద్‌ను రెండో రాజధానిగా చేస్తూ కేంద్రపాలిత ప్రాంతంగా ప్రకటించాలని ఆంధ్ర ప్రాంతంనుంచి డిమాండ్లు వచ్చాయి. కేంద్రపాలితప్రాంతంగా ప్రకటిస్తే సహించే ప్రసక్తిలేదని తెలంగాణ ప్రాంత ప్రజలు వ్యతిరేకించారు. రెండుప్రాంతాలు భిన్నస్వరాలు వినిపించడంతోకేంద్రంలో ఉన్న నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ అంశాన్ని పక్కనబెట్టింది. మళ్లీ శుక్రవారం ప్రకాశ్‌అంబేద్కర్ హైదరాబాద్ రెండో రాజధానిఅంశాన్ని ప్రతిపాదించ డంతో మరోమారు చర్చకు వచ్చింది. హైదరాబాద్‌ను దేశానికిరెండో రాజధానిగా ఏర్పాటుచేయడంపై భిన్నభిప్రాయాలున్నాయి. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సమయంలోనే ఇలాంటి ప్రతిపాదన తెరపైకి వచ్చింది. హైదరాబాద్‌ను కేంద్రపాలిత ప్రాంతం చేస్తారని ఊహాగానాలు వచ్చాయి. అలాగే దేశానికిరెండోరాజధానిగా పాలన సాగి స్తారనే ప్రచారం జరిగింది. ఆ తర్వాత కూడా అనేక సార్లు బిజెపి నేతల నోట రెండోరాజధాని అనేమాట వినిపించింది. అధికారి కంగా మాత్రం ఇప్పటివరకు కేంద్రప్రభుత్వం అలాంటి ప్రస్తావన తీసుకురాలేదు. గతంలో మహారాష్ట్ర మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు వంటి నేతలు రెండోరాజధాని అంటూవ్యాఖ్యలు చేశారు. దానిపై తీవ్ర చర్చజరిగింది. దేశ రాజధాని ఢిల్లీ ఇప్పటికే కాలుష్యంతో నిండిపోయింది. అత్యంత కాలుష్యమైన నగరాల జాబితాలోనూ చేరిపోయింది. ఓవైపు వాహన కాలుష్యం, మరోవైపు పొగ మంచుతో చలికాలంలో జనం ఊపిరికూడా పీల్చుకోలేకపోతున్నారు. విపరీతమైన రద్దీ కారణంగా ట్రాఫిక్‌జామ్‌లు ఏర్పడుతున్నాయి. సమీప ప్రాంతాల్లోని పంజాబ్, హర్యానా రైతులు పంట పొల్లాల్లోని వ్యర్థాలను కాల్చడం వల్ల కాలుష్యం మరింత పెరిగిపోతోంది. ఈ సమస్యను పరిష్కరించేందుకు ఎన్నిచర్యలు తీసుకున్నా ఫలితం కనిపించడం లేదు. హైదరాబాద్‌ను రెండో రాజధాని చేయడం వల్ల హస్తినపై కొంత ఒత్తిడి తగ్గుతుంది. మహానగరంపై భారం తగ్గి కొంత కోలుకుని ఊపిరితీసుకునే అవకాశం ఉంటుంది. హైదరాబాద్ ఇప్పటికే మహానగరంగా విస్తరించింది. విశ్వనగరంగా పేరు సంపాదించుకుంటోంది. దేశానికి రెండో రాజధాని అయితే ఇక ఆ పరుగును ఊహించడం కూడా కష్టమే. అందుకు అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. ఢిల్లీ ఇంకా విస్తరణకు కూడా అవకాశం లేదు. కానీ భాగ్యనగరం గ్రేటర్ పరిధితోపాటు ఇంకా చుట్టుపక్కల జిల్లాలకు కూడా విస్తరించేందుకు అపారమైన అవకాశాలున్నాయి. రక్షణపరంగా ఇప్పటికే కంటోన్మెంట్‌తో పాటు కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలు ఇక్కడ కొలువైఉన్నాయి. యూటీ కాకుండా యధావిధిగా రెండోరాజధాని ఏర్పాటుచేస్తే పెద్దగా వ్యతిరేకత వ్యక్తంకాకపోవచ్చు. దక్షిణాది రాష్ట్రాలకు రాజధాని సేవలు చేరువవుతాయి. ●

# జాతీయ గుర్తింపును కోల్పోతున్న పార్టీలు

డాక్టర్ తిరునాహరి శేషు

బహుళ పార్టీ వ్యవస్థగా ఉన్న భారతదేశం లాంటి ప్రజాస్వామిక దేశాలలో ప్రజాస్వామ్యం పార్టీస్వామ్యంగా మారిపోయిందని విమర్శలు ఉన్నప్పటికీ ప్రజల తరపున చట్టసభలలో ప్రాతినిధ్యం వహించే పార్టీలకు ఎనలేని ప్రాధాన్యత కనిపిస్తూనే ఉంది. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామిక దేశమైన భారత్‌నీ 55 సంవత్సరాలు పరిపాలించిన కాంగ్రెస్ ప్రపంచంలోనే అత్యంత ప్రభావవంతమైన పార్టీగా ఎదిగిన బిజెపిలను చూస్తేనే భారత దేశ రాజకీయాలలో పార్టీల ప్రభావం ఏస్థాయిలో ఉంటుందో అర్థమవుతుంది. 96 కోట్ల ఓటర్లు ఉన్న భారతదేశంలో కేంద్ర ఎన్నికల కమిషన్ చేత గుర్తింపు పొందిన 8జాతీయ పార్టీలలో భారత కమ్యూనిస్టుపార్టీ తృణమూల్ కాంగ్రెస్ నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీలు జాతీయ పార్టీ హోదాను కోల్పోతే కొత్తగా ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయపార్టీ హోదాని పొందటం వలన ప్రస్తుతం దేశంలో బిజెపి, కాంగ్రెస్, సిపిఎం, బిఎస్‌పి, ఎన్‌పిపి ఆప్‌తో కలిపి ఆరు జాతీయ పార్టీలు ఉన్నట్లుగా కేంద్ర ఎన్నికల కమిషన్ ప్రకటించింది. కేంద్ర ఎన్నికల కమిషన్ రూపొందించిన నిబంధనలను ఏ రాజకీయ పార్టీ పూరించగలుగుతుందో ఆ పార్టీ జాతీయ పార్టీగానూ, రాష్ట్ర పార్టీగానూ గుర్తింపు పొందగలుగుతుంది. ఒక రాజకీయపార్టీ నాలుగు లేదా అంతకంటే ఎక్కువ రాష్ట్రాలలో ఆరుశాతం ఓట్లని సాధించినా లేదా కనీసం నాలుగు రాష్ట్రాలలో రాష్ట్ర పార్టీగా గుర్తింపు పొందినా లేదా కనీసం మూడు రాష్ట్రాలలో రెండు శాతం (11 లోక్‌సభ స్థానాలు) లోక్‌సభ స్థానాలలో గెలిచిన పార్టీ జాతీయ పార్టీగా గుర్తింపు పొందుతుంది. అయితే ఈ గుర్తింపు శాశ్వతం కాదు. వరుసగా ప్రతిరెండు సాధారణ ఎన్నికల తరువాత కేంద్ర ఎన్నికల కమిషన్ పునఃసమీక్ష చేసి నిబంధనల మేరకు లేని రాజకీయ పార్టీల హోదాని రద్దు చేసే అధికారం కేంద్ర ఎన్నికల కమిషన్‌కి ఉంటుంది. పై మూడు నిబంధనలలో ఏఒక్క నిబంధన కూడా వర్తించకపోవడం వలన గతంలో జాతీయ పార్టీల హోదా పొందిన భారత కమ్యూనిస్టు పార్టీ తృణమూల్ కాంగ్రెస్ నేషనలిస్టు కాంగ్రెస్‌పార్టీలు తమ జాతీయ పార్టీ హోదాను కోల్పోయినాయి. అలాగే ఢిల్లీ, పంజాబ్ రాష్ట్రాలలో అధికారంలోకి రావడం, గోవాలో ఆరు శాతం కంటే ఎక్కువ ఓట్లు గుజరాత్ రాష్ట్రంలో 12.9 శాతం ఓట్లు సాధించడంతో ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ పార్టీ హోదాను దక్కించుకుంది. మేఘాలయలో కాన్



రాడ్ సంగమా నేతృత్వంలో అధికారంలోఉన్న నేషనల్ పీపుల్స్ పార్టీ మణిపూర్, అరుణాచల్‌ప్రదేశ్, నాగాలాండ్‌లలో రాష్ట్ర పార్టీగా గుర్తింపు పొందడం వలన 2019లో ఈశాన్య రాష్ట్రాల నుండి జాతీయ పార్టీ హోదా పొందిన మొదటి పార్టీగా ఎన్‌పీపీ గుర్తింపు పొందింది. విశేషమేమంటే ఎన్‌సిపి నుండి చీలిపోయి ఎన్‌పీపీ జాతీయపార్టీ హోదా పొందితే శరత్‌పవర్ నేతృత్వంలోని ఎన్‌సిపి మాత్రం జాతీయ పార్టీ హోదాను కోల్పోయింది. సుదీర్ఘ రాజకీయ చరిత్ర కలిగి 1962 లోక్‌సభ ఎన్నికలలో 29 లోక్‌సభ స్థానాలు గెలిచిన భారత కమ్యూనిస్టు పార్టీ ప్రస్తుతం 0.58 శాతం ఓట్లతో రెండే లోక్‌సభ స్థానాలకు పరిమితం అవటం వలన తన జాతీయ పార్టీహోదాను కోల్పోవలసి వచ్చింది. ఒక రాజకీయ పార్టీ రాష్ట్రపార్టీ హోదా పొందాలంటే ఆ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో ఆరుశాతం ఓట్లతోపాటు రెండు శాసన సభ స్థానాలు గెలవాలి లేదా ఆరు శాతం ఓట్లతోపాటు ఒక లోక్‌సభ స్థానాన్ని గెలవాలి. ఇటీవలత్రిపుర శాసనసభకి జరిగిన ఎన్నికలలో 19.7శాతం ఓట్లతో 13 శాసనసభ స్థానాలు గెలవడం వలన కొత్తగా తిప్రమోతా పార్టీ రాష్ట్ర పార్టీగా గుర్తింపు పొందబోతుంది. అలాగే మేఘాలయలో తృణమూల్ కాంగ్రెస్ కూడా రాష్ట్రపార్టీగా గుర్తింపు పొందబోతుంది. సమైక్య ఆంధ్రప్రదేశ్‌లో 2004 శాసనసభ ఎన్నికలలో టిఆర్‌ఎస్ పార్టీ 6.6 శాతం ఓట్లతో 26శాసనసభ స్థానాలు గెలిచి రాష్ట్ర పార్టీ హోదా పొందింది. కానీ రాష్ట్రవిభజన తరువాత జరిగిన 2014, 2019 సాధారణ ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్‌లో బి.ఆర్.ఎస్ పోటీ చేయక పోవడం వలన ఆంధ్రప్రదేశ్‌లో బిఆర్‌ఎస్ రాష్ట్ర పార్టీ హోదాను కోల్పోయింది. అందరిదీ ఒక దారైతే ఉలిపికట్టెది మరొకదారి అన్న చందంగా లేని గుర్తింపుని ప్రకటించుకుని జాతీయ పార్టీగా మార్చి దానికి జాతీయ అధ్యక్షుడిని, జాతీయ ప్రధాన కార్యదర్శిని నియమించిన తెలుగుదేశం పార్టీ రాజకీయ వర్గాలలో అబాసుపాలైందనే చెప్పాలి. జాతీయ పార్టీ రాష్ట్ర పార్టీ హోదా పొందిన రాజకీయ పార్టీలకు గుర్తుల కేటాయింపులో బ్యాలెట్ పేపర్ ప్రాధాన్యత క్రమంలో ఎన్నికల ప్రచారంలో ఓటర్ల జాబితాల పంపిణీలో పార్టీ కార్యాలయాల ఏర్పాటులో ప్రాధాన్యత దక్కుతుంది. అలాగే గుర్తింపు ఆయా రాజకీయ పార్టీల రాజకీయ స్థాయినికూడా పెంచుతుంది. కాబట్టి గుర్తింపు రాజకీయ పార్టీలు అంతలా ప్రాధాన్యత ఇస్తుంటాయి. ఎన్నికల కమిషన్ రాజకీయ పార్టీ గుర్తింపుపైనే కాదు ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించడానికి నిబంధనలు అతిక్రమించే వారిపై చర్యలు చేపట్టడానికి ఎన్నికలవేళ ప్రలోభాలను అరికట్టడానికి కఠినమైన సంస్కరణలు తీసుకువచ్చి అమలు చేసినప్పుడే ప్రజాస్వామ్యం బలోపేతం అవుతుంది. మంచి ప్రభుత్వాలు ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చే అవకాశం ఉంటుంది. కాబట్టి ఎన్నికల కమిషన్ ఎన్నికల నిర్వహణలో బలమైన సంస్కరణలు తీసుకురావలసిన అవసరం ఉంది. ●

# పాత రేట్లతోనే పది మూల్యాంకనం?

జుర్రు నారాయణ యాదవ్

ఈ సంవత్సరం పదవ తరగతి పరీక్షలు రాష్ట్రవ్యాప్తంగా అత్యంత ఉత్కంఠతను సృష్టించినప్పటికీ ఎట్టకేలకు ప్రశాంతంగా ముగిసాయి. ఈ నెల 13వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా 6 కొత్త సెంటర్లతో కలిపి మొత్తం 18 సెంటర్లలో మూల్యాంకన ప్రక్రియ ప్రారంభమైంది. ఈ ప్రక్రియ 9 రోజుల పాటు ఈ నెల 21వ తేదీ వరకు కొనసాగనుంది. ఇప్పటినుంచే అటు విద్యార్థులు, ఇటు ఉపాధ్యాయులు పదవ తరగతి ఫలితాల కోసం వెయ్యి కళ్లతో ఎదురు చూస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 18 సెంటర్లలో ప్రారంభమైన పదవతరగతి మూల్యాంకనంలోసుమారు 25 వేలమంది ఉపాధ్యాయులు పాల్గొంటున్నారు. క్యాంప్ ఆఫీసర్ మొదలుకొని ఆఫీస్ సబార్డినేట్ వరకు అందరు ఈ 9రోజులు సాధారణ సెలవులు, ఆదివారాలతో సంబంధం లేకుండా మూల్యాంకన ప్రక్రియలో పాల్గొంటున్నారు, మూల్యాంకన ప్రక్రియ నిరాటంకంగా కొనసాగుతుంది. పదవ తరగతి మూల్యాంకనంపై ఉపాధ్యాయులు నిరాసక్తతతో ఉన్నారు. దీనికి ప్రధాన కారణం గత ఐదు సంవత్సరాలుగా మూల్యాంకనంలో చెల్లిస్తున్న రెమ్యునరేషన్, పేపర్ రేటు, గత ఎనిమిది సంవత్సరాలుగా డిఏ రేటు పెంచకపోవడమే. విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న ప్రక్రియ కాబట్టి ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పూర్తి కాన్సెంట్రేషన్‌తో మూల్యాంకనంలో నిమగ్నం కావాలి. అత్యవసరమైతే తప్పఎట్టి పరిస్థితిలో మూల్యాంకన బాధ్యతల నుంచి తప్పుకోవడానికి వీలులేదు. అయితే ఇంత గురుతర బాధ్యతలు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు మూల్యాంకనంలో చెల్లిస్తున్న రెమ్యునరేషన్ ప్రోత్సాహకరంగా లేనందువల్ల ఉపాధ్యాయులు నిరాసక్తతలో ఉన్నారు. ప్రస్తుతం చెల్లిస్తున్న రెమ్యునరేషన్ రేట్లు గత ఐదు సంవత్సరాల క్రితం నాటివి, ఇంకా వాటినే చెల్లిస్తున్నారు. ప్రస్తుత రెమ్యునరేషన్ రేట్లను నిర్ధారిస్తూ స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌వారు గత ఐదు సంవత్సరాల క్రితం జీ.ఓ.ఎమ్.ఎస్. నం.11ని తేదీ 10-4-2018న విడుదల చేశారు. ఆ జీవో ప్రకారం క్యాంప్ ఆఫీసర్‌కు 578 రూపాయలు, డిప్యూటీ క్యాంప్ ఆఫీసర్‌కు 495 రూపాయలు, అసిస్టెంట్ క్యాంప్ ఆఫీసర్‌కు 429 రూపాయలు, చీఫ్ ఎగ్జామినర్‌కు 396, అసిస్టెంట్ ఎగ్జామినర్‌కు పేపర్‌కు 10 రూపాయలు, స్పెషల్ అసిస్టెంట్‌కు రోజుకు 250 రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నారు. స్పెషల్ అసిస్టెంట్లకు కనీసం టిఏ, డిఏలు ఇవ్వడం లేదు. స్పెషల్ అసిస్టెంట్లకు డిఏ, టిఏ ఇవ్వాలని ప్రతి సంవత్సరం స్పాట్ కేంద్రాల వద్ద నిరసన తెలిపినా ఫలితం లేదు. ప్రస్తుతం మార్కెట్లో రోజు రోజుకు అన్ని రేట్లు



పెరుగుతున్నప్పటికీ గత అయిదు సంవత్సరాలుగా మూల్యాంకన రేట్లు పెరగకపోవడం వల్ల ఉపాధ్యాయులు మూల్యాంకనం పట్ల ఆసక్తి కనబరచలేకపోతున్నారు. పిఆర్‌సి 2015 సిఫారసు ప్రకారం జీఓఎమ్ఎస్ నం.60ని (తేదీ 02-05-2015) ప్రభుత్వం విడు దల చేసింది. ఆ జీఓ ప్రకారం గ్రేడ్ వన్ ఉద్యోగికి 450 రూపా యలు, గ్రేడుటూ ఉద్యోగికి 300రూపాయలు, గ్రేడ్ త్రీ ఉద్యోగికి 225 రూపాయలు డిఏగా నిర్ధారించారు. గత 8 సంవత్సరాలుగా ఆ రేట్లతోనే మూల్యాంకనంలో పాల్గొంటున్న ఉపాధ్యాయులకు డిఏ చెల్లిస్తున్నారు. 2020 పిఆర్‌సి కమిషన్ కొత్త డిఏ రేట్లను సిఫార్సు చేసినప్పటికీ ఇప్పటికీ పాత డిఏరేట్లే అమల్లో ఉన్నాయి. 40 మార్కుల పేపరుకు 80 మార్కుల పేపరుకు ఒకే రేటా? గతంలో పదవ తరగతిలో 40 మార్కులు ఒక పేపర్ చొప్పున తెలుగుకు రెండు, హిందీకి(80 మార్కులు) ఒకటి, ఆంగ్లానికి రెండు, గణితంకు రెండు, భౌతిక శాస్త్రానికి ఒకటి, జీవ శాస్త్రానికి ఒకటి, సాంఘిక శాస్త్రానికి రెండు మొత్తం 11 పేపర్లు ఉండేవి. 40 మార్కుల పేపర్‌ని మూల్యాంకనం చేస్తే పది రూపాయల చొప్పున చెల్లించేవారు. కోవిడ్ అనంతరం మొత్తం పేపర్లు 11 నుంచి 6కు తగ్గించారు. ఒక పేపర్ మార్కులు 40 నుంచి 80కి పెంచారు. అప్పటి నుంచి 80 మార్కుల పేపర్‌కు కూడా 10 రూపాయల చొప్పున రెమ్యునరేషన్ చెల్లిస్తున్నారు. ప్రస్తుతం కూడా అదే 40 మార్కుల పేపర్‌గా ఉన్న భౌతిక, జీవ శాస్త్రాలకు పది రూపాయలు చెల్లిస్తున్నారు. మిగతా అన్ని సబ్జెక్టుల్లో 80 మార్కుల పేపర్‌కు పది రూపాయలే చెల్లిస్తున్నారు. 40 మార్కుల పేపర్‌కు రెమ్యునరేషన్ 10 నుంచి 20 రూపాయలకు, 80 మార్కుల పేపర్ రెమ్యునరేషన్ 10 నుంచి 30 రూపాయలకు పెంచాలని ఉపాధ్యాయులు కోరుతున్నారు. ఇంటర్మీడియట్ పేపర్ వాల్యుయే షన్ రేట్లకు, పదవ తరగతి పేపర్ వాల్యుయేషన్ రేట్లకు భారీ వ్యత్యాసం వుంది. ఇంటర్‌లో ఒక పేపర్ వాల్యుయేషన్‌కు 23.66 రూపాయలు చెల్లిస్తుండగా పదవ తరగతిలో కేవలం 10 రూపా యలు మాత్రమే చెల్లిస్తున్నారు. ఇంటర్‌లో అదే డిఏ విషయంలో 50 కిలోమీటర్ల లోపు నుంచి వస్తే 300 రూపాయలు, 50 కిలో మీటర్ల కంటే ఎక్కువ దూరం నుంచి వస్తున్న వారికి 706 రూపా యలు చెల్లిస్తున్నారు. పదవ తరగతి స్పాట్ వాల్యుయేషన్‌లో సుమారు 100కిలోమీటర్ల దూరంనుంచి వచ్చేవారు కూడాఉన్నారు. అయినా వారికి కేవలం 300 రూపాయలు మాత్రమే డిఏగా చెల్లిస్తున్నారు. లక్షల సంఖ్యలో విద్యార్థుల భవిష్యత్తుకు సంబం ధించిన ప్రక్రియ పదవ తరగతి మూల్యాంకనం. మూల్యాంకన ప్రక్రియ గుణాత్మకంగా సాగాలంటే అందులో పాల్గొనే ఉపాధ్యా యులు ఉత్సాహవంతంగా ఉండాలి. అందువల్ల వారికి చెల్లించే రెమ్యునరేషన్ ప్రోత్సాహకరంగా ఉండాలి. ప్రభుత్వం వెంటనే ఉపాధ్యాయులను ప్రోత్సహించే విధంగా పదవతరగతి మూల్యాం కన రెమ్యునరేషన్ రేట్లు, డిఏరేట్లు పెంచాలని, స్పెషల్ అసిస్టెంట్లకు టిఏ, డిఏలు చెల్లించాలని ఉపాధ్యాయ లోకం కోరుతోంది. ●

# ప్రజావాక్కు

### పులివెందులకే తలవంపులు!

వివేకానందరెడ్డి హత్యకేసులో తగిన ఆధారాలతో సిబిఐ నిందితుణ్ణిఅరెస్ట్‌చేస్తే కొంతమంది వైకాపా మద్దతుదారులు అందుకు నిరసన వ్యక్తంచేయడం, సిబిఐని అడ్డుకోవడం హాస్యాస్పదంగా ఉంది. అసలు సిబిఐ విచారణ కోరింది వైకాపా నేత జగన్మోహన్‌రెడ్డి. అలాగే వివేకానందరెడ్డి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డిగారి సొంత సోదరుడు. వైకాపా నేత కూడా. మరి ఆయన హత్యకు గురైనప్పుడు వీరంతా ఎందుకు స్పందించలేదు. ఒక ఆడ కూతురు తండ్రి హత్యకు గురైతే హంతకులను పట్టుకుని శిక్షించమని ఒంటరి పోరాటం చేస్తుంటే వీరికి కనీస ఇంగితజ్ఞానం లేదనుకోవాలా? వీరి తండ్రులు, బాబాయిలు హత్యకు గురైతేకూడా నిందితుల్ని శిక్షించవద్దని రోడ్డెక్కుతారా? నిందితులుఖరీదైన న్యాయవాదులను నియమించుకుని న్యాయస్థానముందు తమ నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవచ్చు. మధ్య లో మీ పైత్యపు చేష్టలు ఎందుకు? ఎవరు ప్రేరేపిస్తున్నారు?

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### పెండింగ్ దరఖాస్తులు

తెలంగాణ రాష్ట్రంలోని ప్రతిపోలీసు స్టేషన్‌లలో పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించి దరఖాస్తుదారులకు తగిన న్యాయం చేయాలి. దరఖాస్తు ఇచ్చిన రోజునే కంప్యూటర్‌లో దరఖాస్తు నమోదు చేయాలి. బాధితులను స్టేషన్‌కు పిలిపించాలి. రోజులు, వారాలు, నెలలు గడిచినా కనీసం పట్టించుకోవడం లేదు. సమయపాలనలేదు. ఫ్రెండ్లీ పోలీసువ్యవస్థ నిర్లక్ష్యంగా ఉంటుంది. దరఖాస్తులను తగినసమయంలో పరిష్కరించాలి. ఆలస్యం, నిర్లక్ష్యంగావ్యవహరిస్తున్నారు. బాధితులకు న్యాయం చేయాలి.

-రాపాక రవీందర్, జనగాం

### రాళ్ల సీమగా మారుతున్న రాయలసీమ

రాయలసీమ రాళ్ల సీమగా మారిందని, గుక్కెడు నీటి కోసం తపిస్తుంటారని, ఉపాధిలేక గ్రామాలకు గ్రామాలు వలసపోతున్నాయని గత ఇరవైసంవత్సరాలుగా కథనాలు వస్తున్నా దిద్దుబాటు చర్యలుచేపట్టకపోవడం విషాదం. తత్ఫలితంగా రాయలసీమలో అభివృద్ధి అనేది నేతి బీరకాయ చందంగా మారింది. గత వర్షాకాలంలో కృష్ణానది వరద నీటితోపాటు పెన్నా వరద నీరు కూడా (మూడేళ్ల కాలంలో 965 టియంసిలు) సముద్రం పాలు అవుతోందన్న సత్యంకలిచివేస్తోంది. వాతావరణ పరిస్థితులు అంతగా అనుకూలించని నేటికాలంలో వర్షపు నీటిని వృధా కానివ్వకుండా ఒడిసిపట్టుకొని డ్యాముల ద్వారా నిల్వ చేసుకోవడమే అత్యున్నత విధానమని మన శాస్త్రవేత్తలు పదేపదే చెబుతున్నా ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరితో ప్రవర్తించడమే విషాదం.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### అపర కీచకుల భరతం పట్టాలి!

ఇటీవల కాలంలో మన తెలుగురాష్ట్రాల్లో కొన్ని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల్లో ఉపాధ్యాయులే విద్యార్థినులను లైంగికంగా వేధిస్తున్నారు అనే వార్తలను వింటున్నాం, చూస్తున్నాం. పవిత్రమైన ఉపాధ్యాయవృత్తి చేపట్టి ఇటువంటి పనులు చేసే ఉపాధ్యాయులకు తగిన దండన అవసరం. ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులకు తండ్రి వంటివారు. చదువులు చెప్పి విద్యార్థులను మంచిపౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే. ఇంట్లో తల్లి, తండ్రి పాఠశాలలో ఉపాధ్యాయుడు దేవుళ్లతో సమానం. మరి కంచె చేను మేస్తే ఎలా? ఇటువంటి ఉపాధ్యాయులు చదువు చెప్పడానికి అనర్హులు. ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఈ విషయాన్ని గమనించి అపర కీచకుల భరతం పట్టాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

### పోలీసుల పహారా ఏది?

రాష్ట్రంలో రోజురోజుకు దొంగతనాలు, దోపిడీలు, పెరిగిపోతున్నాయి. సిబ్బంది తక్కువగా ఉండటంతో పోలీసులకు నేరాలను అదుపు చేయడం, నేరస్తులను పట్టుకోవడం క్లిష్టతరంగా మారింది. ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి రాష్ట్రమంతా సీసీ కెమెరాలు పనిచేసేలా చూడమని ఆదేశాలు జారీ చేసినా అవి అమలుకు నోచుకోలేదు. కొత్తగా సిబ్బందిని తీసుకోవడానికి జాప్యం జరగడంపాలన వైఫల్యాలు అనిచెప్పకతప్పదు. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణతకు పాలకులు బాధ్యత వహించాలి.

-జి.భారతి, ఏలూరు, ఏలూరుజిల్లా

### మాతృభాషను బతికించండి

మాతృభాషను విద్యార్థులకు దూరంచేస్తే ఆ జాతికి సంబంధించిన సంస్కృతీ సాంప్రదాయాలు సైతం వారికి చేరవని పాలకులు గ్రహించాలి. పలురాష్ట్రాల్లో ప్రాథమికస్థాయిలో మాతృభాషకే పట్టం కడుతున్నారు. ఆంగ్లభాష అవసరమే అయినా మాతృభాషనువిస్మరించరాదు. మన మాతృభాషఅయిన తెలుగు భాషకు పూర్వపు వైభవం రావాలంటే తెలుగు ప్రభుత్వాలు ముందుకు రావాలి. ఒకప్పుడు వెలుగు జిలుగులు విరజిమ్మిన తెలుగుభాషకు పరభాషా వ్యామోహమనే గ్రహణం పట్టి మబ్బులు కమ్మేస్తున్నాయి. దాంతో మన సంస్కృతీ సాంప్రదాయాలు మరుగునపడుతున్నాయి. మాతృభాషను ప్రోత్సహించే తెలుగు పత్రికలు కనుమరుగవుతున్నాయి. కొందరు తమ పిల్లలకు బాల్యం నుండే మాతృభాషను దూరం చేస్తున్నారు. ఇప్పటికైనా తెలుగురాష్ట్రాల ముఖ్యమంత్రులుమాతృభాషలో చదివిన వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తే, విద్యార్థులకు మాతృభాష పట్ల మక్కువ ఏర్పడుతుంది. మాతృభాషను బతికించినవారవుతారు.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# పవిత్ర గ్రంథం ఖురాన్ ఈ నెలలోనే ఆవిర్భవించింది

**: పోలీస్ కమీషనర్ క్రాంతి రాణా టాటా**

**విజయవాడ క్రైం,ఏప్రిల్ 18,ప్రభాతవార్త**ముస్లింల పవిత్ర గ్రంథం దివ్య ఖురాన్ ఈ నెల లోనే ఆవిర్భవించిందని విజయవాడ పోలీస్ కమీషనర్ క్రాంతి రాణా టాటా పేర్కొన్నారు. రంజాన్ పవిత్ర మాసం సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా పోలీస్ సిబ్బందికి,ముస్లిం సోదరులకు పోలీస్ కమీషనర్ క్రాంతి రాణా టాటా ఇఫ్తార్ విందును ఎ-కన్వెన్షన్ సెంటర్‌లో ఆయన ఏర్పాటు చేశారు. వారికి రంజాన్ పండుగ శుభాకాంక్షలను ఈ సందర్భంగా ఆయన తెలియచేశారు. ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో



భారత దేశానికి ఒక విశిష్టత ఉందని, అన్ని మతాల సమ్మేళనం, సర్వ మతాలను సమానంగా చూసేది ఒక్క భారత దేశం లోనే అన్నారు. దీని ద్వారా మత సామరస్యాన్ని చాటి చెప్పి ప్రజలందరికీ తెలియచేయాలన్నారు. రంజాన్ మాసం ప్రత్యేక ప్రార్థనలు,కఠిన ఉపవాస దీక్షలు,దానధర్మాలు,ఆధ్మాత్మి సందేశాలతో సాగుతుంది. కాబట్టి చాలా పవిత్రమైన రోజులని ఈ మాసంలో ముస్లింలు పవిత్రంగా,నిష్టగా ఓపికతో ఉండి ఉపవాస దీక్షలు చేస్తారని, ప్రతి ఒక్కరు నిష్టతో ఉండటం వలన తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడమే కాకుండా తమ చయుట్టు పక్కల వారి ఆరోగ్యాన్ని కాపాడిన వారవుతారన్నారు ఈ రంజాన్ మాసంలో ప్రతి ఒక్క పోలీస్ స్టేషన్ పరిధిలో ముస్లింలందరికీ ఇఫ్తార్ విందును అందించడం ద్వారా ఇతి మత సామరస్యానికి ప్రతీకగా సమాజానికి చాటి చెప్పడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో రూరల్ డిసిపి వేజెండ్ల అజిత,సిఎస్‌డబ్ల్యూ డిసిపిలు ఎబిటిఎస్ ఉదయరాణి,బి.రామకృష్ణ,ఎస్‌బిఏడిసిపి లక్ష్మీపతి,ట్రాఫిక్ ఎడిసిపి సర్కార్,క్రైం ఎడిసిపి వెంకటరత్నం,నగరంలో పనిచేస్తున్న ఎసిపిలు,సిఐలు,ఎస్ఐలు,పోలీస్ సిబ్బంది.హోంగార్డ్సు సిబ్బంది,ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

# నివాసాల నుండి 100 శాతం చెత్త సేకరించేలా చర్యలు తీసుకోవాలి

**:మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**

**విజయవాడ కార్పొరేషన్,ఏప్రిల్ 18,ప్రభాతవార్త**

నివాసాల నుండి 100 శాతం చెత్త సేకరణ జరిగేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సిబ్బందిని ఆదేశించారు.మంగళవారం ఆయన అధికారులతో కలిసి తూర్పు నియోజక వర్గ పరిధి లోని 12వ డివిజన్ లోని ట్రెజరీ ఎంప్లాయిస్ కాలని, 14వ డివిజన్ లోని కరెన్సీ నగర్ తదితర ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించారు. ప్రధాన,అంతర్గత రోడ్ల యందలి పారిశుధ్య నిర్వహణ విధానం,సైడ్ డ్రెయిన్స్ నందలి మురుగునీటి పారుదల



విధానాన్ని పర్యవేక్షించి అధికారులకు పలు అదేశాలిచ్చారు. పారిశుధ్య కార్మికుల విధులను పర్యవేక్షించి వారి మస్తరు విధానాన్ని పరిశీలించారు.డివిజన్ పరిధిలో పారిశుధ్య నిర్వహణకు సంబంధించి డోర్ టు డోర్ చెత్త సేకరణ తీరును పర్యవేక్షించారు. ప్రధాన వీధుల్లో రోడ్ స్వీపింగ్ పూర్తి అయిన వెంటనే అంతర్గత రోడ్లను శుభ్రపర్చాలని ఆదేశించారు. సైడ్ డ్రెయిన్‌లలో మురుగునీటి పారుదలకు అవరోధకరంగా ఉన్న చెత్త,వ్యర్థాలను తొలగించి డ్రెయిన్ల ద్వారా మురుగునీటి పారుదల సక్రమంగా జరిగేలా చూడాలన్నారు.డివిజన్ పరిధిలో మంచినీటి సరఫరా విధానానికి సంబంధించి వాటర్ పైప్‌లైన్ లీకేజీలు లేకుండా చూడాలని, యుజిడి నందలి మురుగునీటి పారుదలలో ఎటువంటి ఇబ్బంది కలుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పర్యటనలో 12వ డివిజన్ కార్పొరేటర్ పొట్లూరి శివ సాయి ప్రసాద్,చీఫ్ మెడికల్ ఆఫీసర్ పి.రత్నావళి,హెల్త్ ఆఫీసర్లు డాక్టర్ ఇక్బాల్ హుస్సేన్,శానిటరీ ఇనస్పెక్టర్లు,శానిటరీ సెక్రటరీలు,సచివాలయ,ఇతర క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

# విజయవాడ వార్త



# పేదల ప్రజల సంక్షేమమే లక్ష్యం

**- రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు**

**సత్తెనపల్లి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** పేద ప్రజల సంక్షేమానికి, అనారోగ్యాలతో ఆర్థికంగా చితికిపోయిన వారికి భరోసా కల్పించేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి ఆర్థిక భరోసా కల్పిస్తోందని రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు అన్నారు. మంగళవారం నియోజకవర్గ కార్యాలయంలో 11 మంది లబ్ధిదారులకు రూ.11 లక్షల 35 వేలు విలువైన చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందరి సంక్షేమం కోసం పారదర్శకంగా పని చేస్తుందన్నారు. ఆరోగ్యశ్రీలో లేని వ్యాధులకు ముఖ్యమత్రి సహాయనిధి నుండి ఈ సాయం అందుతుందన్నారు. విద్య,



వైద్య, వ్యవసాయ రంగాల్లో ఈ ప్రభుత్వం ఆచరణాత్మక, సంస్కరణతో కూడిన పాలనను అందిస్తోందన్నారు. విలేజ్ క్లినిక్, కుటుంబ వైద్యుని విధానంతో ఇంటికి వైద్యులు వెళ్ళి ఉచిత వైద్యసేవలు అందిస్తున్నారు. ఈ విధానం ద్వారా దీర్ఘకాలిక, సాయంక్రమిక వ్యాధుల నుంచి విముక్తి లభించే అవకాశం ఉందన్నారు. పేద ప్రజలకు, దారిద్ర్యరేఖకు దిగువున ఉన్నవారందరికీ ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు సలహా మండలి సభ్యులు కళ్ళం విజయభాస్కర్‌రెడ్డి, పలు గ్రామాల సర్పంచ్‌లు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆస్పత్రిలో యువతిపై లైంగికదాడికి పాల్పడ్డ నిందితులకు జీవితఖైదు

**ఒక నిందితునికి 20 సంవత్సరాల జరిమానా**

**విజయవాడ క్రైం,ఏప్రిల్ 18,ప్రభాతవార్త**

రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం కల్గించిన బెజవాడ ప్రభుత్వాసుపత్రిలో ఒక యువతిపై గ్యాంగ్ రేప్‌కు పాల్పడిన కేసులో నిందితులైన నున్న వాంబేకాలనీకి చెందిన ధారా శ్రీకాంత్‌కు జీవితఖైదు,20 సంవత్సరాల జైలుశిక్ష,రూ.7వేల జరిమానా,మిగిలిన ఇద్దరు నిందితులైన ఏలూరు రోడ్ కొత్త వంతెనకు చెందిన చెన్నా బాబూరావుకు,వించిపేటకు చెందిన జరంగుల పవన్‌కళ్యాణ్‌లకు ఒక్కొక్కరికి 20 సంవత్సరాల చొప్పున జైలు శిక్షను విధిస్తూ మహిళా సెషన్స్ న్యాయమూర్తి మంగళవారం తీర్పు చెప్పారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నున్న వాంబేకాలనీకి చెందిన ఫిర్యాది రెండవ కుమార్తె 2022 ఏప్రిల్ 19న రాత్రి ఇంటి నుండి మాయమయ్యింది. అదే బ్యాక్‌లో నివసిసుతన్న దారా శ్రీకాంత్‌తో ఆమెకు పరిచయం ఉంది. అతను కొత్త ప్రభుత్వాసుపత్రిలో పనిచేస్తుండేవాడు. తనకు ఇంటిలో పెళ్ళి సంబంధాలు చూస్తున్నారని, అది ఇష్టం లేకి గత సంవత్సరం ఏప్రిల్ 19న రాత్రి సమయంలో ఫిర్యాది కుమార్తె ఇంటిలో చెప్పకుండా దారా శ్రీకాంత్ పనిచేస్తున్న కొత్త ప్రభుత్వాసుపత్రికి వెళ్ళింది. అక్కడ ఆమెను వివాహం చేసుకుంటానని నమ్మించి అతను ఆమెపై పలుమార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడు. అనంతరం అతను ఇంటికి వెళ్ళిపోయాడు. సదరు యువతి ఆస్పత్రిలోని అదే గదిలో ఉండగా అక్కడ పనిచేస్తున్న బాబూరావు ఆమెతో మాటలు కలిపి,ఆమె ఒంటరితనాన్ని ఆసరాగా చేసుకొని ఆమె బలవంతంగా లొంగదీసుకునా్నడు. తదనంతరం జరంగుల పవన్ కళ్యాణ్ కూడ అదే విధంగా ఆమెను బలవంతంగా శారీరకంగా లొంగదీసుకున్నాడు. ఫిర్యాదు చేసిన భాధితురాలి తల్లి ప్రభుత్వాసుపత్రికి రాగా వారిని చూసి కళ్యాణ్ పరారయ్యాడు. సదరు యువతిని ఇంటికి తీసుకెళ్ళిన అనంతరం మరుసటి రోజు నున్న పోలీసులకు ఫిర్యాదు చేశారు. గతంలో మిస్సింగ్ కేసును నమోదు చేసిన పోలీసులు తదుపరి లైంగిక దాడి క్రింది సెక్షన్లను మార్చి నిందితులపై కోర్టులో దిశ ఏసిపి ఛార్జిషీటును దాఖలు చేశారు. ప్రాసిక్యూషన్ తరుపున 25 మంది సాక్షులను విచారించగా నేరం రుజువైంది.

# ఆలయ మరియు ఎండోమెంట్ భూముల పరిరక్షణకై విస్తృత చర్యలు

**ఇంద్రకీలాద్రి, ఏప్రియల్ 18, ప్రభాతవార్త :**ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానములో దేవాలయ మరియు ఎండోమెంట్ ఆస్తుల పరిరక్షణకై విస్తృత చర్యలు చేపట్టడానికి దేవదాయ ధర్మదాయ శాఖ కమీషనర్ మరియు సిబ్బందితో మంగళవారం ఉప ముఖ్యమంత్రి మరియు దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ సమీక్షా సమావేశము నిర్వహించడమైనది. 22ఎ1సి క్రింద దేవదాయ శాఖ ఆస్తి ఎంతవరకు ఉందనేది పరిశీలనలో చేసి ఆన్‌లైన్‌లో పొందు పరుస్తామన్నారు. అందుకోసం ఏర్పాట్లు కూడా చేశామన్నారు. అలాగే దేవదాయ శాఖ ఆస్తులు ఎక్కడ వున్నా ఆక్రమణకు గురవుతున్నాయి. అలాగే భక్తి రూపకంగా, సేవ దృక్పదంతో దాతలు యిచ్చే ఆస్తులు కూడా పంపకము జరుగకుండానే ఆలయాలకు దానమివ్వడం



జరుగుతోంది. కుటుంబంలో ఇతర సభ్యులు కోర్టులో దాఖలు చేయడం జరుగుతోంది. విజయనగరం జిల్లాలో అధికారులు తప్పుడు ఎన్‌వోసి'లు ఇచ్చినపుడు తప్పు చేసిన అధికారులను సస్పెండ్ చేసి భూమిని కాపాడటం జరిగింది. అలాగే ఎండోమెంట్ భూమిలో సాగు చేసుకుంటున్న సాగుదారులకు అన్యాయము చేయకుండా వాస్తవ పరిస్థితులకు అనుగుణముగా కౌలు ధర నిర్ణయించి, కౌలు దేవదాయ శాఖకు చెల్లించే ఏర్పాట్లు చేస్తామన్నారు. అలాగే కట్టడములు నిర్మించిన కొంతమందికి కోర్టు డిమాలిష్ ఆర్డర్ ఇచ్చినప్పటికి వారు, నన్ను సంప్రదించగా మానవతాదృక్పథంతో అక్కడి వాస్తవ పరిస్థితులకు అనుగుణముగా ధర నిర్ణయించడమైనది. అన్యాక్రాంతం కాకుండా ఏర్పాట్లు చేపట్టాం. రామచంద్రుని పాలన, గుప్తుల పాలన లాగా 4 సంవత్సరాల నుంచి ఏ మచ్చ లేకుండా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలనలో వానలు సకాలంలో పడి పంటలు సమృద్ధిగా, ప్రజలు సుఖ సంతోషాలతో జీవిస్తున్నారన్నారు. ఈ ప్రభుత్వ సంక్షేమ పాలన కలకాలం సాగాలని ఒక మహాయజ్ఞం చేయతలపెట్టాము. మే 12 నుండి 17 వరకు 8 ఆగమాలకు సంబంధించి ఆయా ఆగమ పండితుల సలహాలతోటి అందుకు సంబంధించిన 500 మంది ఋత్విక్కులతో ప్రత్యక్షంగా ఎండోమెంట్ డిపార్ట్‌మెంట్ తరపున నిర్వహించ తలపెట్టాము. ఈ యజ్ఞానికి ప్రతి కుటుంబము వారు రావాలి, ఆశీస్సులు పొందాలి అన్నారు. చండీ, రుద్ర రాజశ్యామల సుదర్శన సహిత శ్రీ లక్ష్మి మహాయగ్నం 2 ప్రధాన కుండాలు కాకుండా 108 కుండాలతో వైఖానసం, శైవం, పాంచరాత్రం, వైదిక సమాప్తం 4 బాగాలుగా విజయవాడ,ఇందిరాగాంధీ స్టేడియంలో నిర్వహిస్తామని, ప్రతిరోజు ఒక స్వామి వారికి కళ్యాణం మరియు సాంస్కృతిక కార్యక్రమాల్లో శ్రీ చాగంటి కోటేశ్వరరావు తదితర ప్రవచన కర్తలతో ప్రవచనాలు, శాస్త్రీయ నృత్యాలు వగైరాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ యాగానికి పీఠాధిపతులందరికి ఎండోమెంట్ వారి ఆహ్వాన పత్రికలు స్వయముగా పంపుతామని శ్రీ చినజియర్ స్వామి పీఠం, శృంగేరి పీఠం, పుష్పగిరి పీఠం, కంచికామకోటి పీఠం, శ్రీ సిద్ధజియర్ స్వామి తిరుమల పీఠం, కుర్తాళం సిద్దేశ్వర స్వామి పీఠం, శ్రీ స్వరూపనందేద్ర స్వామి వారి పీఠం, పండితారాధ్య పీఠం వీరశైవం పీఠాలన్నిటికి సాంప్రదాయబద్ధంగా ఆహ్వానాలు పంపుతామని, అలాగే ఆయా జిల్లాల కలెక్టర్లు, ఎండోమెంట్ అధికారులు ఈ సేవలో పాలుపంచుకోవలన్నారు.

**- నిత్యన్నదాన పథక విరాళం :**

శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానములో నిత్యము నిర్వహించే నిరతాన్నదాన పథకమునకు కర్నూలు జిల్లా ఆత్మకూరుకు చెందిన కె.నాగేశ్వరరావు, ఎస్.నాగమణి'లు రూ.1,25,116/-లు విరాళమును ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబుకు అందచేశారు. వారికి అమ్మవారి దర్శనానంతరం వేద పండితులు వేదాశీర్వచనం చేసి ప్రసాదము, శేష వస్త్రం అందచేశారు.

# కెఎల్ యూనివర్సిటీ కౌన్సిలింగ్ షెడ్యూల్ విడుదల

**రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి**

**తాడేపల్లి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త :**

కెఎల్ యూనివర్సిటీ విజయవాడ,హైదరాబాద్ క్యాంపస్‌ల్లో ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాన్ని ఈనెల 27నుంచి మే 5వ తేది వరకు నిర్వహించనున్న ఇంజనీరింగ్ కౌన్సిలింగ్ షెడ్యూల్‌ను రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ ఇంజనీరింగ్ కళాశాలగా ప్రారంభమై ఈరోజు డీమ్డ్ యూనివర్సిటి స్థాయికి చేరుకొని వేలాది విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్య,నైపుణ్యాలను అందించడం విశేషమన్నారు.సరళమైన,సృజనాత్మక విద్యావిధానం ద్వారా రాష్ట్రస్థాయిలోనే కాకుండా,జాతీయస్థాయిలో ప్రముఖ విద్యాసంస్థగా పేరు దక్కించుకుందని కొనియాడారు.రాష్ట్రంలో ఉన్నత విద్య,యువతకు ఉద్యోగాల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని స్పష్టంచేశారు.ఉన్నత విద్యకోసం మన రాష్ట్ర విద్యార్థులు ఇతర రాష్ట్రాలకు వెళ్ళాల్సిన అవసరం లేదని నాణ్యమైన విద్య ఇక్కడ అందుబాటులో ఉందని రామకృష్ణారెడ్డి అన్నారు.మెరిట్ విద్యార్థులను ప్రోత్సహించేలా కెఎల్ విద్యాసంస్థ రూపొందించిన స్కాలర్‌షిప్ ప్రణాళిక ఆమోదయోగ్యంగా ఉందని,ఈ విధానం ద్వారా అన్ని వర్గాల వారికి నాణ్యమైన విద్య అందుతుందని హర్షం వ్యక్తంచేశారు.అలాగే క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ ద్వారా అత్యధిక ప్యాకేజీలు పొందిన విద్యార్థులకు ఆయన అభినందనలు తెలియజేశారు.కార్యక్రమంలో యూనివర్సిటీ ఉప కులపతి డాక్టర్ సారధి వర్మ, అడ్మిషన్స్ డైరెక్టర్ డాక్టర్ జె.శ్రీనివాసరావు,ఎంహెచ్‌ఎస్ విభాగం డీన్ డాక్టర్ కిషోర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి ప్రసాదితాలు చెరువులు

**గుంటూరు కలెక్టరేట్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త :** ప్రకృతి ప్రసాదితమైన చెరువులను మరింత ప్రజోపయోగంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు శాసనమండలి సభ్యులు,వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,పార్టీ కేంద్ర కార్యాలయ పర్యవేక్షకులు లేళ్ళ అప్పిరెడ్డి వెల్లడించారు.అందులో భాగంగా ప్రస్తుతం గుంటూరు పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని చుట్టుగుంట చెరువును శరవేగంగా అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు.అలాగే జోసఫ్‌నగర్‌లో ఉన్న చెరువును కూడా సర్వే జరిపించి సరిహద్దులు గురించి అన్యాక్రాంత కాకుండా అభివృద్ధి చేస్తామని ఆయన ప్రకటించారు.చుట్టుగుంట చెరువు చుటూ జరుగుతున్న అభివృద్ధి పనులను స్థానిక ఎమ్మెల్యే మద్దాళి గిరి,ఎమెమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం,కార్పొరేటర్లు,కార్పొరేషన్ అధికారులు,స్థానిక పార్టీ నేతలతో కలసి ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి మంగళవారం పరిశీలించారు.అనంతరం 25వ డివిజన్ పరిధిలోని జోసఫ్ నగర్ శివారు ప్రాంతంలో గల చెరువును సందర్శించారు.ముందుగా అక్కడి చెరువును శుభ్రపరిచి స్థానికుల ఆకాంక్షలకు అనుగుణంగా దాన్ని ఎలా తీర్చిదిద్దవచ్చో పరిశీలన చేయాలని అధికారులను ఆదేశించారు.ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ ఏ ప్రాంతంలో ఉన్న సహజ వనరులైన అవి మనందరివి అన్న భావన స్థానికులందరిలో పెంపొందాలని కోరారు.కుల,మత,రాజకీయాలకు అతీతంగా వాటిని అభివృద్ధి చేసుకొని వినియోగించుకుందాం అనే తపన అందరిలో పెరగాలన్నారు.నూటికి నూరు శాతం గుంటూరును అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు సిద్ధంగా ఉన్న తమను ఆసరా చేసుకొని ప్రగతిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని లేళ్ళ పిలుపునిచ్చారు.సీఎం జగన్మోహనరెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధి,ప్రజారోగ్యంతోపాటు ప్రజలకు ఆహ్లాదం కలిగించే పార్కులు ఉద్యానవనాలు,చెరువుల అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి చెప్పారు.ఎమ్మెల్యే మద్దాళి గిరి మాట్లాడుతూ,తన నియోజక వర్గాన్ని ఆహ్లాదంతోకూడిన అభివృద్ధికి అసలు సిసలు అడ్రస్‌గా తీర్చిదిద్దేందుకు అవసరమైన ప్రతిపాదనలతో సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు.గుంటూరు నగరానికి ప్రవేశద్వారాల్లో ఒకటైన కీలక కూడలి చుట్టుగుంట జంక్షన్‌ను నగరానికే మకుతాయమానంగా మలిచి రాష్ట్రంలోనే ఓ రోల్ మోడల్‌గా ఉండేలా చూసుకుంటామని పేర్కొన్నారు.ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం మాట్లాడుతూ అభివృద్ధి విషయంలో ప్రభుత్వం ఎక్కడా రాజీపడడం లేదని తెలిపారు.దీన్ని దృష్టిలో ఉంచుకొని తమ తమ ప్రాంతాలను ఆహ్లాదకరంగా అభివృద్ధి చేసుకునేందుకు ప్రజలే స్వచ్ఛందంగా ముందుకు రావాలని సూచించారు.కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్,కార్పొరేటర్లు చంద్రగిరి కరుణకుమారి,అడకా పద్మావతి,అచ్చాల వెంకటరెడ్డి,షేక్ రోషన్,అందుగుల సంతోష్,బూసి రాజలత,దివ్యాంగుల కార్పొరేషన్ చైర్ పర్సన్,ముంతాజ్ పఠాన్,పార్టీనేతలు,స్థానిక పెద్దలు అంగడి శ్రీనివాసరావు,అడకా శ్రీనివాసరావు,కుమ్మర కోటేశ్వరరావు ,ప్రసాదబాబు,భవనం శ్రీనివాసరెడ్డి,దేవరశెట్టి రాంబాబు,లక్ష్మణ,కుమ్మర చంద్రశేఖర్,సురసాని వెంకటరెడ్డి,శింగు నరసింహారావు,టెంట్ హౌస్ కొండలు,రెబ్బా రోశయ్య, కిషోర్,అశోక్,సునీల్,కార్పొరేషన్ ఈఈ సుందరరామిరెడ్డి,డీఈఈ రమేష్,ఏఈ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# హరిజనవాడలో 'కిడ్నీ' బాధితులకు కృష్ణాజలాలు సరఫరా..

**సర్పంచ్ మోర్ల లక్ష్మీ సాంబశివరావు వెల్లడి**

**ఎ కొండూరు, ఏప్రియల్ 18, ప్రభాతవార్త :**

ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం చీమలపాడు హరిజనవాడలో తిరువూరు ఎమ్మెల్యే కె.రక్షణనిధి ఆదేశాల మేరకు ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, గ్రామ పంచాయతీ సర్పంచ్ మోర్ల లక్ష్మీ సాంబశివరావులు కిడ్నీ వ్యాధిగ్రస్తులకోసం కృష్ణావాటర్ సరఫరా కోసం మంగళవారం 2వేల లీటర్ల సింటెక్ ట్యాంక్‌ను ఏర్పాటు చేశారు. మైలవరం నియోజకవర్గం రెడ్డిగూడెం మండలం కుదప కృష్ణా జలాల సరఫరా సంప్‌వెల్ నుండి ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు ట్రాక్టర్ ట్యాంకర్ల ద్వారా కృష్ణా వాటర్ సింటెక్ ట్యాంకులకు ఇప్పటికే మండలంలోని కిడ్నీ ప్రభావిత గిరిజన తండా గ్రామాలకు సరఫరా చేస్తున్నారు. ఎమ్మెల్యే రక్షణనిధి ప్రత్యేక శ్రద్ధతో సర్పంచ్ మోర్ల లక్ష్మీ సాంబశివరావులు హరిజనవాడలో కిడ్నీ వ్యాధిగ్రస్తులు ఉండడం వల్ల వారిని కృష్ణా శుద్ధి జలాలు అందించాలనే ఉద్దేశ్యంతో ఈ సింటెక్ ట్యాంక్‌ను ఏర్పాటు చేసి కిడ్నీ బాధితులకు ఈ కృష్ణా వాటర్ పంపిణీ చేస్తున్నట్లు సర్పంచ్ మోర్ల లక్ష్మీ సాంబశివరావు ప్రభాత'వార్త)కు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో చీమలపాడు వైసిపి అధ్యక్షుడు బెజవాడ నాగకృష్ణ (బాబు) వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉండవల్లి కొండ అక్రమ తవ్వకాలపై మంగళగిరి టిడిపి నాయకుల ఆందోళన

**మంగళగిరి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఇంటికి కూతవేటు దూరంలోనే యధేచ్ఛగా మైనింగ్ అక్రమాలకు పాల్పడటంపై మంగళగిరి టిడిపి నాయకులు ఉండవల్లి క్వారీని ముట్టడించారు.తాడేపల్లి మండలం,ఉండవల్లి గ్రామంలోని ఎస్సీకాలనీ సమీపంలోనే కొండ అక్రమ తవ్వకాలపై మంగళగిరి నియోజకవర్గ టిడిపి ఆధ్వర్యంలో మంగళవారం పెద్ద ఎత్తున కొండ వద్ద భైఠాయించి ఆందోళన చేపట్టారు.మట్టిమాఫియా

**-తాడేపల్లి ప్యాలెస్‌కు కూతవేటు దూరంలో ఉండవల్లి మరో రుషికొండలా మార్చడంపై ఆందోళన**

**-టిడిపి నేతలను అరెస్టు చేసి దుగ్గిరాల,పెద్దకాకాని స్టేషన్లకు తరలించిన పోలీసులు**

**-క్వారీకి సంబంధించిన ఆధారాలు తమ వద్దలేవని ఆర్ఐ బదులివ్వడం గమనార్హం**

**-క్వారీ మైనింగ్‌పై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేసిన టిడిపి నాయకులు**

ఆర్కే వెంటనే రాజీనామా చేయాలంటూ నినాదాలు చేశారు.ఉండవల్లి క్వారీ వద్ద మండుటెండను సైతం లెక్కచేయకుండా టిడిపి నేతలు ఆందోళనకు దిగారు.అనంతరం టేపుతో అక్రమ తవ్వకాలను కొలిచారు.రెవెన్యూ అధికారులు కొండవద్దకు వచ్చి క్వారీకి సంబంధించిన అనుమతులు ఉంటే చూపించండి లేకుంటే జేసిబీలు,లారీలను జప్తుచేసి కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.అయినప్పటికీ అధికారులు రాకపోవడంతో అక్కడే టెంట్ వేసుకొని ఆందోళనను ఉధృతం చేశారు.దీనితో అక్కడకు చేరుకున్న రెవెన్యూ అధికారి ఆర్ఐని క్వారీ కి సంబంధించిన ఆధారాలు లేవని ఆ వివరాలు మున్సిపల్ అధికారుల దగ్గర ఉంటాయని బదులివ్వడంతో అక్కడ ఉన్నవారందరూ ఒక్కసారిగా అవాక్కయ్యారు.రెవెన్యూ అధికారుల వద్దకూడా క్వారీకి సంబంధించిన ఆధారాలు లేవని బదులివ్వడం,మండల రెవెన్యూ అధిపతి ఎమ్మార్వో క్వారీ వద్దకు రాకుండా మొఖం చాటేయడం పట్ల టిడిపి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.అనంతరం క్వారీ వద్దకు పెద్దఎత్తున టిడిపి కార్యకర్తలు చేరుకోవడంతో అక్కడ ఉద్రిక్తత నెలకొంది.పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు ఆందోళన కారులను బలవంతంగా అరెస్టుచేసి రెండు వాహనాల్లో పెదకాకాని,దుగ్గిరాల పోలీస్టేషన్లకు తరలించారు.మహిళలను సైతం బలవంతంగా వాహనంల్లోకి ఎక్కించి స్టేషన్‌కు తరలించారు.మధ్యాహ్నం తర్వాత అందర్ని విడుదల చేశారు.నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య,గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరవు,రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవిలు మాట్లాడుతూ తాడేపల్లి తహసీల్దార్ గ్రావెల్ దోపిడిపై సమాధానం చెప్పకపోతే రేపు అనగా బుధవారం తాడేపల్లి తహసీల్దార్ కార్యాలయం ముట్టడిస్తామన్నారు.తర్వాత కూడా అధికారులు స్పందించకపోతే మరో 3రోజుల్లో ఉమ్మడి గుంటూరు జిల్లా టిడిపిఆధ్వర్యంలో కలెక్టర కార్యాలయం ముట్టడిస్తామని తెలిపారు.స్థానిక ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి , తన అనుచరులు కొండను రెండేళ్ళనుండి అక్రమంగా తవ్వి



మట్టి,గ్రావెల్‌ను పెద్దపెద్ద లారీలతో తరలించి కోట్లాది రూపాయలను అక్రమంగా ఆర్జిస్తున్నారని మండిపడ్డారు.సీఎం ఇంటికి కూతవేటు దూరంలో పెద్దఎత్తన మైనింగ్ జరుగుతున్న అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయం అన్నారు.ఒక్కొక్క లారీలో 30నుంచి 40టన్నుల వరకు మట్టిని తరలించి రూ.15వేలకు అమ్ముటున్నట్లు చెప్పారు.ప్రభుత్వానికి సెస్ కట్టకుండా ప్రతిరోజు వందలాది లారీల ద్వారా మట్టిని తరలంచి అక్రమ సంపాదనకు పాల్పడుతున్నటుల ఆరోపించారు.కొండ వద్ద 1000మీటర్లు పైగా ఇస్టానుసారంగా తవ్వేయడంతో పెద్దపెద్ద గొయ్యిలు చెపల చెరువులను తలపిస్తున్నాయన్నారు.ఈ గోయ్యిలో నీరు చేరడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు.ప్రతిరోజు వందలాది లారీలు తిరగడంతో గ్రామస్థులు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నట్లు తెలిపారు.ప్రజల పక్షాన ఉంటూ క్వారీ నిలుపుదల చేసి వారిని అరెస్టు చేసే వరకు పోరాటాన్ని ఉధృతం చేస్తామని పేర్కొన్నారు.ఈ ఆందోళన కార్యక్రమంలో పెద్దఎత్తున టిడిపి నాయకులు,కార్యకర్తలు,పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.


**FORM NO.14**
**{See Regulation 33(2)}**

**OFFICE OF THE RECOVERY OFFICER**
**DEBTS RECOVERY TRIBUNAL**
**(Department of Financial Services, Ministry of Finance, Government of India)**
**Ground & 1st Floor, 31-31-21, Sri Narayana Bhawan, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.**

**DEMAND NOTICE**

(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961)

**RC/125/2019** **15-03-2023**

**Canara Bank, Governorpet Branch, Krishna District**
**Versus**
**Sri Garikapati Sriramulu & Others**

**To**
**(CD-1) Sri Garikapati Sriramulu, S/o Hanumantha Rao,** D.No.1/112, Bogireddipalli Village and Post, Machilipatnam Mandal, Krishna Dist.
**(CD-2) V.V.N.K.Viswanath,** Flat No.101, Anu Heights, 2nd Lane, Sri Nagar, Satyanarayanapuram, Vijayawada, Krishna District.
**(CD-3) Dr. Kancharalapalli Parthasaradhy, S/o Pitchaiah,** Flat No.124, L.V.G. Gardens, Tadigadapa, Krishna District.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, Debts Recovery Tribunal Vishakhapatnam in **OA/211/2017** an amount of **Rs.99,97,914/-** (Rupees Ninety Nine Lakhs Ninety Seven Thousand Nine Hundred Fourteen Only) along with pendentellite and future interest @ 10.75% p.a. with monthly rests from 24/02/2017 till realization and costs has become due against you (Jointly and severally/ Fully/Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on **20/04/2023 at 10:30 a.m.** for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay,
(a) such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings;
(b) all costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount.

**Given under my hand and the seal of the Tribunal, on this date: 15/03/2023**
**(B.N.S.V.S.K. Bangarraju) Recovery Officer**

# సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేర్చాం

**- ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య**

**పొన్నూరు, ఏప్రిల్ 18,ప్రభాతవార్త:** సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఇంటికి చేర్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వానిదని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. పట్టణంలోని ఏడవ వార్డు, డీవీసి కాలనీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య ప్రతి ఇంటికి తిరిగి ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ధి గురించి వివరించారు. ఈ సందర్భంగా పలువురు టిడ్కో ఇళ్ళను ఎప్పుడిస్తారని ప్రశ్నించారు. అందుకు ఎమ్మెల్యే కిలారి త్వరలో ఇచ్చేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. అదే విధంగా తాము ఎన్నో ఏళ్ళ నుంచి కాలనీలో ఉంటున్నామని, అయితే తమకు సంబంధించిన స్థలాలు రిజిస్ట్రేషన్ కాలేదని అడిగారు.



అందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించి, ఉన్నతాధికారులకు సమస్యను నివేదించి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కాలనీలో విద్యుత్ దీపాలు వెలగడం లేదని ఎమ్మెల్యే కిలారి దృష్టికి తేగా తక్షణమే మునిసిపల్ అధికారులను పిలిచి విద్యుత్ లైట్లు వెలిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం పనిచేస్తున్న ప్రభుత్వం తమేదనన్నారు. అర్హులుంటే వారి దరఖాస్తులను పరిశీలించి వారికి కూడా అందజేస్తున్నామన్నారు. జగన్మోహనరెడ్డికి వస్తున్న పేరును ఓర్వలేని ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. టిడిపి నాయకులు సోమవారం మునిసిపాలిటీలో ఓ డ్రామా క్రియేట్ చేశారు. ఏమని పెన్షన్లు తీసేస్తున్నారని, మీ ప్రభుత్వంలో ఎన్ని పెన్షన్లు, ఈ ప్రభుత్వం వచ్చాక ఎన్ని పెన్షన్లు వచ్చాయన్న విషయాన్ని తెలుసుకోకుండా పెన్షన్లు తీసేస్తున్నారని ప్రజల్లోకి తప్పుడు సమాచారాన్ని తీసుకెళ్ళారన్నారు. ఈ ప్రభుత్వం వచ్చాక నియోజకవర్గంలో 13,580పెన్షన్లు కొత్తగా ఇవ్వడం జరిగిందని చెప్పారు. టిడిపి ప్రభుత్వ హయాంలో సంక్షేమ పథకాలను జన్మభూమి కమిటీ పేరుతో కొద్దిమందికే పరిమితం చేశారన్నారు. ప్రజలు మర్చిపోతున్నారనే ఉద్దేశంతో ప్రజల్లో ఏదో చేస్తున్నామనే భ్రమ కల్పించేందుకు టిడిపి నాయకులు ఆపసోపాలు పడుతున్నారన్నారు. ఇచ్చిన హామీలు 98శాతం నెరవేర్చి ఇంటింటికి తిరుగుతున్నాం. 2014-2019వరకు మీరు చేసిన సంక్షేమంపై ప్రజల ముందుకు వెళ్ళి అడగే దమ్ము, ధైర్యం మీకుందా..? అని ప్రశ్నించారు. ప్రజలను ఓటు అడిగే నైతిక హక్కు టిడిపికి లేదన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, వార్డు ఇన్‌చార్జి ఆరేటి మధుసూధనరావు, అమిరినేని సాంబశివరావు, గోపిశెట్టి అశోక్, ఆకుల రామమోహన్, దొప్పలపూడి వాసు, గోపిశెట్టి వాసు, అంబటి వెంకటేశ్వరరావు, దేవరకొండ గోపి, తదితరులు పాల్గొన్నారు.

**భారీ బందోబస్తు:** గతంలో ఎన్నడూ లేని విధంగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పెద్ద ఎత్తున బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇంత వరకు పట్టణంలో నిర్వహించినటువంటి గడప గడపకు కార్యక్రమానికి పట్టణ, రూరల్ పోలీసులే బందోబస్తు నిర్వహించేవారు. అయితే మంగళవారం జరిగిన గడప గడపకు కార్యక్రమానికి పట్టణ,రూరల్ పోలీసులతో పాటు చేబ్రోలు తదితర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున పోలీసులను మోహరింపచేశారు.

# ఆంజనేయ కాలనీలో జగన్ మా భవిష్యత్తు కార్యక్రమం

**తాడేపల్లి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త :** మంగళగిరి-తాడేపల్లి నగర పాలక సంస్థ పరిధిలోని 8వ వార్డు 5వ సచివాలయం ఆంజనేయ కాలనీ పరిధిలో జగనన్న మా భవిష్యత్తు కార్యక్రమాన్ని ఆప్కో ఛైర్మన్ గంజి చిరంజీవి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆప్కో ఛైర్మన్ గంజి చిరంజీవి 8వ వార్డు 5వ సచివాలయం పరిధి ఆంజనేయ కాలనీలో ఇంటింటికి తిరుగుతూ జగనన్న పాలనలో జరిగిన అభివృద్ధి సంక్షేమాని వివరిస్తూ ప్రజల అభిప్రాయాలను సేకరించారు. నా నమ్మకం నువ్వే జగన్ పోస్టర్ని ఇంటిగోడకి, సెల్ ఫోన్‌కు యజమాని అనుమతితో అతికించి 82960 82960కి మిస్డ్ కాల్ ఇచ్చి జగనన్నకు మద్దతు తెలియజేస్తున్నారు.కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు జంజనం వీరాస్వామి,వార్డు కన్వీనర్ ఉప్పు మహేష్,చింతక్రింది గంగాధర్,మునగాల గోవర్ధన్,వంగర బుల్లబ్బాయి,అందే కోటేశ్వరరావు,తిరువీధుల కోటేశ్వరరావు,సుబ్బరాయుడు,ఉదయగిరి,తేజ, చింతక్రింది సాయి.సంగాబత్తుని సాయికుమార్,వైసీపీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.



# ఎస్ఆర్ఎం స్పోర్ట్స్ ఫెస్ట్ క్రికెట్ విజేత ఆర్‌విఆర్

**-3రోజుల పోటీలకు హాజరైన 700మంది క్రీడాకారులు**

**మంగళగిరి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త :** ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో ఈనెల 15న ప్రారంభమైన జాతీయస్థాయి ఉద్గమ్ స్పోర్ట్స్ ఫెస్ట్ (క్రీడా సంబరాలు) ఘనంగా ముగిశాయి.ఏపి తెలంగాణా రాష్ట్రాలకు చెందిన 14యూనివర్సిటీలు,ఇంజనీరింగ్ కాలేజీల నుండి సుమారు 700మంది క్రీడాకారులు పోటీలకు హాజరయ్యారు.విజేతలకు ప్రశంసా పత్రాలతో పాటు షీల్డులను ప్రదానం చేశారు.యూనివర్సిటీ వైస్ చానస్లర్ ఆచార్య మనోజ్ కె అరోరా,ప్రొ వైస్ చాన్సలర్ డి.నారాయణరావు, రిజిస్ట్రార్ డాక్టర్ ప్రేమ్‌కుమార్, స్పోర్ట్స్ డైరెక్టర్ డాక్టర్ విజయకుమార్‌లు విజేతలకు షీల్డులను ప్రధానం చేశారు.



**--విజేతల వివరాలు**

ఏపి ఎస్ఆర్ఎం నిర్వహించిన ఉద్గమ్ క్రీడా సంబరాల్లో ఎస్ఆర్ఎంతో పాటు కెఎల్‌యు,విజ్ఞాన్,పిబి సిద్దార్థ,వివిఐటి,విట్ ఏపి,ఆర్వీఆర్జేసి,గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాలతో పాటు తెలంగాణకు చెందిన పలు కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.పురుషుల క్రికెట్ పోటీల్లో ఆర్వీఆర్జేసి,ఏపి ఎస్ఆర్ఎంలు ప్రథమ,ద్వితీయ స్థానాలను కైవశం చేసుకున్నాయి.పురుషుల ఫుట్‌బాల్ పోటీల్లో కేఎల్‌యు,ఎస్ఆర్ఎం యూనివర్సిటీల జట్లు విజేతలు కాగా,వాలీబాల్ పోటీల్లో ఎంఐసి ఇంజనీరింగ్ కాలేజీ,ఎస్ఆర్ఎంలు మొదటి రెండు స్థానాలను కైవశం చేసుకున్నాయి.అదేవిధంగా మహిళల వాలీబాల్ పోటీల్లో ఎస్ఆర్ఎం ఈసి విన్నర్స్ కాగా,ఎస్ఆర్ఎం జట్టు రన్నర్స్‌గా నిలిచింది.అథ్లెటిక్స్ పోటీల్లో ఏపి ఎస్ఆర్ఎం,కేఎల్‌యు లు అన్నింటా పోటీ పడ్డాయి.పురుషుల ఫుట్‌బాల పోటీల్లో కేఎల్‌యు విద్యార్థులు అధ్భుతమైన క్రీడా ప్రతిభను చూపారు.విజేతలకు యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య మనోజ్ కుమార్ బహుమతులను అందజేశారు.కార్యక్రమంలో డిన్ డాక్టర్ విష్ణుఫథ్,కమ్యూనికేషన్స్ డైరెక్టర్ పంకజ్ బల్వేరియా తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింల అభివృద్ధి కోసం పాటుపడుతున్న వ్యక్తి ఖలీల్

**తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి వంగా సాంబిరెడ్డి**

**కొల్లిపర,ఏప్రిల్ 18 ప్రభాతవార్త:**

నిరుపేదల ముస్లింల అభివృద్ధి కోసం పాటుపడుతున్న వ్యక్తి ఖలీల్ తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి వంగా సాంబిరెడ్డి పేర్కొన్నారు.మంగళవారం మండల కేంద్రం కొల్లిపరలో డాక్టర్ జాపర్ భాషా ముస్లిం మైనారిటీ వెల్ఫేర్ అసోషియేషన్ ఆద్వర్యంలో రంజాన్ సందర్భంగా వంద మంది నిరుపేద మహిళలకు టీడీపీ మండల అధ్యక్షుడు భీమవరపు చిన కోటిరెడ్డి,కాకతీయ బ్యాంకు ఛైర్మన్ కాంతారావు, ముస్లిం నాయకులతో కలసి ఆయన దుస్తులు పంపిణీ చేసారు.ఈ సందర్భంగా సాంబిరెడ్డి మాట్లాడుతూ ఖలీల్ లాంటి మంచి మనసున్న వ్యక్తులను ఆదర్శంగా తీసుకుని మరి కొందరు ముందుకు వచ్చి నిరుపేదలను ఆదుకోవాలన్నారు.ముస్లిం నాయకుడు రఫీ మాట్లాడుతూ ఖలీల్ చేసిన సహాయాన్ని ముస్లిం సోదరులు గుర్తుంచుకోవాలన్నారు.ఖలీల్ మాట్లాడుతూ ప్రతి ఏడాది నిరుపేద ముస్లింలకు సహాయం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నానన్నారు.కార్యక్రమంలో ముస్లిం పెద్దలు షేక్ ఇర్ఫాన్,షేక్ రహంతుల్లా,షేక్ హేతాన్,వల్లభాపురం బసవయ్య తదితరులు పాల్గొన్నారు.



# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

# మత సామరస్యానికి ప్రతీక రంజాన్

**పిట్టలవానిపాలెం.ఏప్రియల్18,ప్రభాతవార్త :** మత సామరస్యానికి ప్రతీక రంజాన్ మాసం అని మాజి డిప్యూటీ స్పీకర్ కో నా రఘుపతి తెలిపారు. మండల పరిదిలోని చందోలు గ్రామంలో మంగళవారం ఇఫ్తార్ విందు వేడుకల్లో శాసన సభ్యులు కోనా రఘుపతి పాల్గొన్నారు.తొలుత చందోలు పెద్ద మసీదులో ప్రత్యేక ప్రార్ధనలు చేసి అక్కడి నుంచి పురవీదుల్లోని మసీదులన్నిటిలో ప్రార్ధనలు నిర్వహించి ముస్లీం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లీంలో ఎంతో పవిత్రంగా భావించే రంజాన్ మాసంలో ప్రతి ఒక్కరూ ఉపవాసం ఉండటం ఎంతో విశిషటతను తెలియజేస్తుందన్నారు. అందరూ ఒక్కటే అనే నినాధంతో ముస్లీం సోదరులు కలిసి ఉండటం ఐక్యతకు నిదర్శనమన్నారు. మైనార్టీల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి మైనార్టీలను ఆర్ధికంగా రాజకీయంగా ఉన్నత స్థానాల్లో ఉంచుతుందన్నారు. చందోలు గ్రామంలో 3ఫెస్ విద్యుత్ సౌకర్యం త్వరలోనే ప్రారంబమవుతుందన్నారు. చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా మైనార్టీలకు ఎంపిపి ఇచ్చిన ఘనత వైసిపికే దక్కుతుందన్నారు. అభివృద్ధి ఎక్కడ అనే వారికి చందోలు గ్రామం ఉదాహారణ అని అన్నారు. రాష్ట్ర ప్రజలు సుఖంగా ఉండాలనే లక్ష్యంతో ప్రజల కష్టాలను నేరుగా తెలుసుకోవాలని ప్రభుత్వం జగనన్న గడప గడపకు కార్యక్రమాని నిర్వహిస్తుందన్నారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలు పారదర్శకంగా లబ్ధిదారులకు అందించిన ఘనత వైసిపి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అనంతరం ఇఫ్తార్ విందులో పాల్గొని స్వయంగా ముస్లీం సోదరులకు ఇఫ్తార్ విందు అందించారు. ఈకార్యక్రమంలో ఎంపిపి బాజీ,రహదారుల డైరెక్టర్ హుస్సేన్,నాయకులు నారపరెడ్డి,శివారెడ్డి,కృపానందం,తిరుమలరెడ్డి,సుబ్బారావు,దేవేంద్రరాజు,రామరాజు,కోటిరెడ్డి,లీలాశ్రీనివాస రెడ్డి,నాయకులు,కార్యకర్తలు,ముస్లీం సోదరులు,తదితరులు పాల్గోన్నారు.



# జిల్లా క్వాలిటీ కంట్రోల్ ఏఈగా దిలీప్

**కర్లపాలెం,ఏప్రియల్18,ప్రభాతవార్త :**

కర్లపాలెం మండలం తాగునీటి సరఫరా అధికారిగా విదులు నిర్వహిస్తున్న దిలీప్ మంగళవారం బాపట్ల జిల్లా ఏఈగా బదిలీ అయ్యారు.ఈ సందర్భంగా మాజి డిపూ ్యటీ స్పీకర్ కోనా రఘుపతిని ఆయన స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ ్ఛం అందించారు.అనంతరం దిలీప్ జిల్లా కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు.ఇప్పటి వరకు కర్లపాలెం ఆర్‌డబూ ్ల్య ఎస్‌ఏ గా పనిచేసి పదోన్నతి పై వెల్లడం పట్ల కర్లపాలెం మండల అధికారులు హార్షం వ్యక్తం చేస్తున్నారు.



# సిపిఎస్ రద్దుచేసి ఒపిఎస్ పెన్షన్ అమలు చేయాలి

**బాపట్లరూరల్,.ఏప్రియల్18,ప్రభాతవార్త :**

సిపిఎస్ రద్దుచేసి ఒపిఎస్ పెన్షన్ అమలు చేసి ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నిలుపుకోవాలని ఎపిజెఎసి జిల్లా ఛైర్మన్ సిహెచ్ సురేష్ బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఎపిజెఎసి అమరావతి అధ్వర్యంలో సిపిఎస్ రద్దు కోరుతూ స్ధానిక కలెక్టర్ కార్యాలయం వద్ద మంగళవారం ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వారంలో సిపిఎస్ రద్దు హామీని నిలబెట్టుకోవాలన్నారు. స్టేట్ కోశాధికారి గుర్రం మురళీమోహన్ మాట్లాడుతూ సిపిఎస్,జిపిఎస్, ఒపిఎస్ మద్య తేడాలను ,రిటైర్ట్ అయిన సిపిఎస్ ఉద్యోగులకు సామాజిక పెన్షన్ కూడా రావడంలేదన్నారు. జిపిఎస్ అంటే గ్యారంటి పెన్షన్ కాదు అని గారడీ పెన్షన్ స్కీమె అని వివరించారు.జిల్లా కో ఛైర్మన్ వై.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం వచ్చిన వెంటనే రద్దు చేస్తామని నమి ్మంచారు నేడు కాలం వెల్లబుచ్చుతున్నారన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కో ఛైర్మన్ వై.ఎస్‌రావు,జిల్లా కాంట్రాక్ట్ ఉద్యోగుల అధ్యక్షులు పి.నరసారెడ్డి, వైఆర్ఎ జిల్లా ప్రసిడెంట్ శ్రీనివాసరావు,రామారావు,ఎఐటియూసి,సిఐటియూఇ జిల్లా అధ్యక్షులు,సెక్రటరీలు,పంచాయితీరాజ్ జిల్లా వైస్ ప్రసిడెంట్ హానుమంతరావు,తదితర శాఖల ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



# పట్టణ టిడిపి ముస్లీం మైనార్టీ అధ్యక్షులు షేక్ అబ్రార్ మృతి

**-మైనార్టీ పట్టణ అధ్యక్షులు అబ్రార్ మృతి పార్టీకి తీరని లోటు**

**బాపట్ల.ఏప్రియల్18,ప్రభాతవార్త :**

బాపట్ల పట్టణ తెలుగుదేశం పార్టీ ముస్లీం మైనార్టీ అధ్యక్షులు షేక్ అబ్రార్ మృతి పార్టీకి తీరని లోటని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్రవర్మ అన్నారు.పట్టణ మైనార్టీ అధ్యక్షులు షేక్ అబ్రార్(48) మంగళవారం మధ్యాహ్నం గుండెపోటుతో అకస్మిక మరణం పొందారు. ఈసందర్భంగా ఆయన మరణ వార్త తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులు,అభిమానులు,కార్యకర్తలు, ప్రముఖులు ఆయన మృత దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి ఆయన కుటుంబ సభ్యులకు తమ ప్రగాడ సానుభూతిని తెలియజేసారు. ఈసందర్భంగా వేగేశన నరే ంద్రవర్మ మాట్లాడుతూ పార్టీలో ఎంతో చురుకుగా పాల్గొని పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ అందరి మన్నలను పొందిన వ్యక్తి అబ్రార్ అని అన్నారు. ఆయన అకాల మరణం పార్టీకి తీరని లోటన్నారు.గత తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న సమయంలో మైనార్టీ సంక్షేమం కోసం పేద ముస్లీంల అభ్యున్నతికి ఎంతగానో పాటు పడ్డారన్నారు.ప్రస్తుతం టిడిపిలో మైనార్టీ నాయకుడిగా క్రీయాశీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. అబ్రార్ మృత దేహానికి నివాళులు అర్పించిన వారిలో మాజి శాసనమండలి సభ్యులు అన్నం సతీష్ ప్రభాకర్,మాజి ఎంపిపి మానం విజేత,మాజి కౌన్సిలర పెర్లీ సునీల్‌కుమార్,తదితరులు నివాళులు అర్పించారు.

# ముస్లీం సోదరులకు అండగా నిలుస్తా

**బాపట్ల.ఏప్రియల్18,ప్రభాతవార్త :**

లేనివారికి సహాయం చేదయం,శాంతి సౌభ్రాతత్వమే రంజాన్ పండుగ ముఖ్య ఉద్ధేశ్యమని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్రవర్మ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో నియోజకవర్గంలో ఉన్న మసీదులలో ఉండే ఇమామ్‌లు,మౌజంలకు మంగళవారం రంజాన్ తోఫాను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్య అతిధిగా పాల్గోన్న వేగేశన ఫౌండేషన్ ఛైర్మన్,నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ వేగేశన నరేం ద్రవర్మ మాట్లాడుతూ తొలుత ముస్లీం సోదరులందరికి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.వేగేశన ఫౌండేషన్ ద్వారా గత పదేళ్లుగా రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందులు,ఇమామ్‌లు,మౌజంలకు రంజాన్‌తోఫాలు అందించటంతో పాటు మసీదుల అభివృద్ధికి ఆర్ధిక సహాయం చేస్తున్నామన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం పాలనలో ముస్లీంల సంక్షేమానికి పెద్దపీత వేస్తూ రంజాన్ తోఫాలు అందించటడంతో పాటు పెద ముస్లీం మహిళల పెళ్ళికి ఆర్ధిక సహాయం చేయడం జరుగుతుందన్నారు. కాని వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అ పధకాలను నిలుపుదల చేశారన్నారు. రోబోయే ఎన్నికల్లో బాపట్ల ఎమ్మెల్యే గా పోటీ చేస్తున్న నన్ను గెలిపిస్తే ముస్లీంల అభివృద్దికి కృషి చేస్తానని నరేంద్రవర్మ తెలిపారు.ఈ సమావేశంలో పార్టీ నాయకులు ముస్లీం మత పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.



# గ్రంథాలయాల అభివృద్ధిలో సిబ్బందే కీలకం

**- రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ మందపాటి శేషగిరిరావు**

**పొన్నూరు, ఏప్రిల్ 18,ప్రభాతవార్త:** గ్రంథాయాలు, డిజిటల్ గ్రంథాలయాల అభివృద్ధిలో సిబ్బందిదే కీలక పాత్ర అని రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ మందపాటి శేషగిరిరావు అన్నారు. మంగళగిరిలోని రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ కార్యాలయంలో మంగళవారం జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని అన్ని జిల్లా గ్రంథాలయాల నుంచి వచ్చే ప్రపోజల్స్‌ను రాష్ట్ర కార్యాలయంలోని సిబ ్బంది ఎప్పటికప్పుడు పరిశీలించి వాటిని వీలైనంత త్వరగా పరిష్కరించే విధంగా చూడాలన్నారు. రాష్ట్ర కార్యాలయంలోని సిబ్బంది చురుగ్గా, చిత్తశుద్ధితో పనిచేస్తే గ్రంథాలయాల అభివృద్ధిలో వినూత్నమైన మార్పులు తీసుకురావచ్చున్నారు. జిల్లాలో జరుగుతున్న గ్రంథాలయ భవనాలు. డిజిటల్ గ్రంథాలయాలు, పుస్తకాలు కొనుగోలు, సిబ్బందికి జీతాలు ఇలా అనేక ఫైల్స్ జిల్లాల నుంచి ప్రధాన కార్యాలయానికి వచ్చినప్పుడు ప్రధాన కార్యాలయంలోని సిబ్బంది, అధికారులు వాటిని సక్రమంగా పరిష్కరిస్తే సమస్యలు పరిష్కారం కావడంతోపాటు పేరు కూడా వస్తుందన్నారు. గతంలో ఎన్నడూలేని విధంగా గ్రంథాలయాల అభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నిధులు కేటాయించి సహకరిస్తున్నారన్నారు. మంచి ముఖ్యమంత్రి నేతృత్వంలో మనం కూడా సక్రమంగా పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చే విధంగా చూడాలన్నారు. గ్రంథాలయ పరిషత్‌లో ఎలాంటి అక్రమాలకు, అవినీతికి తావులేకుండా పనిచేయాలన్నారు. రికార్డులన్నీ పక్కాగా ఉండే విధంగా సిబ్బంది వ్యవహరించాలన్నారు. వివిధ జిల్లాల్లో జరుగుతున్న గ్రంథాలయాల అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు.



# మసీదులకు సంగం ఉత్పత్తులు పంపిణీ

**పొన్నూరు, ఏప్రిల్ 18,ప్రభాతవార్త:** పట్టణంలోని 17 మసీదులకు రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఉపవాసదీక్షలు ఆచరించే ముస్లీం సోదరుల కోసం సంగం ఉత్పత్తులైన 2500స్వీట్లు, 2500లస్సీ ప్యాకెట్లను అందజేశారు. సంగం డెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతూ అందజేయమని నాయకులకు సూచించారు. దీంతో నాయకులు వాటిని ఆయా మసీదులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పఠాన్ అహ్మద్‌ఖాన్, పఠాన్ ఫిరోజ్‌ఖాన్, షేక్ బాజిసాహెబ్, రఫీ, నూర్‌ఖాన్, జామపండు, ఆయా మసీదుల పెద్దలు పాల్గొన్నారు.



# ప్రమాదాల పట్ల జాగ్రత్తగా ఉండాలి

**- అగ్నిమాపకశాఖాధికారి కొండపల్లి ప్రసాదరావు**

**పొన్నూరు, ఏప్రిల్ 18,ప్రభాత వార్త:** ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అగ్నిమాపకశాఖాధికారి కొండపల్లి ప్రసాదరావు అన్నారు. అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా పెట్రోల్ బంకుల వద్ద సిబ్బందికి, వినియోగదారులకు అవగాహన కల్పించారు. వేసవి కాలంలో పెట్రోలు బంకుల వద్ద ప్రమాదాలు జరుగకుండా ఉండేందుకు సిబ్బంది, వినియోగదారులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పెట్రోలు పోయించుకొనేప్పుడు సెల్‌పోన్‌లో మాట్లాడడం, చుట్ట, బీడీ, సిగరెట్ వంటివి పెట్రోలు బంకుల వాద్ద ఉపయోగించరాదన్నారు. ప్రమాదాలు జరిగిన వెంటనే నివారణకు సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వడంతోపాటు ప్రమాదాన్ని నివారించే చర్యలు చేపట్టాలన్నారు. ప్రయోగాత్మకంగా మంటలను అదుపు చేసే విషయాన్ని వివరించారు. ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలకు సంబంధించిన గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, వినియోగదారులు పాల్గొన్నారు.



# తొలగించిన పెన్షన్లు పునరుద్ధరించాలి

**-7,880పెన్షన్లు తొలగింపు-సమాధానం చెప్పలేక పారిపోయిన మునిసిపల్ అధికారులు**

**పొన్నూరు, ఏప్రిల్ 18,ప్రభాతవార్త:** వాస్తవ అంకెల గారడీ మాటున, అవాస్తవాలను ప్రచారం చేయడం వైసిపీ నాయకులు వెన్నతో పెట్టిన విద్యగా మారిందని టిడిపి నాయకులు అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. 2019నాటి లెక్కల ప్రకారం 30022 పెన్షన్లు ఉన్నాయని, 2019నుంచి ఈ నెల వరకు కొత్తగా 13,580పెన్షన్లు ఇచ్చినట్లు వైకాపా నాయకులు ప్రచారం చేసుకొంటున్నారన్నారు. ఈ రెండు పెన్షన్లు కలిపితే 43,602పెన్షన్లు నియోజకవర్గంలో వివిధ రకాల పెన్షన్లు ఉన్నాయి. వైకాపా ప్రభుత్వమే 2023మార్చి నాటికి ఇస్తున్న సామాజిక పెన్షన్లు 35,722మాత్రమేనని అధికారులు నివేదికలో వెల్లడించారు. మరి మిగిలిన 7,880పెన్షన్లు ఏమైనట్లని టిడిపి నాయకులు ప్రశ్నిస్తున్నారు. మిగిలిన పెన్షన్ల వివరాలను బహిర్గతం చేయాలన్నారు. అంటే వైకాపా ప్రభుత్వం 7,880పెన్షన్లు వివిధ కారణాలతో ఈ ఒక్క నియోజకవర్గంలో తొలగించిందన్నారు. ఈ విధంగా రాష్ట్రం మొత్తం పెద్ద ఎత్తున పెన్షన్ల తొలగింపు చేసినట్లు చెప్పారు. బాధితుల ఆవేదనను తట్టుకోలేని మాజీ ఎమ్మెల్యే నరేంద్రకుమార్ మునిసిపల్ కార్యాలయం వద్ద ధర్నా చేసేందుకు వచ్చారన్నారు. అధికారులు సమాధానాలు చెప్పలేక, తొలగించిన పెన్షన్లు 22శాతం ఉండడంతో వీటన్నింటికి జవాబు చెప్పలేక మునిసిపల్ కమిషనర్ నుండి కింది స్థాయి సిబ్బంది వరకు పారిపోయారన్నారు. వైకాపా నాయకులకు చిత్తశుద్ధి ఉంటే మీరు ఇచ్చిన, ప్రభుత్వం ప్రకటించిన జాబితాపై వాస్తవాలకు వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అడ్డుగోలుగా తొలగించిన 7,880 పెన్షన్లును మళ్ళీ పునరుద్దరించాలని డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాడుతామని నాయకులు స్పష్టం చేశారు. సమావేశంలో పఠాన్ అహ్మద్‌ఖాన్, పఠాన్ ఫిరోజ్‌ఖాన్, ఎద్దు సోంబాబు, తోటకూర నరేష్, తానికొండ లక్ష్మీనారాయణచౌదరి, పిన్నమనేని కోటేశ్వరరావు, అనిశెట్టి వీరబాబు, షేక్ సిలార్‌బాషా, తమనం రవి తదితరులు పాల్గొన్నారు.



# మా నమ్మకం నువ్వే జగన్‌కు విశేష స్పందన

**పొన్నూరు, ఏప్రిల్ 18,ప్రభాతవార్త:** మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమానికి గ్రామాల్లో విశేష స్పందన లభిస్తుందని వైకాపా యూత్ నాయకుడు వద్రాణం రవి సుధాకర్ అన్నారు. మండల పరిధిలోని వడ్డిముక్కల గ్రామంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రవి సుధాకర్, గృహసారదులు, వాలంటీర్లు ఇంటింటికి తిరిగి ప్రజా మద్దతు పుస్తకంలోని ప్రశ్నలను చదివి ఆ కుటుంబానికి చేకూరిన లబ్ది గురించి అడిగి తెలుసుకొన్నారు. గత ప్రభుత్వాల పాలనకు, ప్రస్తుత జగన్ పాలనకు వ్యత్యాసాన్ని విరించారు. మద్దతు పుస్తకంలోని ప్రశ్నలకు దాదాపుగా అన్ని కుటుంబాలు అవును అనే సమాధానం చెప్పినట్లు రవి సుధాకర్ వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 27నుంచి బ్రహ్మోత్సవాలు

**పొన్నూరు, ఏప్రిల్ 18,ప్రభాతవార్త:**

పట్టణంలో వేంచేసియున్న శ్రీ సందరవల్లీ రాజ్యలక్ష్మీ సమేత శ్రీ సాక్షి భావనారాయణస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 27వ తేదీ నుంచి వచ్చే నెల9వ తేదీ వరకు జరుగుతాయని అసిస్టెంట్ కమిషనర్ ఆర్.రవణమ్మ చెప్పారు. స్థానిక కార్యాలయంలో మంగళవారం ప్రభాతవార్తతో మాట్లాడారు. ఈ నెల 27వ తేదీ రాత్రికి విష్వక్సేనపూజ, పుణ్యాహము, ఋత్విగ్వరణము, మృత్యుంగ్రహణము, అంకురారోపణము, బలిహరణము, ధ్వజారోహణతో ఉత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. ప్రతి నిత్యం ఉదయం 10గంటలకు దేవాలయ ప్రాంగణంలో పెండ్లి కుమారి ఉత్సవం జరుగుతుందన్నారు. ప్రతి రోజు రాత్రి 9గంటలకు గ్రామోత్సవం జరుగుతుందని చెప్పారు. 28వ తేదీ శేషవాహనముపై స్వామివారు భక్తులకు దర్శనమిస్తారు. 29వ తేదీన హంసవాహనము, 30వ తేదీన హనుమద్వాహనము, 1వ తేదీన సింహవాహనము, 2వ తేదీన రాజాధిరాజవాహనము, 3వ తేదీన పొన్నవృక్ష వాహనము, 4వ తేదీ గజవాహనము, స్వామివారి ఎదురుకోలోత్సవం, రాత్రి 12గంటలకు శ్రీ స్వామివారి కళ్యాణోత్సవం జరుగుతాయన్నారు. 5వ తేదీ ఉదయం గరుడవాహనము, సాయంత్రం 3గంటలకు దివ్య రథోత్సవం జరుగుతాయన్నారు. 6వ తేదీ ఉదయం వసంతోత్సవం, చాక్రస్నానం, రాత్రి 8గంటలకు ధ్వజావరోహణము, 9గంటలకు హయవాహనముపై స్వామివారి గ్రామోత్సవం జరుగుతాయన్నారు. 7వ తేదీ రాత్రి 9గంటలకు తెప్పోత్సవము, ఆతర్వాత ఏకాంతసేవలు జరుగుతాయన్నారు. ఉత్సవాలలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఉత్సవాల సందర్భంగా రూ.1116/-చెల్లించిన భక్తుల గోత్ర నామాలతో తొమ్మిదిరోజుల పాటు పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. వివరాలకు కార్యాలయంలో సంప్రదించి రశీదు పొందాలని కోరారు.

# అల్లా చూపిన మార్గంలో అందరిని ప్రేమించండి

: ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

**పెదకూరపాడు, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** తోటివారిని ప్రేమిస్తూ దేవునిపై నమ్మకంతో ప్రతి ఒక్కరూ జీవించాలని పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. పెదకూరపాడులో ముస్లిం సోదరులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే పాల్గొన్నారు. రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి మసీదులో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఉపవాస దీక్ష విరమించిన ముస్లిం సోదరులకు స్వయంగా ఇఫ్తార్ విందు వడ్డించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ ముస్లిం సోదరులు ఎంతో నిష్టతో రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు పాటిస్తారన్నారు. రంజాన్ అనేది ముస్లిం సోదరులకు పవిత్ర మాసమని. ప్రతి రోజు కూడా దేవుడు మనకు ఇచ్చిన పవిత్రమైన రోజుగా భావించాలన్నారు. తోటివారి పట్ల ప్రేమతో సత్యం మాట్లాడుతూ అల్లా చూపిన మంచి మార్గంలో నడవాలని సూచించారు. తోటివారికి సాయం చేయాలన్న మంచి మనస్సు ఉన్న వారికి ఆ అల్లా దయ ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. దివంగత నేత వై.ఎస్.రాజశేఖరరెడ్డి కూడా అందరిపైనా ఎంతో ప్రేమాభిమానాలు చూపించేవారన్నారు. వారి మంచి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. ఇప్పుడు ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి కూడా అదే ప్రేమ చూపిస్తున్నారన్నారు. ముస్లిం సోదరుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. దుల్హన్, చేయూత, ఆసరా వంటి పథకాల ద్వారా ఎంతో మంది ఆర్థికంగా బలపడుతున్నారన్నారు.



# పార్టీ సీనియర్ నాయకుని మృతికి యువనేత కోడెల శివరామ్ ఘన నివాళి

**సత్తెనపల్లి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గొల్లమూడి నాగేశ్వరరావు మృతికి యువనేత డాక్టర్ కోడెల శివరామ్ నివాళులర్పించారు. మండలంలోని దీపాల దిన్నెవారిపాలెం కు చెందిన నాయకులు గొల్లపూడి నాగేశ్వరరావు అనారోగ్యకారణంగా మృతిచెందారు. కార్యకర్తల ద్వారా సమాచారం తెలుసుకున్న యువనేత శివరామ్ వారి స్వగృహానికి వెళ్ళి నాగేశ్వరరావు భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మృతిపట్ల సంతాపాన్ని, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. శివరామ్ వెంట పలువురు టిడిపి నాయకులు ఉన్నారు.

# మార్కెటింగ్ స్కిల్స్‌పై అవగాహన

**అమరావతి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** గుడ్‌షెఫర్డ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కాన్వెంట్ హాల్ నందు యుప్రేసియా కోఆపరేటివ్ సొసైటీ బోర్డు మెంబర్స్‌కు, గ్రూప్ లీడర్లకు బిజినెస్, మార్కెటింగ్ స్కిల్స్ పై అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రేస్ సంస్థ డైరెక్టర్ నళిని విచ్చేసి మాట్లాడారు. చిన్నచిన్న వ్యాపారాలు చేసుకునేవాళ్ళు మార్కెటింగ్ స్కిల్స్ కూడా నేర్చుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ వ్యాపారం చేసి ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ఉదాహరణకు కారంపొడి, పచ్చళ్ళు, కూరగాయలు, టిఫిన్ సెంటర్లు, గ్రామీణ ప్రాంతంలో ప్రజలకు అవసరమయ్యే చిన్న వా ్యపారాలని ప్రారంభించాలన్నారు. సంస్థ డైరెక్టర్ సిస్టర్ విన్నారాసి మాట్లాడుతూ మహిళలందరూ ఆర్థికంగా సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందడానికి ఈ యొక్క కోఆపరేటివ్ సొసైటీ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. దాదాపుగా ప్రస్తుతానికి ఈ కోఆపరేటివ్ సొసైటీలో 400 మంది మహిళలు సభ్యత్వాలు తీసుకున్నారు. ఇంకా అనేక మంది మహిళలు కోఆపరేటివ్ సొసైటీలో చేరడానికి ముందుకు వస్తున్నారన్నారు. ఈ సంవత్సరం యు ప్రసియా కోపరేటివ్ సొసైటీ నుండి ఇప్పటివరకు రూ.15 లక్షల వరకు లోన్ మంజూరు చేయడం జరిగిందన్నారు. వారంతా ఆర్థికంగా అభివృద్ధి కోసం పాటుపడాలన్నారు. మీరందరూ కూడా వ్యాపారాలు చేసి అభివృద్ధి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిస్టర్ డియానా లక్ష్మణ్, మరియమ్మ, బ్యూలా పవన్ తదితరులు పాల్గొన్నారు.



# షాదీఖానా నిర్మాణ పనుల పరిశీలన

**క్రోసూరు, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** మండలంలోని దొడ్లేరు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న షాదీఖానా నిర్మాణ పనులను మంగళవారం పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పనులు జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. పనులను నాణ్యతగా చేపట్టాలన్నారు. నాణ్యత విషయంలో రాజీ పడరాదన్నారు. అనంతరం మసీదులో ముస్లిం పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకరరావు మాట్లాడుతూ అల్లా దయతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆయన వేడుకున్నారు. రంజాన్ పర్వదినం ముస్లింల కుటుంబాలలో వెలుగులు నింపాలని ఆయన కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సత్తెమ్మతల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

**అచ్చంపేట, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** మండలంలోని కొండూరు గ్రామ శివారు శ్రీనివాస తండాలో కొలువైఉన్న శ్రీ సత్తెమ్మతల్లి 5వ వార్షికోత్సవంలో మంగళవారం పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ముందుగా ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం శంకరరావు మాట్లాడుతూ అమ్మవారి దయవల్ల నియోజకవర్గంలో ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో, పాడి పంటలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, భక్తులు పాల్గొన్నారు.



# న్యాయం జరగాలంటూ మృత దేహంతో అద్దంకి-నార్కెట్‌పల్లి రహదారిపై ధర్నా

**దాచేపల్లి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:** దాచేపల్లి పట్టణంలోని 10వార్డు ఇందిరా కాలనీకి చెందిన మాలపాటి మల్లిఖరు ్జనరావు (27) రోడ్డు ప్రమాదంలో 16వ తేదిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం పాఠకులకు విదితమే మృతి చెందిన మల్లిఖార్జునరావు కుటుంబానికి తక్షణ న్యాయం జరగాలంటూ డిమాండ్ చేస్తు అద్దంకి-నార్కెట్‌పల్లి రహదారిపై మృతుని బంధువులు కాలనీ వాసులు మంగళవారం ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ధర్నా కారణంగా భారీగా వాహనాలు నిలిచిపోయి వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. స్దానిక పోలీసులు మృతుని బంధువులతో మాట్లాడి న్యాయం చేస్తాననడంతో ధర్నా కార్యక్రమం విరమించడం జరిగింది.




# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**దాచేపల్లి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:** ఇటివల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మాలపాటి మల్లిఖార్జునరావు మృత దేహాన్ని గురజాల శాసనసభ్యులు కాసు మహేష్‌రెడ్డి, మాజీ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావులు మంగళవారం సందర్శించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. వారి కుటుంబానికి అండగా వుంటానని తక్షణ సాయంగా 20వేలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. మాజీ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి తక్షణ సాయంగా 20వేలే ఆర్థికసాయం అందజేయడం జరిగింది. ఈ కార్యాక్రమంలో వైకాపా నేతలు కార్యకర్తలు, తేదేపా నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.



# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి.

# డాక్టర్ అరవింద్‌బాబు ఆధ్వర్యంలో మైనార్టీలకు ఇఫ్తార్ విందు

**నరసరావుపేట, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఆధ్వర్యంలో రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని మంగళవారం ఇఫ్తార్ విందును నిర్వహించారు. ఇఫ్తార్ విందుకు మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణ, నజీర్ అహ్మద్‌లతో పాటు పెద్ద సంఖ్యలో మైనార్టీ సోదరులు హాజరయ్యారు. తొలుత ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి అల్లాను ప్రార్థించారు. రంజాన్ మాస విశిష్టతను ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు తెలియజేసేందుకు మత పెద్దలు తమ సందేశాలను అందించారు. అనంతరం డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా రంజాన్ మాసాన్ని లక్షల మంది మైనార్టీ సోదరులు ఘనంగా జరుపుకుంటారని తెలిపారు. అదే విధంగా కార్యక్రమాలకు కుల, మతాలకు అతీతంగా పాల్గొన డం ఎంతో సంతోషంగా ఉందని డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలియజేశారు. ఇఫ్తార్ విందుకు హాజరైన మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణ, నజీర్ అహ్మద్‌లకు అరవింద్‌బాబు కృతజ్ఞతలు తెలియజేశారు.



# ఇఫ్తార్ విందుకు హాజరైన ఎమ్మెల్యే

**నరసరావుపేట, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** పట్టణంలోని 21వ వార్డులోని రామిరెడ్డిపేటలో, కలెక్టర్ కార్యాలయం సమీపంలోనూ ఉన్నటువంటి మసీదులలో జరిగిన ఇఫ్తార్ విందులకు ఎమ్మెలే ్య డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక ప్రార్థనలలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ముస్లిం సోదరులను ఉద్దేశించి ఎమ్మెల్యే గోపిరెడ్డి మాట్లాడారు. ముందుగా రంజాన్ శుభాకాంక్షలను తెలియజేశారు. ఆధ్యాత్మికంగా రంజాన్ మాసం ఎంతో ప్రాముఖ్యత కలిగిందని తెలిపారు. ప్రత్యేక ప్రార్థనలు, కఠిన ఉపవాసదీక్షలు, దానధర్మాలు, మత పెద్దల సందేశాలు ప్రతి రోజూ జరుగుతాయని తెలిపారు. ఖురాన్ తెలిపిన విధంగా క్రమశిక్షణ, ధార్మికచింతన, దాతృత్వం ప్రతి మానవుడు కలిగి ఉండాలన్నారు. మహ్మద్ ప్రవక్త తెలిపిన విధంగా కష్టాల నుండి కాపాడేందుకు ఈ మాసాన్ని అల్లా సృష్టించాడని తెలుస్తుందన్నారు. ఇఫ్తార్ విందులను ఏర్పాటు చేసిన కమిటీలకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.



# షాదీఖానాను పరిశీలించిన అధికారులు

**నరసరావుపేట, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** ప్రకాష్‌నగర్‌లోని షాదీఖానాను బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా షాదీఖానా పునర్ నిర్మాణానికి సంబంధించి జరుగుతున్న పనులు వేగవంతంగా చేయాలని సూచించారు. అదే విధంగా పనులలో నాణ్యతా ప్రమాణాలను పాటించాలన్నారు. సుమారు రూ.25 లక్షల పనులు జరుగుతున్నాయన్నారు. తప్పనిసరిగా పట్టణంలోని ముస్లింలు వివిధ కార్యక్రమాలు జరుపుకునేందుకు షాదీఖానా అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. మైనార్టీల కొరకు పట్టణ, పరిసర ప్రాంతాల్లో నిర్మిస్తున్నటువంటి వివిధ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి కమిషనర్ డి.శ్రీనివాసరావు, వైకాపా నాయకులు పాల్గొన్నారు.



# ఎమ్మార్పీయస్ వినతిపత్రం

**నరసరావుపేట, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** పురపాలక సంఘం ఇన్‌ఛార్జి కమిషనర్ డి.శ్రీనివాసరావుకు మంగళవారం ఎమ్మార్పీయస్ జిల్లా అధ్యక్షులు చింతిరాల మీరయ్య, నాయకులు వినతిపత్రం అందజేశారు. వివరాలను మీరయ్య తెలియజేశారు. పురపాలక సంఘ పరిధిలో మైనార్టీలకు, హిందువులకు చనిపోయిన వారి మృతదేహాలను తీసుకెళ్ళేందుకు ప్రత్యేక వాహనాలు ఉన్నాయన్నారు. అయితే దళితులకు ప్రత్యేక వాహనం లేదన్నారు. అధికారులు స్పందించి పురపాలక సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక వాహనం ఏర్పాటు చేయాలని కోరారు. దీనిపై ఇన్‌చార్జి కమిషనర్ సానుకూలంగా స్పందించారని, సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు మీరయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో రమేష్, రమణారావు, రవికుమార్ పాల్గొన్నారు.



# డిగ్రీ పరీక్షల్లో కృష్ణవేణి విద్యార్థులకు మంచి మార్కులు

**నరసరావుపేట, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** బిఎస్సీ, బికాం మూడవ సెమిస్టార్ పరీక్షల్లో కృష్ణవేణి డిగ్రీ కళాశాల విద్యార్థులు మంచి మార్కులు సాధించారు. ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు వివరాలను మంగళవారం తెలియజేశారు. బిఎస్సీ లో ఆర్.శ్రీలక్ష్మి, పావని, ఎన్.వినీత, ఎల్.అంకిరెడ్డి ఆయా గ్రూపులలో 98 శాతం మార్కులు సాధించారు. బికాంలో ఎల్.రాకేష్‌నాయక్ అత్యధిక మార్కులు సాధించారు. విద్యార్థుల అభినందన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లుతో పాటు డైరెక్టర్ నాసరయ్య తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ అవార్డు గ్రహీత సుషీల్‌కుమార్‌కు సత్కారం

**నరసరావుపేట, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** గౌతమబుద్ధ జాతీయ అవార్డు, బహుముఖ ప్రజ్ఞావిశారదా బిరుదు పొందిన బి.ఆర్.సుషీల్‌కుమార్‌కు పట్టణంలో మంగళవారం పలు సంఘాల నాయకులు ఘనంగా సత్కరించారు. హ్యాండ్స్ ఆఫ్ కంపాషన్ ఆర్గనైజింగ్ కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న పూనూరి కృష్ణకుమారి, రమాదేవి, సన్నీ, నాగరాజశర్మ, రంజిత్‌కుమార్, రవి, గోదా రమేష్, బోస్, పంగులూరి విజయ్‌కుమార్, శ్యామ్, పాషా, రవికుమార్, కరిముల్లాలు సుషీల్‌కుమార్‌ను ఈ సందర్భంగా అభినందించారు. పూలమాలలు, శాలువాలతో ఆయనను సత్కరించారు. ఎంతో మంది అనాథలను సంరక్షించి వారికి విద్యను అందించి ఉద్యోగాలు సైతం వారికి వచ్చే విధంగా కృషి చేస్తున్నారన్నారు. సామాజిక సేవ, విద్య, సాంస్కృతిక రంగాలలో సుషీల్‌కుమార్ 25 సంవత్సరాలుగా కృషి చేస్తున్నారని తెలియజేశారు. సన్మానగ్రహీత బి.ఆర్.సుషీల్‌కుమార్ తనకు అభినందనలు తెలిపిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.



# ఆదివాసి మహిళలపై అత్యాచారం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** విశాఖ జిల్లా వాకపల్లి ఆదివాసి మహిళలపై జరిగిన అత్యాచారం కేసులోని నిందితులను కఠినంగా శిక్షించాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశాన్ని స్థానిక ఎన్‌జిఓహోంలో మంగళవారం నిర్వహించారు. దోషులను రక్షించే విధంగా కోర్టు తీర్పులు ఉన్నాయన్నారు. బాధిత మహిళలకు అందరూ అండగా నిలవాలని ప్రజా సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు కె.కృష్ణ, వై.వెంకటేశ్వరరావు, వినుకొండ పేరయ్య, శిఖినం చిన్న, నల్లపాటి రామారావు, గోదా జాన్‌పాల్ పాల్గొన్నారు.

# చలివేంద్రాలు ప్రారంభించిన ఎమ్మెల్యే బొల్లా

**వినుకొండ, ఏప్రిల్18, ప్రభాతవార్త:** పురపాలక సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని పలు ప్రధాన కూడళ్ళ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాలను ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ప్రారంభించారు. ఎండలు పెరగడంతో ప్రజలు, బాటసారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే అన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా ముగిసిన ఎడ్ల బల ప్రదర్శన పోటీలు

**వినుకొండ, ఏప్రిల్18, ప్రభాతవార్త:** మదమంచిపాడు తిరునాళ్ళ సందర్భంగా ఏర్పాటు చేసిన జాతీయస్థాయి ఒంగోలు జాతి ఎడ్ల బల ప్రదర్శన పోటీలు సోమవారంతో ముగిశాయి. చివరి రోజు బహుమతి ప్రధానోత్సవంకు స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లిఖార్జునరావు, జిల్లా తెదేపా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముగ్గురు చేతుల మీదగా సీనియర్, జూనియర్స్ విభాగాల విజేతలకు నగదు బహుమతి, షీల్డ్‌లు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరేళ్ళుగా విజయవంతంగా ఎడ్ల పందేలు నిర్వహిస్తున్న కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. పోటీల్లో పాల్గొనేందుకు వచ్చే రైతులకు, ప్రజలకు భోజన వసతి కల్పించిన మక్కెనను అభినందించారు. కార్యక్రమంలో నూజెండ్ల మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# గంగినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో పుస్తకాలు, పెన్నులు పంపిణీ

**వినుకొండ, ఏప్రిల్18, ప్రభాతవార్త:** మాచర్ల తెదేపా ఇంచార్జి జూలకంటి బ్రహ్మనందరెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా గంగినేని ఫౌండేషన్ వ్యవస్థాపకులు రాఘవ వారికి కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నిరుపేద కుటుంబాలలో చదువుకునే చిన్నారుల సహాయార్థం పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గంగినేని బాబు, సోమేపల్లి శ్రీనివాసరావు, ఆచారి తదితరులు పాల్గొన్నారు.



# చలివేంద్రం ఏర్పాటు

**వినుకొండ, ఏప్రిల్18, ప్రభాతవార్త:** స్థానిక కారంపూడి రోడ్డులోని మహా కో ఆపరేటివ్ సొసైటీ కార్యాలయం వద్ద మంచినీటి చలివేంద్ర కేంద్రాన్ని సిఈవో చెరుకూరి రమేష్ మంగళవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ వేసవి దృష్ట్యా ప్రజలకు దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మేనేజర్ స్వాతి మాట్లాడుతూ చిరు వ్యాపారుల అభివృద్ధికి తక్కువ వడ్డీకి రుణాలు మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. డిపాజిట్లపై 12 శాతం వడ్డీ చెల్లిస్తున్నట్లు పేర్కొన్నారు.

# సైనికునిలా పని చేసి తెదేపాను అధికారంలోకి తీసుకురావాలి

జిల్లా తెదేపా అధ్యక్షులు జీ.వీ

**వినుకొండ, ఏప్రిల్18, ప్రభాతవార్త:** రాబోయే సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ప్రతి తెదేపా కార్యకర్త అప్రమత్తంగా వ్యవహరించాలని వైకాపా చేస్తున్న అరాచక పాలన, అక్రమ ఓట్ల తొలగింపు అడ్డుకోవాలని జిల్లా తెదేపా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు పిలుపునిచ్చారు. మంగళవారం తెదేపా కార్యాలయంలో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జీ.వీ హాజరయ్యారు. ఈ సందర్భంగా జీ.వీ మాట్లాడుతూ ప్రతి కార్యకర్త సైనికునిలా పని చేసి తెదేపాను అధికారంలోకి తీసుకురావాలన్నారు. వైకాపా అరాచక పాలనపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని చెప్పారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని వేగవంతంగా కొనసాగించాలని తెలిపారు. అక్రమ కేసులకు భయపడవద్దని పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఓటర్ల జాబితాపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. పట్టణ అధ్యక్షులు పి.వి సురేష్‌బాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు నియోజకవర్గ పరిశీలకులు శివ ప్రసాద్, క్లస్టర్ ఇంచార్జిలు సౌదాగర్ జానీ, పత్తి పూర్ణ, షమీమ్, దాసయ్య, నరసింహారావు, డాక్టర్ చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.



# హాస్పిటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణ ఆధ్వర్యంలో ఆర్వోసిస్టం, ఫ్రిడ్జ్ బహూకరణ

**సత్తెనపల్లి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** హాస్పిటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణ సహకారంతో సుమారు రూ.50 వేల విలువ గల ఆర్వో సిస్టం, ఫ్రిడ్జ్‌ను గవర్నమెంట్ హాస్పిటల్‌కి మంగళవారం అందజేశారు. హాస్పటల్ సూపరింటెండెంట్ వెంకట్రావు మాట్లాడుతూ ఎప్పటినుంచో హాస్పటల్లో తాగునీటి సమస్య ఉందన్నారు. ఈ మినీ ప్లాంట్‌తో ఓపికి వచ్చే పేషెంట్‌లందరికీ ఎండాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని ఆర్వో సిస్టం అందజేయడం గొప్ప విషయమన్నారు. హాస్పటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణ మాట్లాడుతూ ఎండాకాలం దృష్ట్యా పేషెంట్లు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ఈ ఆర్వో సిస్టంను తన మిత్రుడిని అడగగానే వెంటనే స్పందించి ఆర్వో సిస్టం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మణ్‌రావు, హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేదలకు, వృద్ధులకు భోజన ప్యాకెట్ల పంపిణీ

**సత్తెనపల్లి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** భరతమాత అన్నప్రసాద వితరణ పథకంలో భాగంగా నిరుపేదలకు, వృద్ధులకు, యాచకులకు మంగళవారం భోజన ప్యాకెట్లను పంపిణీ చేశారు. స్థానిక గీతామందిర్ వద్ద మాజీ కౌన్సిలర్, జ్యూయలరీ వ్యాపారి కొప్పురావూరి చిన కనకయ్య, పట్టణ బిజెపి మాజీ అధ్యక్షులు దివ్వెల శ్రీనివాసరావుల ఆధ్వర్యంలో కార ్యక్రమం జరిగింది. పట్టణానికి చెందిన కీర్తిశేషులు కొప్పురావూరి వెంకాయమ్మ, పుణ్యతిథి, గ్రంధి నరసింహారావు ధర్మపత్నీ ధనలక్ష్మి పుణ్యతిథి సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు.



# ఛలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**సత్తెనపల్లి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** ఏపీసీసీ ప్రెసిడెంట్ గిడుగు రుద్రరాజు ఆధ్వర్యంలో జై భారత్ సత్యాగ్రహ సభను విజయవంతం చేయాలని కోరుతూ వాల్‌పోస్టర్లను సత్తెనపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి చుక్క చంద్రపాల్ నాయకులతో కలిసి పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చంద్రపాల్ మాట్లాడుతూ రాహుల్‌గాంధీ పై అన్యాయంగా సూరత్ కోర్టు లో శిక్ష వేసి వెను వెంటనే లోకసభ సభ్యునిగా అనర్హత వేటు వేయటం సముచితం కాదన్నారు. ఈ సంఘటనను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఛలో విజయవాడ జై భారత్ సత్యాగ్రహ సభను కాంగ్రెస్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి వేదాద్రి, పట్టణ అధ్యక్షులు జ్యాన్‌రాజ్‌పాల్, పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్‌జానీ ఖాజావలి, కొత్త లక్ష్మయ్య, రామకృష్ణ, మూర్తి, మామిడి శివశంకర్, జెట్టి శేఖర్, సేవదళ్ మోహనరావు తదితరులు పాల్గొన్నారు.



# 'ఓజీ' సెట్‌లోకి ఎంట్రీ ఇచ్చిన పవర్‌స్టార్

## ముంబైలో ప్రారంభం: ఈనెలాఖరుదాకా షూటింగ్

పవన్‌కళ్యాణ్ హీరోగా ప్రతిభగల యువ దర్శకుడు సుజీత్ దర్శకత్వంలో భారీ యాక్షన్ డ్రామాను డివివి ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై ప్రముఖ నిర్మాత డివివి దానయ్య నిర్మిస్తున్నారు. ఇంకా టైటిల్ ఖరారు చేయని ఈచిత్రం ఓజీ (ఒరిజినల్ గ్యాంగ్ స్టర్)గా ప్రాచుర్యం పొందింది.. జనవరి 30న పలువురు సినీ ప్రముఖుల సమ క్షంలో ఈచిత్రం పూజా కార్య క్రమాలతో ప్రారంభమైన సంగతి






విదితమే.. అప్పటి నుంచి అభిమానుల్లో, సినీ ప్రియుల్లో ఈచిత్రంపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి.. ఈసినిమా షూటింగ్‌లో పవన్ ఎప్పుడెప్పుడు పాల్గొంటారా అని అభిమానులు, ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు.. ఆరోజురానే వచ్చింది..ఓజీ సెట్స్ లో పవన్‌కల్యాణ్ అడుగుపెట్టారు. తాజాగా ముంబై చిత్రీకరణ ప్రారంభమైంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ మేకర్స్ కొన్ని ఫొటోలను విడుదల చేశారు.. ఇందులో బ్లాక్ హూడీ ధరించి, కళ్లద్దాలతో పవన్ చాలా స్టైల్‌గా కన్పిస్తున్నారు..ఈ షెడ్యూల్‌లో యాక్షన్ సన్నివేశాలతోపాటు పలు కీలక సన్నివేశాలను చిత్రీకరించనున్నారు. రవి.కెచంద్రన్ కెమెరా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.. థమన్ సంగీతం అందిస్తున్నారు.

# 'హంట్ ఫర్ పుష్ప' కాన్సెప్ట్ వీడియో

పాన్ఇండియా స్టార్ అల్లు అర్జున్ హీరోగా డైరెక్టర్ సు కుమార్ తెరకెక్కించిన చిత్రం పుష్ప.. ఈ సినిమా రికార్డులను గురించి కలెక్షన్ల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సి న పనిలేదు.. పుష్ప సినిమా ప్రపంచ వ్యాప్తం గా ప్రేక్షకులపై చూపిం చిన ఇంపాక్ట్ అంతా ఇంతా కాదు.. పుష్పరాజ్ అనే క్యారెక్టర్‌ను అద్భుతంగా డిజైన్ చేసిన ప్రపంచ వ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించారు దర్శకుడు సుకుమార్.. ఈచిత్రాన్నిమైత్రీ మూవీమేకర్‌స ఇన్ అసోసియేట్ విత్ సుకుమార్ రైటింగ్స్



బ్యానర్‌పై నవీన్ ఎర్నేని, రవిశంకర్ యలమంచిలి నిర్మిస్తున్నారు. రీసెంట్‌గా పుష్ప ది రూల్ చిత్రం యొక్క హంట్ ఫర్ పుష్ప అనే కాన్సెప్ట్ వీడియోను రిలీజ్ చేశారు. 3 నిముషాల 17 సెకన్ల నిడివి ఉన్న ఈ వీడియో గూస్‌బమ్స్ తెప్పించి సినిమాపై అంచనాలను పెంచేసింది.. ఇపుడు 100 మిలియన్స్ పైగా వ్యూస్ సాధించింది.. 3.3 మిలియన్ లైక్స్‌తో ఒక అరుదైన రికార్డును సృష్టించింది.. పుష్ప తరహాలోనే పుష్పను మించి పుష్ప ది రూల్ ప్రకంపనలు సృష్టించనుంది.

# యుఎస్ బాక్సాఫీసు వద్ద భారీ వసూళ్లు




మాస్ మహారాజా రవితేజ 'ధమాకా', 'వాల్తేరు వీరయ్య' చిత్రాలతో బ్యాక్‌టు బ్యాక్ హిట్ చిత్రా లను అందుకున్నారు. ఇపుడు యాక్షన్ థ్రిల్లర్ రావణాసురతో థియేటర్లలోకి వచ్చారు.. సుధీర్‌వర్మ దర్శకత్వం వహించిన ఈచిత్రానికి శ్రీకాంత్ విస్సా కథను అందించారు. ఈచిత్రంలో రవితేజ నెగటివ్ షేడ్స్ లో కూడ బాగా నటించారు. ఇప్పటి వరకు , ఈ చిత్రం యుఎస్ ప్రాంతంలో 164 డాలర్లు వసూలు చేసింది. . ప్రీమియర్లు, మొదటి రోజుతో 117 కే డాలర్లు కలెక్ట్ చేసిన తర్వాత ఈచిత్రం మొదటి శనివారం లెక్కకు 47కే డాలర్లు వసూలు చేయటం జరిగింది. అక్కినేని హీరో సుశాంత్ కీలకపాత్రలో నటించిన సంగతి తెలిసిందే. హర్షవర్ధన్ రామేశ్వర్, భీమ్స్ సిసిరోలి యో సంగీతం అందించగా, శ్రీరామ్, అను ఇమ్మా న్యుయేల్, మేఘా ఆకాష్, ఫరియా అబ్దుల్లా, దక్ష నగర్కార్., పూజిత పొన్నాడ , రావు రమేష్, మురళీ శర్మ , సంపత్‌రాజ్ నటించారు. అభిషేక్ పిక్చర్స్, ఆర్‌టి టీమ్‌వర్క్స్‌పై అభిషేక్ నామా, రవితేజ ఈచిత్రాన్ని నిర్మించారు.




# 'రామబాణం' ట్రైలర్ రిలీజ్ డేట్

గోపీచంద్, దర్శకుడు శ్రీవాస్ కలయికలో వస్తున్న హ్యాట్రిక్ మూవీ రామబాణం... పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై నిర్మాత టీజీ విశ్వప్రసాద్ ఈచిత్రాన్ని భారీస్థాయిలో నిర్మిస్తున్నారు. ఈచిత్రానికి వివేక్ కూచిభొట్ల సహ నిర్మాత.. ఈచిత్రంలో గోపీ చంద్ సరసన డింపుల్ హయతి నటిస్తోంది.. ఇప్ప టికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి స్పందన వస్తోంది.. తాజాగా ట్రైలర్ రిలీజ్ డేట్‌న ప్రకటించారు.. ఏప్రిల్ 20న రాజమండ్రిలో జరిగే కార్యక్రమంలో గ్రాండ్ గా విడుదల చేయనున్నారు.. ఈ సందర్భంగా పోస్టర్‌ను విడుదల చేశారు.. మిక్కీ జే మేయర్ సంగీతం అంది స్తున్నారు. మే 5న ఈచిత్రం భారీస్థాయిలో విడుదల కానుంది.




**గోపీచంద్, డింపుల్ హయతి హీరోహీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం రామబాణం.. శ్రీవాస్ దర్శకత్వం వహిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్, వివేక్ కూచిభొట్ల సంయుక్తగా భారీస్థాయిలో నిర్మిస్తున్నారు. మే 5న విడుదల కానుంది. ఈనేపథ్యంలో ఈచిత్రంలో కీలకపాత్రలో నటించిన ప్రముఖ నటి ఖుష్బూ మీడియాతో మాట్లాడారు. ఆ విశేషాలు...**



## బాలకృష్ణగారితో సినిమా చేయాలని ఉంది:

**సినిమాలో మీ పాత్ర గురించి చెప్పండి?**

ఈసినిమా ప్రధానంగా కుటుంబ సంబంధాల గురించి ఉంటుంది.. మనం ఎంత డబ్బు సంపాదించినా, ఉన్నత స్థాయికి చేరినా..కుటుంబ బంధం అనేది చాలా ముఖ్యం.. అలాంటి కథతో ఈ చిత్రం రూపొం దింది.. అందుకే రామ బాణం నాకు ఇంత దగ్గరైంది.. ఇందులో నాపాత్ర మనం మరిచిపోతున్న సంప్రదా యాలు, ఆచార వ్యవహారాలు గుర్తు చేసేలా ఉంటుంది. ప్రస్తుతం మనం తింటున్న ఫాస్ట్‌ఫుడ్ వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి.. సంప్రదాయ ఆహారం తెలిపేలా నా పాత్ర ఉంటుంది.. నాపాత్ర పేరు భువనేశ్వరి.. ఆ పాత్రను దర్శకులు మలిచిన తీరు చాలా బాగుంది.

**తమిళ్‌లో వచ్చినంత పేరు తెలుగులో రాకపోవటానికి కారణం?**

మొదట్లో తెలుగు సినీ పరిశ్రమ కూడ చెన్నైలోనే ఉండుది.. కానీ తెలుగు పరిశ్రమ ఇక్కడికి తరలి వచ్చాక నేను నా కుటుంబం కోసం అక్కడే ఉండిపోయాను.. తమిళంలో ఎక్కువ అవకాశాలు వచ్చాయి.. డేట్స్ సర్దుబాటు గాక తెలుగులో చంటి వంటి సినిమాలను వదులుకోవాల్సి వచ్చింది.. ఆ విషయంలో ఇప్పటికీ కొంచెం బాధ ఉంది.

**గోపీచంద్, జగపతిబాబుతో కలిసి నటించటం ఎలా ఉంది?**

గోపీచంద్‌తో కలిసి మొదటిసారి నటించాను.. సెట్స్ లో ఆయన చాలా సైలెంట్‌గా ఉంటారు. ఆయన పనేదో ఆయన చేసుకుని వెళ్లిపోతుంటారు.. కారవాన్‌లో కంటే ఎక్కువగా లొకేషన్‌లో కుర్చీలోకూర్చోవటానికి ఇష్టపడతారు.. ఆయన ప్రతి విషయాన్ని గమనిస్తూ ఉంటారు. జగపతిబాబు గారంటే ఆయన నటుడు కాకముందు నుంచే తెలుసు.. బాలనటిగా వారి బ్యానర్ జగపతి ఆర్ట్స్ లో రెండు సినిమాలు చేశాను.. ఆయన మంచి మనసున్న వ్యక్తి.. నేను చౌ మామ అని పిలుస్తాను.

**ఈ సినిమాలో సందేశం ఉంటుందా?**

ఈ సినిమాలలో చాలా మంచి సందేశం ఉంటుంది. ఎలాంటి పరిస్థితులు ఎదురైనా కుటుంబమంతా కలిసి ఉండాలని, ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలని ఈసినిమా చెబుతుంది.

**ఎలాంటి పాత్రలు, సినిమాలు ఎంచుకుంటున్నారు?**

మంచి సినిమాలు చేయాలనే ఆలోచనతో పాత్రలు ఎంచుకుంటున్నాను.. గ్లామర్ రోల్స్ చేశాం.. డ్యాన్సులు చేశాం... అవన్నీ అయిపోయాయి... ప్రేక్షకులు సినిమా చూసే కోణం కూడ మారింది.. ఎలాంటి పాత్రలు చేస్తున్నారని చూస్తున్నారు.. ప్రేక్షకుల మనసుల్లో స్థానం సంపాదించుకునే పాత్రలు పోషించాలి.. అలాంటి పాత్రనే రామబాణంలో చేశాను. అజ్ఞాతవాసిలో మంచి పాత్ర చేశాను.. కానీ నన్ను, పవన్ కల్యాణ్ తల్లిగా ప్రేక్షకులకు అంగీకరించలేదని అనుకుంటాను.. ఆ సినిమా ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయింది.. వారిసులో బలమైన పాత్ర చేశాను.

**ఫలానా పాత్ర చేయలేకపోయా..అని ఎప్పుడైనా అనుకున్నారా?**

అమితాబ్‌బచ్చన్‌గారితో కలిసి చీనీ కంలో టబు చేసింది.. ఆ చాన్స్ టబు కొట్టేసినందుకు ఫీల య్యాను. ఎందుకంటే నేను అమితాబ్ గారికి చాలా పెద్దఫ్యాన్‌ని.. నా బెడ్‌రూమ్‌లో ఆయన పోస్టర్లు కూడ ఉంటాయి.. అమితాబ్‌గారితో చైల్డ్ ఆర్టిస్టుగా చేశాను. కానీ ఆయనకు జోడీగా చేయలేదనే బాధ ఉంది.

**తెలుగులో ఇంకా ఎవరితో సినిమాలు చేయాలని ఉంది?**

ఇప్పటిదాకా బాలకృష్ణగారితో సినిమా చేయలేదు. ఆయనతో సినిమా చేయాలని ఉంది.

# 100 రోజుల వేడుకలకు సన్నాహాలు

గాడ్ ఆఫ్ మాసస్ నటసింహ నందమూరి బాలకృష్ణ బ్లాక్‌బస్టర్ దర్శకుడు గోపీచంద్ మలినేని మాసీయస్ట్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'వీరసింహారెడ్డి'..సంక్రాంతి కానుకగా విడుదలైన ఈచిత్రం వీరమాస్ బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నిర్మాతలు నవీన్ యెర్నేని,




వై.రవిశంకర్ భారీగా నిర్మించారు.. బాలకృష్ణ కెరీర్‌లోనే హయ్యస్ట్ గ్రాసర్‌గా నిలిచింది. అన్నివర్గాల ప్రేక్షకులను అలరించిన ఈచిత్రానికి 100 రోజులు పూర్తి కావస్తోంది.. 8 కేంద్రాల్లో విజయవంతంగా వందరోజులను పూర్తిచేసుకోనుంది.. ఏప్రిల్ 23న వీరసింహారెడ్డి వీర మాస్ బ్లాక్‌బస్టర్ 100 డేస్ సెలబ్రేషన్స్ ఈవెంట్‌న గ్రాండ్‌గా నిర్వహించనున్నట్టు మేకర్స్ తెలిపారు. యూనిట్ మొత్తం హాజరుకానుంది..



న్యూఈవెంట్ పిక్: 'యంగ్‌టైగర్' ఎన్టీఆర్ 30వ చిత్రం షూటింగ్ సెట్‌లో జాయిన్ అయిన బాలీవుడ్ ప్రముఖ నటుడు సైఫ్ ఆలీఖాన్

# ప్రేక్షకులకు థాంక్స్: విశ్వక్‌సేన్

ప్రముఖ ఓటిటి 'ఆహా'లో ఏప్రిల్ 14 నంచి విశ్వక్‌సేన్ నటించిన సూపర్‌హిట్ మూవీ 'దాస్ కా ధమక్కీ' స్ట్రీమింగ్ అవుతోంది..వైవిధ్యమైన కథాంశంతో పాటు తనదైన నటనతో విశ్వక్‌సేన్ యూత్‌లో, ఫ్యామిలీ ఆడియెన్స్‌లో మంచి క్రేజ్ ఉంది.. హీరోగా నటిస్తూనే ఈసినిమాకు ఆయన దర్శకత్వం వహించిన సంగతి తెలిసిందే.. వన్మయే క్రియేషన్స్, విశ్వక్‌సేన్స్ సినిమాస్ బ్యానర్లపై



విశ్వక్‌సేన్,కరాటే రాజునిర్మించారు. ఓటిటిలో రిలీజ్‌కు మంచి స్పందన వస్తోంది.. ఈ సందర్భంగా విశ్వక్‌సేన్, నివేదా పేతురాజ్ మీడియాతో మాట్లాడారు. విశ్వక్‌సేన్ మాట్లాడుతూ, ఆహాకు థాంక్స్ అన్నారు. ఈచిత్రాన్ని బాగా ప్రమోట్ చేస్తున్నారని అన్నారు. ఐపిఎల్ నడుస్తున్నప్పటికీ ఆడియెన్‌స ఈ చిత్రాన్ని చక్కగాచూస్తున్నారని అన్నారు. వచ్చేఏడాది సీక్వెల్ ప్లాన్ చేస్తున్నామని అన్నారు. ఇపుడు గామి సినిమా చేస్తున్నానని, అలాగే డిసెంబర్‌లోగా మూడు సినిమాలు చేయటానికి రెడీ అవుతున్నానని అన్నారు. సీక్వెల్‌లో కంటిన్యూ ఉంటుందన్నారు. కార్యక్రమంలో కంటెండ్ హెడ్ వాసు, నివేదా పేతురాజ్ మాట్లాడారు.

# దుబాయ్‌లో 'తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్‌కామర్స్ కార్యాలయం ప్రారంభం

తెలంగాణ ప్రభుత్వం సహకారంతో తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్సు ఆధ్వర్యంలో టిఎఫ్‌సిసి నంది అవార్డ్సు సౌత్ ఇండియా 2023 వేడుకలను దుబాయ్‌లో ఘనంగా నిర్వహిం చేందుకు డాక్టర్ ప్రతాని రామకృష్ణగౌడ్ ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం దుబాయ్‌లో కాన్సులేట్ జనరల్ ఆఫ్ ఇండియా ఉత్తమ్ చంద్‌ను మర్యాదపూర్వకంగా కలిసి నంది



అవార్డుల వేడుకలకు రావాల్సిందిగా ఆహ్వానించారు.. ఉత్తమ్‌చంద్ ఈ వేడుకలు సక్సెస్ కావాలని ఆకాంక్షించారు.. తమవంతు సహకారం అందిస్తామన్నారు. కాగా మంగళవారం దుబాయ్‌లో తెలంగాణ ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్సు కార్యాలయాన్నిప్రారంభించారు.. బుర్జ్ ఖలీపా చెంతన ఉన్న లేవ్ వ్యూ బిల్డింగ్‌లోని 19వ అంతస్తులో కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు సంస్థ చైర్మన్ రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ, దుబాయ్‌లో చాలా మంది తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీకి సంబంధించిన టెక్నీషియన్లు ఉన్నారన్నారు.. వారందరి కోరిక మేరకు చాంబర్ ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. దుబాయ్ చాంబర్ ఇన్‌చార్జిలుగా రవికుమార్ సింగిరి, ప్రకాష్ నాగ్ బాధ్యతలు స్వీకరించారు.. ప్రకాష్‌నాగ్ టి.మా ఉపాధ్యక్షునిగా ఎన్నుకోబడ్డారు.. త్వరలో దుబాయ్ లో టిఎఫ్‌సిసి నంది అవార్డుల వేడుక భారీస్థాయిలో నిర్వహించబోతున్నామన్నారు.. ఈ బాధ్యతలను వీరిద్దరూ తీసుకున్నారు..

# అతీక్ రాసిన రహస్య లేఖ యుపి సిఎం, సిజెఐల కోసమే!



**లక్నో, ఏప్రిల్ 18:** గ్యాంగ్‌స్టర్, మాజీ ఎంపీ అతీక్ అహ్మద్‌తో పాటు అతని సోదరుడు అష్రఫ్ అహ్మద్‌ను శనివారం కాల్చి చంపిన విషయం విదితమే. ఈ క్రమంలోనే తాజా గా ఓ రహస్య లేఖ విషయం వెలుగులోకి వచ్చింది. ఒకవేళ తాను మరణిస్తే, ఆ లేఖను ఉత్తరప్రదేశ్ ముఖ్య మంత్రి, భారత ప్రధాన న్యాయమూర్తికి చేర వేయాలంటూ అతీక్ ముందుగానే సిద్ధం చేసినట్లు తెలిసింది. ఈ మేరకు ఆ లెటర్‌ను ఆ ఇద్దరికి పంపుతున్నట్లు అతీక్ తర పు న్యాయవాది మంగళవారం వెల్లడిం చారు. ఒకవేళ ఏదైనా దుర్ఘటన జరిగితే, లేదా తాను హత్యకు గురైతే సంబంధిత లేఖను ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి భారత ప్రధాన న్యాయమూర్తికి పంపాలని అతీక్ అహ్మద్ చెప్పారు. సీల్డ్ కవరులో ఉన్న ఆ లేఖ ప్రస్తుతం నా దగ్గర లేదు. వేరే వ్యక్తి దాన్ని చేరవేయనున్నారు. లేఖలోని విషయాలూ నాకు తెలియవు అని న్యాయవాది విజయ్ మిశ్రా మీడియాకు తెలిపారు. భారీ నేర సామ్రాజ్యాన్ని ఏలడంతోపాటు సుదీర్ఘ కాలం ప్రజా ప్రతినిధిగా వ్యవ హరించిన అతీక్ అహ్మద్ ఆ లేఖలో ఏం రాశా డన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఇదిలా ఉండగా, అతీక్ అహ్మద్, అతని సోదరుడు అష్రఫ్‌లను వైద్య పరీక్షల కోసం పోలీసులు ప్రయాగ్‌రాజ్‌లోని మెడికల్ కాలేజీకి తీసుకెళ్తుండగా ముగ్గురు వ్యక్తులు అతి సమీపం నుంచి కాల్చి చంపారు. జర్నలిస్టుల్లా వచ్చిన సన్నీసింగ్, లవ్లేశ్, అరుణ్ మౌర్యలు ఈ హత్యలకు పాల్పడ్డారు. అతీక్‌ను హత్య చేసి పేరు సంపాదించాలనే లక్ష్యంతోనే కాల్పులు జరిపామని నిందితులు వెల్ల డించారు. ఇందులో ప్రధాన సూత్ర ధారిగా సన్నీ సింగ్‌ను భావిస్తున్నారు. అతీక్, సోదరు డిపై కాల్పులు జరిపేందుకు మిగతా ఇద్దరిని ఒప్పించినట్లు తెలుస్తోంది.



# బిల్కిస్ బానో కేసులో కేంద్రం, గుజరాత్‌లకు సుప్రీం నోటీసులు

## 11 మంది నిందితులకు రెమిషన్ ఎలా ఇచ్చారు?

## మే 2వ తేదీకి విచారణ వాయిదా

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 18:** బిల్కిస్‌బానో కేసులో 11 మంది నిందితులకు పెరోల్ ఎందుకు మంజూరుచేసారని సుప్రీంకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేసింది. కేసు తీవ్రత అత్యంత ఎక్కువస్థాయిలో ఉండగా గుజరాత్‌ప్రభుత్వం వీరికి పెరోల్ ఎందుకు అనుమతించిందని సుప్రీం విస్మయపోయింది. యాపిల్‌పండ్లను బత్తాయిలతో పోల్చ లేదమని, అదేవిధంగా ఆరాచకం, విధ్వంసాన్ని కేవలం ఒక్క హత్యతో బేరీజువేయలేమని సుప్రీం వెల్లడించింది. సర్వోన్నత న్యాయస్థానంలోని ఇద్దరు న్యాయమూర్తుల బెంచ్ జస్టిస్ కెఎంజోసెఫ్, జస్టిస్ బివి నాగరత్నలతో కూడిన ధర్మాసనం ఈకేసు విచారించింది. 21ఏళ్ల వయసులో ఉన్నపుడు బిల్కిస్ బానో ఐదునెలల గర్భిణీ అని దాదాపు భయపడి ఆమె పరారవుతున్న తరుణంలోనే ఆమపై సామూహిక అత్యాచారం జరిగిందని అంతేకాకుండా ఏడుగురుకుటుంబసభ్యులను హత్యచేసారని వారిలో బిల్కిస్ మూడేళ్ల కుమార్తెకూడా ఉందని సుప్రీంకు ఆమె తరపు న్యాయవాదులు వెల్లడించారు. ఈరోజు బిల్కిస్‌కు అయింది రేపు మరొకరికి జరుగవచ్చు. ఇలాంటి వాటికి కొన్ని నిర్ధిష్టప్రమాణాలుండాలని న్యాయమూర్తులు వ్యాఖ్యా నించారు. బెంచ్ కేంద్రం, గుజరాత్‌ప్రభుత్వాలతో పాటు కేసులో దోషులకు కూడా నోటీసులు జారీచేసింది. వచ్చే విచారణ తేదీనాటికి మొత్తం వారి వారి అభ్యర్థనలు, స్పందనలు వివరణలు ఇవ్వాలని సుప్రీం బెంచ్ ఆదేశాలు జారీచేసింది. ప్రతి చర్య కూడా ప్రజాశ్రేయస్సుకోసం అయి ఉండాలని సుప్రీం తీవ్రస్థాయి వ్యాఖ్యలుచేసింది. మే నెల మొదటి వారానికి కేసు విచారణను వాయిదావేసింది. అంతేకాకుండా సుప్రీంకోర్టు నిందితులకు ఈకేసులో రిమిషన్ మంజూరుచేయడంపై సవాల్‌చేస్తూ దాఖలయిన పిటిషన్లను ఏకమొత్తంగా విచారణచేయాలనినిర్ణయించింది. మే ఒకటవ తేదీనాటికి కేంద్ర ప్రభుత్వం, గుజరాత్‌ప్రభుత్వాలు స్పందన ఇవ్వాలని ఆదేశించింది. అంతేకాకుండా కేంద్రం ఈ అంశానికి సంబంధించి ఒక రివ్యూపిటిషన్ దాఖలుచేసేదీ లేనిదీ కూడా తెలియజేయాలని సూచించింది. మార్చి 27వ తేదీ జారీచేసిన ఉత్తర్వులతోపాటు కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు 11 మంది నిందితులకు రిమిషన్ మంజూరు చేయడంపై స్పందించాలని ఆదేశించింది. సర్వోన్నత న్యాయస్థానం తదుపరి విచారణను మే 2వ తేదీకి వాయిదా వేసింది. కేసు అత్యంత తీవ్రమైనది అయినప్పటికీ గుజరాత్‌ప్రభుత్వం విచక్షణ లేకుండా 11 మంది నిందితులను ముందుగానే విడుదలచేయడంపై సుప్రీం మండిపడింది. బిల్కిస్‌బానో తరపు న్యాయవాది శోభా గుప్తా బానో తరపున పిటిషన్ దాఖలుచేస్తూ నిందితులకు రిమిషన్ దాఖలుచేయడంపై సవాల్‌చేసారు. గత ఏడాది డిసెంబరులోనే బానో పిటిషన్ దాఖలుకాగా ప్రస్తుతం విచారణ త్వరిత గతిన పూర్తిచేయాలని సుప్రీం నిర్ణయించింది. 2002 మార్చి గోద్రా అల్లర్ల అనంతరం బిల్కిస్ బానోపై సామూహిక అత్యాచారంచేయడంతోపాటు ఆమె కుటుంబంలోని 14 మంది సభ్యులను హత్యచేసారు. వారిలో ఆమెమూడేళ్ల కుమార్తెకూడా ఉంది. అత్యాచారానికి గురయ్యేనాటికి ఆమె ఐదునెలల గర్భవతి అని తేలింది. వడోదరలో జరిగిన ఈ సంఘటన అప్పట్లో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. సుప్రీంకోర్టు గత డిసెంబరు 13వ తేదీ మూడుపేజీల ఉత్తర్వులు జారీచేస్తూ ఆమె రివ్యూపిటిషన్‌ను డిస్మిస్‌చేసింది. రాష్ట్ర కోర్టుఇచ్చిన తీర్పులపై వచ్చిన రివ్యూ పిటిషన్‌ను విచారణచేస్తున్నందున ప్రత్యేక విచారణ అవసరం లేదని తేల్చింది. అంతేకాకుండా బిల్కిస్‌బానో చేసిన ఒకేకోర్టు విచారణ అభ్యర్థనను కూడా సుప్రీంకోర్టు తిరస్కరించింది. గుజరాత్‌ప్రభుత్వం 11 మంది నిందితులను విడుదలచేసింది. 11 మందికి జీవితఖైదు విధించిన వీరిని ప్రభుత్వం విడుదలచేయడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తం అయ్యాయి. గుజరాత్‌లోని రిమిషన్ విధానంలో ఉన్న నిబంధనలకు లోబడి వీరిని విడుదలచేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. 2008లో ఆనాటికి ఉన్న ప్రభుత్వ రిమిషన్ నిబంధనలకు అనుగుణంగానే వీరిని విడుదలచేసామని గుజరాత్‌ప్రభుత్వం వెల్లడించింది.

# ఇసుక మాఫియా అరాచకం

## మహిళా ఆఫీసర్‌పై విచక్షణారహితంగా దాడి

**పాట్నా, ఏప్రిల్ 18:** బీహార్‌లో ఇసుక మాఫియా మరోసారి బరి తెగించింది. సోదాలకు వెళ్లిన మహిళా ఇన్స్‌పెక్టర్ సహా మైనింగ్ అధికారులపై ఇసుక అక్రమ తవ్వకాలకు పాల్పడుతున్న వారు విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డారు. రాళ్లు, కర్రలతో దాడి చేశారు.



ఇందుకు సంబంధించిన విడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఈ ఘటన బీహార్‌లోని పాట్నా జిల్లా బిహ్టాలో జరిగింది. ఇసుక మాఫియా లారీలలో ఓవర్ లోడింగ్ చేస్తున్నారని అధికారులకు సమాచారం అందించింది. వెంటనే పాట్నా జిల్లా మైనింగ్ విభాగం ప్రధానాధికారి కుమార్ గౌరవ్, ఇతర అధికారులు, సిబ్బందితో కలిసి రంగంలోకి దిగారు. పోలీసుల అండతో తనిఖీలు చేపట్టారు. రోడ్డుపక్కన లారీలు ఆపి సోదాలు చేస్తుండగా, ఇసుక మాఫియా సభ్యులు అక్కడకు పెద్దసంఖ్యలో చేరుకున్నారు. రాళ్లు, కర్రలతో మైనింగ్ ఆఫీసర్లు, పోలీసులపై దాడికి దిగారు. ప్రాణ భయంతో పోలీసులు సహా ఇతర అధికారులంతా పరుగులు తీశారు. ఈ ఘటనలో కుమార్ గౌరవ్‌తో పాటు మహిళా మైనింగ్ ఇన్స్‌పెక్టర్లు ఆమ్యా, ఫర్హీన్, మరికొందరు గాయపడ్డారు. ఈ ఘటన సమాచారం అందిన తర్వాత పోలీసు ఉన్నతాధికారులు రంగంలోకి దిగారు. మైనింగ్ ఆఫీసర్లపై దాడి చేసిన కేసులో 44 మందిని పోలీసులు అరెస్టు చేసి, 3 ఎఫ్‌ఐఆర్‌లు నమోదు చేశారు. 50 వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించిన మరిన్ని అరెస్టులు జరుగుతాయి. ఈ ఘటన వెనుక ఉన్న మాస్టర్ మైండ్‌ను పోలీసులు త్వరలోనే అరెస్ట్ చేస్తారు అని సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ రాజీవ్ మిశ్రా చెప్పారు. కాగా ఈ ఘటనపై బీహార్ ప్రభుత్వం దృష్టిసారించింది. దాడికి పాల్పడిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని సిఎం నితీశ్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించినట్లు ఆర్జేడీ నేత శివానంద్ తివారీ తెలిపారు.

# దండకారణ్యంలో కాల్పుల మోత.. మావోయిస్టు మృతి

**ఛత్తీస్‌గఢ్, ఏప్రిల్ 18:** ఛత్తీస్‌గఢ్ బీజాపూర్ జిల్లాలో మరోసారి ఎన్‌కౌంటర్ జరిగింది. బీజాపూర్‌లోని అటవీ ప్రాంతంలో మంగళవారం భద్రతా సిబ్బందితో జరిగిన కాల్పుల్లో ఒక మావోయిస్టు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఎన్‌కౌంటర్ తర్వాత ఇద్దరు మావోయిస్టులను అదుపులోకి తీసుకున్నామని, అందులో ఒకరు గాయపడినట్లు వెల్లడించారు. రాయ్‌పూర్‌కు 400 కిలోమీటర్ల దూరంలో ఉన్న నైమెడ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కచ్లవారి గ్రామ సమీపంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఉదయం 8 గంటలకు జిల్లా రిజర్వ్ గార్డ్ బృందం సెర్చింగ్ ఆపరేషన్‌లో ఉన్నప్పుడు ఎదురుకాల్పులు జరిగాయని బీజాపూర్ పోలీసు సూపరింటెండెంట్ ఆంజనేయ వర్ష్నే తెలిపారు. ఎదురుకాల్పుల తర్వాత ఘటనా స్థలం నుంచి ఒక మావోయిస్టు మృతదేహాన్ని భద్రతా సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు మావోయిస్టులను అదుపులోకి తీసుకోగా, వారిలో ఒకరు గాయాలపాలైనట్లు పోలీసులు చెప్పారు. గాయపడిన మావోయిస్టును ఆసుపత్రికి తరలిస్తున్నట్లు తెలిపారు.

# ప్రపంచదేశాల్లో 68.57 కోట్లకుచేరిన వైరస్ బాధితులు

## 68.43 లక్షలకు పెరిగిన మృతులు

**జెనీవా, ఏప్రిల్ 18:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. చిన్న చిన్నదేశాల్లో అయితే పలురకాల వేరియంట్లు వెల్లువలా పుట్టుకొస్తుండటంతో మరింత ఆందోళన ఎదురవుతోంది. ప్రపంచ వ్యాప్తంగా మంగళవారం నాటికి 68.57 కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.43 లక్షలమందిచనిపోయారు. మరో 39,485 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 65.85 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.04 కోట్లమందివరకూ ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో 24.83 కోట్లమందికిపైగా బాధితులుంటే వారిలో 20.35 లక్షలమంది చనిపోయారు. మరో 6408 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.41 కోట్లకుపైగా నమోదు కాగా మరో 21.67 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.60 కోట్లమందికికరోనాసోకి వారిలో 16.25 లక్షలమంది చనిపోయారు. మరో 6760 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.16 కోట్లకుపైగా నమోదుకాగా మరో 26.79 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం కరోనా కేసులు 21.60 కోట్లకుపైగా నమోదుకాగా 15.42 లక్షలమరణాలు సంభవించాయి. మరో 15,532 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.02 కోట్లవరకూ ఉంటే మరో 1.42 కోట్లమందికిపైగా ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగు తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.84 కోట్ల మందికిపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.53 లక్షల మంది చనిపోయారు. 10,166 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 6.65 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు.

# కర్నాల్ రైస్‌మిల్లు కూలి నలుగురు మృతి

## 20 మంది తీవ్రగాయాలు

**కర్నాల్(హర్యానా) ఏప్రిల్ 18:** హర్యానాలోని కర్నాల్‌ప్రాంతంలో ఒక రైస్‌మిల్లు కుప్పకూలిపోవడంతో నలుగురు వలసకార్మికులు చనిపోయారు. వీరంతా బీహార్‌నుంచి వచ్చినవారేనని తేలింది. మరో 20 మంది తీవ్ర గాయాలపాలయి ఆసుపత్రుల్లో చేరారు. హర్యానాల్లో కర్నాల్‌జిల్లాలోని తారోరి ప్రాంతంలోని మూడంతస్తుల రైస్‌మిల్ ఒక్కసారిగా మంగళవారం తెల్లవారుఝామున కూలిపోయింది. సుమారు 150 మంది కార్మికులు ఈభవనంలో ఉంటున్నారు. తెల్లవారుఝామును మూడు గంటలప్రాంతంలో ఈప్రమాదం సంభవించింది. కర్నాల్‌ఎస్‌పి మాట్లాడుతూ ఈ ప్రమాదంలో నలుగురుబీహార్ కార్మికులుచనిపోయారని, 20 మందికిపైగా గాయపడినట్లు ఎస్‌పి శశాంక్‌కుమార్ తెలిపారు. కర్నాల్ డిప్యూటి కమిషనర్ అనిష్‌యాదవ్‌మాట్లాడుతూ అందరూ ఒకే భవనంలో నివసిస్తున్నట్లు తెలిపారు. మొత్తంగా ఈ ప్రమాదంలో 24 మంది తీవ్రగాయాలపాలయ్యారు. 150 మంది వరకూ ఈ కట్టడంలో నివసిస్తున్నారు. కొందరు ఈప్రమాదంనుంచి తప్పించుకున్నారు. కిటికీలు బద్దలుకొట్టి కొందరు కిందకు దూకేసారు. ఈ భవన నిర్మాణంలోనే లోపాలున్నాయని, నిర్మాణ పరంగా భద్రత లేదని విచారణకు ఒక కమిటీని నియమించినట్లు ఎస్‌డిఎం, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు సభ్యులుగా ఉంటారన్నారు. ఈ సంఘటనపై వారే నివేదిక ఇస్తారన్నారు. కమిటీ నివేదిక వచ్చిన తర్వాత చట్టప్రకారం భవన యజమానిపై చర్యలు ఉంటాయన్నారు. ప్రస్తుతం భవనం శిథిలాలకింద చిక్కుకున్నవారిని బైటకు తీయడంతోపాటు శకలాలను అక్కడినుంచి తొలగిస్తున్నట్లు ఎస్‌డిఎం తెలిపారు.



# కాంగ్రెస్ బలోపేతానికి చర్యలు

## బిజెపికి చెక్ పెట్టేందుకు వ్యూహం

**బెంగళూరు, ఏప్రిల్ 18:** రాబోయే సార్వత్రిక ఎన్నికల నాటికి పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా కాంగ్రెస్ ప్రయత్నాలు చేస్తోంది. ఇందుకోసం కర్ణాటక ఎన్నికలను ఓ ప్రయోగశాలగా ఉపయోగించుకోవాలని భావిస్తోంది. ఇక్కడ పార్టీకి గెలుపు అవకాశాలు ఎక్కువ ఉన్నాయని పలు సర్వే సంస్థలు నిర్వహించిన సర్వేల్లో తేలడంతో ఇంకాస్త కష్టపడితే అధికారం తమదేనన్న ధీమా పార్టీ నేతల్లో కనిపిస్తోంది. దీంతో సౌత్ ఇండియాలో బిజెపికి చెక్ పెట్టడంతో పాటు రాబోయే సార్వత్రిక ఎన్నికల నాటికి బిజెపిని మరింత డిఫెన్స్‌లో పడేయాలని కాంగ్రెస్ యోచిస్తోంది. ఇందుకోసం కర్ణాటకలో అధికార బిజెపిని ఇరుకున పెట్టేలా పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రచారాన్ని ముమ్మరం చేస్తుంటే మరోవైపు పార్టీపరంగా వ్యూహాత్మక నిర్ణయాలు రాజకీయ వర్గాల్లో ఆసక్తిగా మారాయి. సోమవారం రాహుల్ గాంధీ కూడా కర్ణాటక ఎన్నికల ప్రచారంలో పాల్గొని కన్నడనాట కీలక హామీలు ఇచ్చిన విషయం విదితమే. తాము ప్రధాని నరేంద్ర మోడీలా తప్పుడు హామీలివ్వబోమని తమపై భరోసా ఉంచాలన్నారు. కాంగ్రెస్‌కు 150 సీట్లను గెలిపించి సంపూర్ణ మెజార్టీ ఇవ్వాలని ఓటర్లను కోరారు. అయితే రాహుల్ ఓ వైపు హామీలు ఇవ్వగా మరోవైపు హిమాచల్ ప్రదేశ్‌లోని కాంగ్రెస్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఏప్రిల్ 1వ తేదీ నుంచి పాత పెన్షన్ విధానం అమల్లోకి వచ్చిందని ఆ రాష్ట్ర సిఎం సుఖ్వీందర్ సింగ్ సుఖు తెలిపారు. గత యేడాది జరిగిన ఎన్నికల్లో ఓపిఎస్ అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీని ఇచ్చిందని ఇచ్చిన హామీ మేరకు తమ ప్రభుత్వం మాట నిలబెట్టుకుందని చెప్పారు. అయితే హిమాచల్ ప్రదేశ్ ఎన్నికల సమయంలోనూ కాంగ్రెస్ పార్టీ తాము అధికారంలో ఉన్న రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో హామీలపై కీలక ప్రకటనలు చేసింది. ఆ ప్రకటనలు హిమాచల్‌ప్రదేశ్‌లో పార్టీ గెలుపునకు దోహదపడ్డాయనే చర్చ జరిగింది. తాజాగా కర్ణాటక ఎన్నికల సమయంలోనూ హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ద్వారా తమ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేస్తుందనే విషయాన్ని ప్రజల్లోకి మరింత చేరువ చేయాలనే వ్యూహంతో హస్తం నేతలు ఉన్నట్లు తెలుస్తోంది.

మరోవైపు బిజెపి అసంతృప్తులనే పెద్ద ఎత్తున కాంగ్రెస్ ఆహ్వానిస్తోంది. దీంతో కన్నడనాట కాంగ్రెస్ పార్టీ రాబోయే సార్వత్రిక ఎన్నికల కోసం రాజకీయ ప్రయోగాలు చేస్తోందనే చర్చ జరుగుతోంది.

# ఒక్కరోజులో కరోనా కేసులు 7629, మృతులు 7

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,48,34,859

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఏప్రిల్18:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 7629కేసులు నమోదయ్యాయి. మృతి 7 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,48,34,859కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,42,42,474మంది కోలుకోగా 61,233మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,152కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.68 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,56,344కి చేరగా,80,01,778మంది వరకు కోలుకున్నారు.1,48,479మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,70,498కి చేరింది.అందులో 67,79,091మంది కోలుకున్నారు.71,693మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,82,425కి చేరింది.అందులో 40,40,185 మంది కోలుకున్నారు.40,336మంది మరణించారు.తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య36,02,736కి చేరింది.అందులో 35,61,350 మంది కోలుకున్నారు. 38,056 మంది మరణించారు.

# ఆ వార్తలన్నీ నిరాధారమే.. ఎలాంటి చర్చలు జరపలేదు

## ఎన్సీపి నేత మాజీ డిప్యూటి సిఎం అజిత్‌పవార్




**ముంబయి, ఏప్రిల్ 18:** నేషనల్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాజీ డిప్యూటి సిఎం అజిత్‌పవార్ తాను బిజెపితో కలిసి ప్రభుత్వ ఏర్పాటుచేసేందుకు సిద్ధం వచ్చిన వార్తల్లో వాస్తవం లేదని ఖండించారు. తన పార్టీలో కొందరు ఎమ్మెల్యేల సాయంతో తాను బిజెపితో జట్టుకట్టి సిఎం పదవిని అధిష్టించనున్నట్లు వచ్చిన వార్తల్లో నిజంలేదని ఆయన ఖండించారు. ఇది పూర్తిగా అవాస్తమని తాను ఇంతవరకూ మా పార్టీ ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులతో సమావేశానికి రావాలని ఇప్పటికీ పిలవలేదని ఆయన స్పష్టంచేసారు.

అలాగే బిజెపి మహారాష్ట్ర చీఫ్ చంద్రశేఖర్ బవాన్‌కులే కూడా ఈ ఊహాజనిత వార్తలను ఖండించారు. కాషాయం పార్టీ శిబిరం నిర్వహిస్తున్నట్లు వచ్చిన వార్తలు కూడా నిజంకాదన్నారు. శరద్‌పవార్ ఆధ్వర్యంలోని ఎన్‌సిపి ఇప్పటివరకూ తమతో ఎలాంటి చర్చలుజరపలేదన్నారు. బిజెపితో చేరడం కానీ, లేదా తమతో చర్చలుజరపడం కాని జరిగినట్లుతమకు ఎలాంటి సమాచారం లేదన్నారు. ఇలాంటి వార్తలుమహావికాస్ ఆగాఢీ కే నష్టం కలిగిస్తాయన్నారు. అజిత్ పవార్ తమతో ఇప్పటివరకూ ఎలాంటి చర్చలుజరపలేదన్నారు. శివసేన ఉద్ధవ్‌థాకరే విభాగం నాయకుడు రాజ్యసభ ఎంపి సంజయ్‌రౌత్ మాట్లాడుతూ ఇవన్నీ నిరాధారమైన ఆరోపణలన్నారు. అజిత్‌పవార్‌తో తాము మాట్లాడామని, ఇతర ఎన్‌సిపి నేతలతో కూడా మంగళవారం చర్చలుజరిపినట్లు తెలిపారు.

# ఇకపై గ్యాంగ్‌స్టర్లు ఏ ఒక్కరూ ఎవ్వరినీ హెచ్చరించలేరు!

## యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్ హెచ్చరిక

**లక్నో, ఏప్రిల్ 18:** యుపి శాంతిభద్రతలపై ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తొలిసారి గళం విప్పారు. గ్యాంగ్‌స్టర్ రాజకీయనేత ఆతిక్ అహ్మద్ ఆతని సోదరుడు అష్రాఫ్‌లు ప్రయాగరాజ్‌లో పోలీస్ కస్టడీలోనే హత్యకు గురయిన సంఘటన తర్వాత యుపి సిఎం యోగి మాట్లాడుతూ ప్రభుత్వం రాష్ట్రంలో గ్యాంగ్‌స్టర్లకు ఇక నూకలు చెల్లాయని కరడు కట్టిన నేరస్తులు ఇకపై వారికి నూకలు చెల్లినట్లే భావించాలన్నారు. ఇపుడు మాఫియా రాష్ట్రంలో ఎవ్వరినీ హెచ్చరించ లేవ న్నారు. యుపికి గతంలో వీరంతా ఒక ముప్పుగా ఉండేవారని ఇపుడు యుపియే వారికి ముప్పు లా తయారయిం దన్నా రు. యుపిలో ఏర్పాటుచేయతలపెట్టిన టెక్స్‌టైల్ పార్కుకు సంబంధించి కేంద్రం, యుపి ప్రభుత్వంమధ్య జరిగిన ఒప్పందం కార్యక్రమంలో పాల్గొన్న యుపి సిఎం యోగి మాట్లాడుతూ ఇన్వెస్టర్లకు పూర్తి భద్రత కల్పిస్తామని, వారి ఆస్తులు, పెట్టుబడులకు పూర్తి రక్షణ ఉంటుందని హామీ ఇచ్చారు. మీ వ్యక్తిగత భద్రతకు కూడా మేం పూచీగా ఉంటామని, మీ సొమ్ములకు భద్రత కల్పిస్తామన్నారు. ఉత్తరప్రదేశ్‌లో 2017నుంచి శాంతిభద్రతలు శరవేగంగా మెరుగుపడుతున్నాయన్నారు. ఇపుడు రాష్ట్రంలో శాంతిభద్రతలు కొనసాగుతున్నాయని, చట్టం పనిచేస్తోందన్నారు. 2017కు ముందు అధ్వాన్నంగా తయారయిందన్నారు. ఆతిక్, అష్రాఫ్‌ల హత్యతర్వాత సిఎం యోగిని విపక్ష పార్టీలు తీవ్రస్థాయిలో విమర్శిస్తూ ధ్వజమెత్తాయి. ఉమేష్‌పాల్ హత్యకేసులో వాంటెడ్ నిందితుడిగా ఉన్న అతిష్‌ను పట్టుకున్న పోలీసులు వారి కస్టడీలో ఉండగానే హత్యచేయడం శాంతిభద్రతల వైఫల్యానికి నిదర్శనమన్నారు. ఇకపై రాష్ట్రంలో ఏ ఒక్క గ్యాంగ్‌స్టర్;ఏ ఒక్క నేరగాడు కూడా ఎవ్వరినీ హెచ్చరించలేడని యోగి ప్రకటించారు. 2017కు ముందు యుపిలో దాడులు నిత్యకృత్యంగా జరిగాయని, 2012నుంచి 2017లో ఉత్తరప్రదేశ్‌లో సుమారు 700కిపైగా దాడులు, ఘర్షణలుజరిగాయన్నారు.



# ఉగ్రదాడుల భయంతోనే పాక్‌లో చైనా వ్యాపార సంస్థల మూసివేత

**ఇస్లామాబాద్, ఏప్రిల్ 18:** పాకిస్థాన్‌లో చైనా వ్యాపారాలు ప్రమాదంలో పడ్డాయి. అక్కడి ప్రజల్లో చైనా వ్యతిరేకత పెరగడంతో పోలీసులు రక్షణ కల్పించలేని పరిస్థితి నెలకొంది. ఇటీవల కరాచీలో చైనీయులు నిర్వహించే వ్యాపార సంస్థల్లో కొన్నింటిని తాత్కాలికంగా మూసి వేయించారు. ఈ సంస్థలపై ఉగ్రదాడులు జరుగనున్నాయన్న భయంతోనే ఈ నిర్ణయం తీసుకున్నారు. నెల క్రితం ఇస్లామాబాద్‌లోని తమ దౌత్య కార్యాలయంలో కొంత భాగాన్ని మూసివేయాలని చైనా నిర్ణయించింది. అంతేగాక పాక్‌లో నివసిస్తున్న చైనీయులకు అప్రమత్తంగా ఉండాలని బీజింగ్ సూచించింది. దాడులపై ముందస్తు నిఘా సమాచారంతోనే ఈ ఆదేశాలు జారీ చేసింది. చైనీయుల భద్రతకు పాక్ అధికారులు తగిన చర్యలు చేపట్టే వరకూ తమ వ్యాపార సంస్థలను మూసివేయాలని చైనా భావిస్తోంది. ప్రస్తుతం మూసివేతకు గురైనవాటిలో చైనా సూపర్ మార్కెట్, సముద్ర ఉత్పత్తుల కంపెనీలాంటివి ఉన్నాయి. ఈ సంస్థలు సింధ్ రాష్ట్ర చట్టాలకు అనుగుణంగా తగిన భద్రతా చర్యలు చేపట్టకపోవడం వల్లే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పాక్ అధికారులు చెబుతున్నారు. చైనీయుల భద్రత కోసం చర్యలు తీసుకోవాలని బీజింగ్ పలుమార్లు కోరింది.


# అతిక్ సోదరుల ఎన్‌కౌంటర్‌పై 24న విచారణ

## న్యాయవాది దాఖలు చేసిన పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన సుప్రీం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 18:** ఉత్తరప్రదేశ్‌లో గ్యాంగ్‌స్టర్‌రాజకీయ నేత ఆతిక్ అహ్మద్ ఆయన సోదరుడు హత్యపై దాఖలయిన పిటిషన్‌ను ఈనెల 24వ తేదీ విచారిస్తామని సుప్రీంకోర్టుప్రకటించింది. అంతేకాకుండా రిటైర్డ్ సుప్రీంకోర్టు న్యాయమూర్తి పర్యవేక్షణలో ఈ హత్యకేసును దర్యాప్తుజరిపించాలని ఆతిక్‌తరపు న్యాయవాది పిటిషన్ దాఖలుచేసారు.విశాల్ తివారి దాఖలుచేసిన ఈ పిటిషన్‌పై స్పందించిన సుప్రీంకోర్టు ఈనెల 24వ తేదీ విచారణచేస్తామని ప్రకటించింది. తివారి తన పిటిషన్‌లో స్వతంత్ర నిపుణుల కమిటీని ఏర్పాటుచేయాలని, ఆ కమిటీకూడా రిటైర్డ్ సుప్రీంకోర్టు న్యాయమూర్తిని ఛైర్మన్‌గా నియమించాలని కోరారు. పోలీస్ కస్టడీలో ఉండగానే ఆతిక్ సోదరులు హత్యకు గురికావడంపై సమగ్ర విచారణజరిపించాలనికోరారు. అంతేకాకుండా మొత్తం ఉత్తర్‌ప్రదేశ్‌లో 2017 నుంచి జరిగిన అన్ని ఎన్‌కౌంటర్లపైనా స్వతంత్ర దర్యాప్తు జరిపించాలని కోరారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ ఆధ్వర్యంలోని బెంచ్ తివారి అభ్యర్థనను ఈనెల 24వ తేదీ విచారిస్తామని ప్రకటించింది. శాంతిభద్రతల కట్టడిలో ఈతరహా చర్యలు ఎదురుకాకూడదని, ఎవ్వరూ చట్టాలను తమచేతుల్లోకి తీసుకోడానికి వీలులేదని, కేసుల్లో నిందితులు లేదా దోషులుగా ఉన్నవారిని కొందరు వ్యక్తులు హత్యచేయడాన్ని ఆమోదించడం ప్రజాస్వామ్య వ్యవస్థలో సమంజసం కాదన్నారు. నిందితులపై చర్యలు తీసుకునేందుకు చట్టాలున్నాయని విశాల్ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఇలాంటిచర్యలుప్రజాస్వామ్య వ్యవస్థకు ముప్పు వంటివన్నారు. ఇలాంటి సంఘటనలు పోలీస్ రాజ్యాన్ని శాసించడమేనని, చట్టం, న్యాయసూత్రాలను ఉల్లంఘించి వ్యవహరించడమేనని తివారి తన పిటిషన్‌లో వెల్లడించారు. రాష్ట్రంలో ఇప్పటివరకూ మొత్తం 183 ఎన్‌కౌంటర్లు జరిగాయని, ఉత్తరప్రదేశ్ స్పెషల్ డిజిపి ఈ విషయం స్వయంగా వెల్లడించారన్నారు. అలాగే బోగస్ ఎన్‌కౌంటర్లపైనా విచారణజరిపించాలని, సిబిఐ దర్యాప్తునకు ఆదేశించాలని కోరారు. 2020లో జరిగిన కాన్పూర్ బిక్రు ఎన్‌కౌంటర్‌పైనా విచారణ జరగాలన్నారు. ఈ ఎన్‌కౌంటర్‌లో వికాస్ దూబే ఆయన అను యాయులు మొత్తం పోలీస్ ఎన్‌కౌంటర్‌లో చని పోయారని, విచారణ కమిషన్ సాక్ష్యాలను నమోదు చేయాలేదని, అంతేకాకుండా తన విచారణ నివేదికను కూడా అందచేయలేదన్నారు.



కాన్పూర్‌లో వికాస్ దూబేపై చేసిన ఎన్‌కౌంటర్ సమయంలోనే తాను కోర్టునూశ్రయించానని, తిరిగి అదే తరహా ఎన్‌కౌంటర్‌లో అసద్, ఆతిక్‌అఉ హతమయ్యారన్నారు. ప్రైవేటు హంతకులు ఆతిక్ అహ్మద్, ఆదని సోదరుడు అష్రాప్‌లు పోలీస్ కస్టడీలో ఉండగానే హతమవడం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. హంతకులు, నిందితులకు శిక్షలు వేయడం అనేది న్యాయవ్యవస్థ పరిధిలోనిదన్నారు. చట్టానికి ఎవ్వరూ అతీతులు కాదన్నారు. ఇలాంటి బోగస్ ఎన్‌కౌంటర్లు శాంతిభద్రతలు పరిరక్షణలో చట్టవ్యతిరేకవిధానాలు అనుసరించేందుకు దోహదం చేస్తున్నాయని పిటిషనర్ వాదించారు.



# చైనాకు చెక్ పెట్టేందుకు

## అమెరికా నుంచి 400 క్షిపణులు కొననున్న తైవాన్

**తైపీ, ఏప్రిల్ 18:** అమెరికా నుంచి 400 హార్పూన్ క్షిపణులను తైవాన్ కొనుగోలు చేయనుంది. సముద్రంలో నౌకల్ని విధ్వంసం చేయడానికి ఈ క్షిపణులను వినియోగిస్తారు. చైనా ఆక్రమణ నుంచి కాపాడుకోవడానికి వీటిని వినియోగించే అవకాశం ఉన్నదని నిపుణులు చెబుతున్నారు. ఏప్రిల్ 7న 1.17 బిలియన్ డాలర్ల విలువైన క్షిపణుల కాంట్రాక్ట్ దక్కిందని పెంటగాన్(అమెరికా రక్షణశాఖ) ప్రకటించింది. కానీ, ఏ దేశం నుంచి వచ్చిందో మాత్రం వెల్లడించలేదు. తైవాన్ తగినంత స్వీయ రక్షణ సామర్థ్యం కలిగి ఉండేందుకు ఎల్లప్పుడూ సహకరిస్తామని అమెరికా తెలిపింది. మార్చి 2029 వరకు ఒప్పందం ప్రకారం క్షిపణుల సరఫరా పూర్తవుతుందని తెలిపింది. సైనిక ఆధునీకరణలో భాగంగా ఉపరితలం నుంచి ప్రయోగించే నౌక విధ్వంసక క్షిపణులను కొనుగోలు చేయాలని యోచిస్తున్నట్లు తైవాన్ రక్షణశాఖ 2020లో తెలిపింది. క్షిపణుల కొనుగోలు ఒప్పందం ప్రకారం కొనసాగుతుందని తైవాన్ రక్షణశాఖ ప్రతినిధి సన్‌లీఫ్యాంగ్ తెలిపారు. తైవాన్ ఇప్పటివరకూ నౌకలపై నుంచి ప్రయోగించే వెర్షన్‌ని కలిగి ఉంది. తైవాన్ అధ్యక్షురాలు త్సాయ్ ఇంగ్ వెన్‌కు అమెరికా స్పీకర్ కెవిన్ మెకార్తీ కాలిఫోర్నియాలో ఇటీవల ఆతిథ్యమిచ్చారు. చైనా నుంచి ముప్పు పొంచి ఉన్నందున ఆయుధాలను త్వరగా సరఫరా చేయాలని ఆ సందర్భంగా అమెరికాకు ఆమె విజ్ఞప్తి చేశారు.

# కాంగ్రెస్ ఎమ్మెల్యే కాన్వాయ్‌పై మావోల దాడి

**నయారాయ్‌పూర్, ఏప్రిల్ 18:** ఛత్తీస్‌ఘర్‌లోని కాంగ్రెస్‌ఎమ్మెల్యే కాన్వాయ్‌పై బీజాపూర్‌ప్రాంతంలో మావోయిస్టులు దాడిచేసారు. అయితే మావోలు జరిపిన కాల్పుల్లో ఏ ఒక్కరూ గాయపడలేదు. దాడినుంచి చాకచక్యంగా తప్పించుకోగలిగారనిపోలీసులు వెల్లడించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే విక్రమ్ మండవి పంచాయత్ సభ్యుడు పార్వతి కశ్యప్‌తోకలిసి కాన్వాయ్‌లో వెళుతుండగా మావోయిస్టులు ఈ దాడిచేసారు. మావోయిస్టులు రాష్ట్రంలో తరచూ ఎమ్మెల్యేలు, ఇతర రాజకీయనేతలే టార్గెట్‌గా దాడులు జరుపుతున్నట్లు పోలీసులు నిర్ధారించారు.

ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY
LENIN CENTRE, GOVERNORPET, VIJAYAWADA-520002(A.P.)
E Procurement Tender Notice
Tender cum-Reverse Auctioning or Reverse Tendering
NIT No.61/CE/ MAU61-US10HB(OTH)/31/2023-HB Dated: 15.04.2023
Name of Work: "Providing skywalk bridge between the existng High Court building (Interim Judicial Complex) and new building (14 Court Halls building) at AP High Court, Nelapadu" - Estimate Amount: Rs. 210.00 Lakhs.
The bid can be downloaded on AP e-procurement portal from 20.04.2023 to 04.05.2023 up to 14.00 Hrs. Due date for submission of Bid 04.05.2023 up to 15.00 Hrs, Technical bid opening 04.05.2023 @16.00 Hrs. For further details please refer to www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in
Sd/- Commissioner, APCRDA,Vijayawada

## స్వామిజీలు, దేవుళ్ల విషయంలో నీచరాజకీయాలు చేయకండి: వైవి సుబ్బారెడ్డి



**విజయవాడ, ఏప్రిల్18,ప్రభాతవార్త ప్రతినిధి:** వివేకా హత్యకేసులో సీబీఐ వ్యక్తిగతంగా వ్యక్తులను లక్ష్యంగా పెట్టుకుని విచారణ చేయడం ఎంత వరకు సమంజసమో ఆలోచించాలని టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి వ్యాఖ్యానించారు. ఆయన మంగళవారం వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ రెండు ప్రసార, ప్రచురణ మాధ్యమాల నిర్వాహకులు గత ప్రభుత్వ హయంలో అనేక అక్రమాలకు,అవినీతికి పాల్పడ్డాయన్నారు. వీటి యాజమాన్యాల్లో ఒకరి ఆర్థిక సంస్థపై విచారణ కొనసాగుతుందన్నారు. ఇటువంటి సంస్థల కథనాల ఆధారంగా సీబీఐ విచారణ నిర్వహించడం సరికా దన్నారు. ఇవేసంస్థలు వివేకా హత్య జరిగిన సందర్భంలో ప్రచారంలోకి తెచ్చి న కథనాలు భిన్నంగా ఉన్నాయన్నారు. ఈ కేసులో అన్ని కోణాల్లో విచారణ జరగాలన్నారు. సీబీఐ విచారణ పక్షపాత ధోరణిలో జరుగుతుం దన్నారు. అం తిమంగా ఈ కేసులో న్యాయం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి జగన్‌పై ఈ ప్రసార,ప్రచురణ మాధ్యమాలు బురదజల్లడానికి ప్రయత్ని స్తున్నాయ న్నారు. విపక్షనేత,ఆయన అనుకూలరీతిలో వ్యవహరించే ఈ మాధ్యమాల తీరును మొదటి నుంచి ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఇవి కేవలం ప్రజలకు సంక్షేమంఅందకుండా చేయాలనే దురుద్దేశంతో వ్యవహరిస్తున్నాయని ప్రజలు గ్రహిస్తున్నారన్నారు. విజయకుమార్ స్వామికి సంబంధించి పలు కట్టుకథలు అల్లుతున్నారన్నారు. ఒక ప్రముఖ ప్రచురణ,ప్రసారసంస్థకు చెందిన వ్యక్తి వియ్యంకుడి విమానంలోనే విజయకుమార్ స్వామి వాళ్ళ కార్యక్రమం కోసమే వచ్చారన్నారు. విజయకుమార్ స్వామిని తెచ్చుకున్నది మీరే, మీ ఆర్థికసంస్థపై ఆరోపణలు, కేసులవిచారణ నుంచి బయట వేయించుకునేందుకు తెచ్చుకున్నారా! అని ప్రశ్నించారు. మీరు చేస్తే దైవాశ్శీస్సులు, మేం చేస్తే లాబీయింగా? అని ప్రశ్నించారు. మీ ఇళ్ళలో మీ బంధువుల ఇళ్ళలో కార్యక్ర మాలకు,గృహ ప్రవేశాలకు విజయకుమార్ స్వామిజీని ఆహ్వానించారు. ఏ లాబీయింగ్ చేసారు? స్వామీజీలు,దేవుళ్ళ విషయంలో రాజకీయ లబ్ది కోసం నీచ రాజకీయాలకు పాల్పడవద్దని సుబ్బారెడ్డి వ్యాఖ్యానించారే.

### పైపులు, టమోటా కర్రలు, మామిడి చెట్లు దగ్ధం

## రూ.10లక్షలు పైగా ఆస్తి నష్టం





**తంబళ్లపల్లె, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:** వేసవి కాలంలో అగ్ని దేవుడు కన్నెర్ర చేసి దళితుల భూముల్లోని వస్తు సామగ్రి అగ్నికి ఆహుతై సుమారు రూ.10 లక్షలు పైగా ఆస్తి నష్టం సంభవించిన సంఘటన తంబళ్లపల్లె మండలం గుండ్లపల్లి పంచాయతీలో వెలుగు చూసింది. గుండ్లపల్లె పంచాయతీ ఎస్సీ దళితవాడకు చెందిన రైతులు తమ గ్రామానికి కి.మీ దూరంలో గత కొన్నేళ్ల క్రితం తమ పొలాల్లో ప్రభుత్వం వేసిన ఉమ్మడి బోర్లు కింద దళిత రైతులు ఉమ్మడి వ్యవసాయం చేసుకుంటూ జీవనోపాధి సోమవారం సాయంత్రం భారీ ఎత్తున ఆస్తి నష్టం జరగడంతో వారు లబోదిబోమంటున్నారు. సోమవారం సాయంత్రం గుర్తు తెలియని వ్యక్తులు పొలాల కటవులకు నిప్పు పెట్టారు. ఆ నిప్పు దావాలనంలా వ్యాపించి దళితుల భూములను చుట్టు ముట్టాయి. దళితవాడకు చెందిన మహిళా రైతు మంగమ్మకు చెందిన 10 మామిడి చెట్లు, నాలుగు టెంకాయ చెట్లు, బోరు పైపులు, ట్రాక్టరు లోడు టమోటా కర్రలు, డ్రిప్ వైర్లు, వరి గడ్డి వాములు బోరఉ మినహా మొత్తం కాలి బూడిదయ్యాయి. అదే విధంగా గ్రామానికి చెందిన వేమన్న, శేఖర్, రమేష్, శంకర్‌లకు చెందిన బోరు పైపులు, టమోటా కర్రలు, డ్రిప్ వైర్లు, వరి గడ్డి వాములు, బోరు మినహా మొత్తం వస్తు సామగ్రి మంటల్లో ఆహుతయ్యాయి. సోమవారం సాయంత్రం మంటలు ప్రభలుతున్నట్లు తెలుసుకున్న దళిత రైతులు హుటాహుటిన తమ భూముల దగ్గరికి తరలివెళ్లి మంటలను ఆర్పడానికి చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. ఏళ్ల తరబడి బోరు కింద వ్యవసాయంతో జీవనం సాగించే వీరికి ఈభారీ నష్టంతో రిక్తహస్తాలతో మిగిలారు. అగ్ని ప్రమాదంతో పూర్తిగా నష్టపోయిన దళిత రైతులను ప్రభుత్వం అన్ని విదాలా ఆదుకోవాల్సిన అవసరం ఉందని బాధితులు, పలువురు ప్రజలు కోరుతున్నారు.

**అగ్నిప్రమాదం మా దృష్టికి వచ్చింది : తహసీల్దార్ కళావతి**

మండలంలోని గుండ్లపల్లి పంచాయతీలో జరిగిన అగ్ని ప్రమాదం వల్ల తీవ్ర నష్టం వాటిల్లినట్లు తమ దృష్టికి వచ్చిందని అయితే వారిని ఆదుకోవడం మా పరిధిలో లేదని ఆమె బాధను వ్యక్తం చేశారు.



## ఎస్ఆర్ఎం స్పోర్ట్స్ ఫెస్ట్ క్రికెట్ విజేత ఆర్‌విఆర్

### 3రోజుల పోటీలకు హాజరైన 700మంది క్రీడాకారులు

**మంగళగిరి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త :** ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో ఈనెల 15న ప్రారంభమైన జాతీయస్థాయి ఉద్గమ్ స్పోర్ట్స్ ఫెస్ట్ (క్రీడా సంబరాలు) ఘనంగాముగిశాయి. ఏపి తెలంగాణ రాష్ట్రాలకు చెందిన 14యూనివర్సిటీలు,ఇంజనీరింగ్ కాలేజీల నుండి సుమారు 700మంది క్రీడాకారులు పోటీలకు హాజరయ్యారు. విజేతలకు ప్రశంసా పత్రాలతో పాటు షీల్డులను ప్రదానం చేశారు. యూనివర్సిటీ వైస్‌చాన్సలర్ ఆచార్య మనోజ్ కె అరోరా, ప్రొ వైస్‌చాన్సలర్ డి.నారాయణరావు, రిజిస్ట్రార్ డాక్టర్ ప్రేమ్‌కుమార్, స్పోర్ట్స్ డైరెక్టర్ డాక్టర్ విజయకుమార్‌లు విజేతలకు షీల్డులను ప్రధానం చేశారు.

**విజేతల వివరాలు:**

ఏపి ఎస్ఆర్ఎం నిర్వహించిన ఉద్గమ్ క్రీడా సంబరాల్లో ఎస్ఆర్ఎంతో పాటు కెఎల్‌యు, విజ్ఞాన్, పిబి సిద్దార్థ, వివిఐటి, విట్ ఏపి, ఆర్వీఆర్జెసి, గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాలతో పాటు తెలంగాణకు చెందిన పలు కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు. పురుషుల క్రికెట్ పోటీల్లో ఆర్వీఆర్జెసి, ఏపి ఎస్ఆర్ఎంలు ప్రధమ, ద్వితీయ స్థానాలను కైవశం చేసుకున్నాయి. పురుషుల ఫుట్‌బాల్ పోటీల్లో కేఎల్‌యు, ఎస్ఆర్ఎం యూనివర్సిటీల జట్లు విజేతలు కాగా, వాలీబాల్ పోటీల్లో ఎంఐసి ఇంజనీరింగ్ కాలేజీ, ఎస్ఆర్ఎంలు మొదటి రెండు స్థానాలను కైవశం చేసుకున్నాయి. అదేవిధంగా మహిళల వాలీబాల్ పోటీల్లో ఎస్ఆర్ఎం ఈసి విన్నర్స్ కాగా, ఎస్ఆర్ఎం జట్టు రన్నర్స్‌గా నిలిచింది. అథ్లెటిక్స్ పోటీల్లో ఏపి ఎస్ఆర్ఎం, కేఎల్‌యు లు అన్నింటా పోటీ పడ్డాయి. పురుషుల ఫుట్‌బాల పోటీల్లో కేఎల్‌యు విద్యార్థులు అద్భుతమైన క్రీడా ప్రతిభను చూపారు. విజేతలకు యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య మనోజ్ కుమార్ బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో డిన్ డాక్టర్ విష్ణుఫథ్, కమ్యూనికేషన్స్ డైరెక్టర్ పంకజ్ బల్వేరియా తదితరులు పాల్గొన్నారు.

# సంతోష్ నాయక్ మృతిపై పూర్తి విచారణ జరుపుతాం

### ఎస్.టి కమిషన్ చైర్మన్ రవిబాబు వెల్లడి

**శ్రీశైలంప్రాజెక్టు,ఏప్రిల్18,ప్రభాతవార్త:** గిరిజనుడైన సంతోష్‌నాయక్ మృతిపై పూర్తి స్థాయిలో విచారణ జరుపుతామని ఏపి రాష్ట్ర ఎస్.టి కమీషన్ చైర్మన్ కుంభ రవిబాబు వెల్లడించారు. మంగళవారంనాడు సంతోష్ నాయక్ మృతిపై సమగ్రస్థాయిలో విచారించేందుకు ఎస్.టి కమీషన్ చైర్మన్ కుంభ రవిబాబు, సభ్యులు శంఖర్‌నాయక్ శ్రీశైలంకు వచ్చారు. ఈ సం దర్బంగా వారికి అతిది గృహం వద్ద శ్రీశైలం దేవస్థానం ఈఓ ఎస్.లవన్న, ఆత్మకూరు ఆర్‌డిఓ ఎన్.దాసు, శ్రీశైలం మండలం తహశీల్దార్ రాజేంద్రసింగ్, ఐటిడిఏ





అధికారులతో సమీక్షిస్తున్న చైర్మన్ కుంభ రవిబాబు, మృతుడి తల్లి,తండ్రిని పరామర్శిస్తున్న చైర్మన్

ఏపిఓ మురళీధర్, చెంచులక్ష్మి సొసైటి వ్యవస్థాపకులు బలమూర్ పరమేశ్వర్ తదితరులు పూల బోకేలతో, శాలువాలతో సత్కరించి ఆహ్వానం పలికారు. తదుపరి చైర్మన్ సంతోష్‌నాయక్ మృతికి గల కారణాలపై శ్రీశైలందేవస్థానం ఈఓ ఎస్.లవన్న, శ్రీశైలం మండల తహ శీల్దార్ రాజేంద్రసింగ్, శ్రీశైలంప్రాజెక్టు అసుపత్రి వైద్యులు రజిని, సర్కిల్ ఇన్స్‌పెక్టర్ దివాకర్‌రెడ్డి, ఐటిడిఏ ఏపిఓ మురళీధర్‌తో సమావేశం నిర్వహించి వివరాలు అడిగితెలుసుకున్నారు. తదుపరి మృతుని తల్లి, తండ్రిని కలుసుకోని వారిని పరామర్శించి వివారాలు అడిగితెలుసుకున్నారు. ఈ సందర్బంగా చైర్మన్ కుంభ రవిబాబు విలేఖర్లతో మాట్లడుతూ గిరిజనుడు హత్యకాబడి అరచాకాలు సృష్టిస్తున్న కొందిమంది వ్యక్తులను కేసును నీరుకార్చే విధంగా పోలిసులు వ్యవహరించడం అనేది చాల దురదృష్టకరం అని అన్నారు. ఈ విషయంను రాష్ట్ర ఎస్.టి కమీషన్ చాల సీరియస్‌గా తీసు కోవడం జరుగుతుందని చెప్పారు. ఈ కేసు విషయంలో దర్యాప్తు అదికారిగా విచారణకు హాజరు కావలసిన డి.ఎస్.పి హాజరుకాకపోవడంపై పోలిస్‌శాఖ వారిపై చైర్మన్ మండిపడ్డారు. సంతోష్ నాయక్‌ని కోట్టి చంపేసి ఉరివేసినట్లు చాల సాక్ష్య ఆదారాలు కనిపిస్తున్నాయని తెలిపారు. పోలిస్‌శాఖవారు చేప్పే ఆదారాలు ఒక్కటి కూడా నిరిపించే విధంగా లేవన్నారు. మృతుడికి ఒంటి నిండ గాయాలున్నాయని, తలపై బలమైన గాయం అయిందని ఉరి వేసుకున్న వ్యక్తికి ఈ విధంగా గాయలు ఎందుకు అవుతాయని సిఐ దివాకర్‌రెడ్డిని ప్రశ్నించారు. ఒక గిరిజనుడు చనిపోయిన తరువాత ఆ తల్లి,త ండ్రులు పిర్యాదు చేస్తే ఎఫ్.ఐ.ఆర్‌లో ఎస్.సి,ఎస్.టి కేసు నమెదు చేయాలి వెంటనే అరెస్ట్ చేయాలి ఇవేమి జరగలేదు అన్నారు. కేసు నమొదు చేసి తరువాత విచారణ జరపాలి రిపోర్టు ఆదారంగా తరువాత జరిగే చర్యలను ఉపక్రమించాలని వ్యాక్యనించారు. ఈ విషయంపై జిల్లా ఎస్.పి తో కూడా మాట్లడటం జరిగిందని తెలిపారు. వారికి కూడా చెప్పాము విచారణలో ఎటువంటి తప్పిదం జరిగినా రాష్ట్ర ఎస్.టి కమీషన్ చూస్తు ఊరుకుండదని తెలిపారు. ఎందుకంటే గిరిజనులకు సంబందించి రాజ్యాంగ పరమైన హక్కులను కాపాడడమే కాకా గిరిజనుల జీవితాలను కాపాడడం ఈ కమీషన్ యొక్క ప్రదానమైన భాధ్యత అని వివరించారు. అదే విధంగా పోలిస్ ఆదికారులు ఎవరైతే ఈ కేసును తప్పుదోవపట్టించేందుకు ప్రయత్నం చెస్తున్నారో వారిపై కూడా తప్పకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కన్నారు. డాక్టర్లు ఇచ్చిన నివేదిక చాల స్పష్టంగా ఉందని తెలిపారు. అయినసరే పోలీస్‌శాఖ వారు మాత్రం వితండవాధం చెస్తు ఉరి వేసుకోని సంతోష్‌నాయక్ చనిపోయాడని మాట్లడటం చాల బాధకరం అని అన్నారు. ఈ విషయంపై స్థానిక ఎస్.ఐ, సి.ఐ, డి.ఎస్.పికి మొత్తంకు కూడా కమీషన్ నోటిసులు జారీ చేయడం జరుగుతుందని అన్నారు. తప్పు చేసినటువంటి వారిని ఎవ్వరిని వదిలిపెట్టమని, సంతోష్‌నాయక్ మృతికి కారకులైన వారిని ఎవ్వరైతే ఉన్నారో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునే వరకు వదిలిపెట్టమని, అలాగే ఈ కుటుంబానికి తగిన న్యాయం జరిగే వరకు తప్పకుండా చర్యలు తీసుకొవడం జరుగుతుందని చెప్పారు. అదే విధంగా ఈ కేసుపై ప్రత్యేకంగా విచారణ టీంను వేసి దర్యాప్తు చేయాలని జిల్లా ఎస్.పిని కొరడం జరిగిందని తెలిపారు. ఈక్రమంలోనే మృతుని కుటుంబానికి ఒకరికి ఉధ్యోగం ఇప్పించేందుకు ప్రయత్నం చేయడం జరుగుతుందని, తప్పకుండా ఉధ్యోగం ఇప్పిస్తామని, చట్టప్రకారం డాక్టర్స్ ఇచ్చిన నివేదిక తరువాత చట్ట ప్రకారం దోషులు తెలితే ఈ కుటుంబానికి ఎనిమిదిన్నర లక్షాల రూపాయాలు, వ్యవసాయ భూమి, ఇండ్లు, అన్ని కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని వెల్లడించారు. ఇందుకు సంబందించి తల్లి, తండ్రులు, సాక్ష్యులుగా ఉన్నా గ్రామ పెద్ద మనుషులు వస్తే పూర్తి స్థాయిలో విచారణ జరుగుతుందన్నారు.

## ఉండవల్లి కొండ అక్రమ తవ్వకాలపై టిడిపి నాయకుల ఆందోళన

**మంగళగిరి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఇంటికి కూతవేటు దూరంలోనే యధేచ్ఛగా మైనింగ్ అక్రమాలకు పాల్పడటంపై మంగళగిరి టిడిపి నాయకులు ఉండవల్లి క్వారీని ముట్టడించారు. తాడేపల్లి మండలం, ఉండవల్లి గ్రామంలోని ఎస్సీకాలనీ సమీపంలోనే కొండ అక్రమ తవ్వకాలపై మంగళగిరి నియోజకవర్గ టిడిపి ఆధ్వర్యంలో మంగళవారం పెద్ద ఎత్తున కొండ వద్ద భైఠాయించి ఆందోళన చేపట్టారు. మట్టిమాఫియా ఆర్కే వెంటనే రాజీనామా చేయాలంటూ నినాదాలు చేశారు. ఉండవల్లి క్వారీ వద్ద మండుటెండను సైతం లెక్కచేయకుండా టిడిపి నేతలు ఆందోళనకు దిగారు. అనంతరం టేపుతో అక్రమ తవ్వకాలను కొలిచారు. రెవెన్యూ అధికారులు కొండవద్దకు వచ్చి క్వారీకి సంబంధించిన అనుమతులు ఉంటే చూపించండి లేకుంటే జేసిబీలు, లారీలను జప్తుచేసి కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అయినప్పటికీ అధికారులు రాకపోవడంతో అక్కడే టెంట్ వేసుకొని ఆందోళనను ఉధృతం చేశారు. దీనితో అక్కడకు చేరుకున్న రెవెన్యూ అధికారి ఆర్ఐని క్వారికి సంబంధించిన ఆధారాలు లేవని ఆ వివరాలు మున్సిపల్ అధికారుల దగ్గర ఉంటాయని బదులివ్వడంతో అక్కడ ఉన్నవారందరూ ఒక్కసారిగా అవాక్కయ్యారు. రెవెన్యూ అధికారుల వద్దకూడా క్వారీకి సంబంధించిన ఆధారాలు లేవని బదులివ్వడం, మండల రెవెన్యూ అధిపతి ఎమ్మార్వో క్వారీ వద్దకు రాకుండా మొఖం చాటేయడం పట్ల టిడిపి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం క్వారీ వద్దకు పెద్దఎత్తున టిడిపి కార్యకర్తలు చేరుకోవడంతో అక్కడ ఉద్రిక్తత నెలకొంది. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు ఆందోళన కారులను బలవంతంగా అరెస్టుచేసి రెండు వాహనాల్లో పెదకాకాని, దుగ్గిరాల పోలీస్టేషన్లకు తరలించారు. మహిళలను సైతం బలవంతంగా వాహనంల్లోకి ఎక్కిం చి స్టేషన్‌కు తరలించారు. మధ్యాహ్నం తర్వాత అందర్నీ విడుదల చేశారు. నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య, గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరవు, రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవిలు మాట్లాడుతూ తాడేపల్లి తహసీల్దార్ గ్రావెల్ దోపిడిపై సమాధానం చెప్పకపోతే రేపు అనగా బుధవారం తాడేపల్లి తహసీల్దార్ కార్యాలయం ముట్టడిస్తామన్నారు. తర్వాత కూడా అధికారులు స్పందించకపోతే మరో 3రోజుల్లో ఉమ్మడి గుంటూరు జిల్లా టిడిపిఆధ్వర్యంలో కలెక్టర కార్యాలయం ముట్టడిస్తామని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి , తన అనుచరులు కొండను రెండేళ్ళనుండి అక్రమంగా తవ్వి మట్టి, గ్రావెల్‌ను పెద్దపెద్ద లారీలతో తరలించి కోట్లాది రూపాయలను అక్రమంగా ఆర్జిస్తున్నారని మండిపడ్డారు. సీఎం ఇంటికి కూతవేటు దూరంలో పెద్దఎత్తన మైనింగ్ జరుగుతున్న అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయం అన్నారు. ఒక్కొక్క లారీలో 30నుంచి 40టను ల వరకు మట్టిని తరలించి రూ.15వేలకు అమ్ముతున్నట్లు చెప్పారు. ప్రభుత్వానికి సెస్ కట్టకుండా ప్రతిరోజు వందలాది లారీల ద్వారా మట్టిని తరలంచి అక్రమ సంపాదనకు పాల్పడుతున్నటుల ఆరోపించారు. కొండ వద్ద 1000మీటర్లు పైగా ఇష్టానుసారంగా తవ్వేయడంతో పెద్దపెద్ద గొయ్యిలు చెపల చెరువులను తలపిస్తునాన్నయన్నారు. ఈ గోయ్యిలో నీరు చేరడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. ప్రతిరోజు వందలాది లారీలు తిరగడంతో గ్రామస్థులు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నట్లు తెలిపారు. ప్రజల పక్షాన ఉంటూ క్వారీ నిలుపుదల చేసి వారిని అరెస్టు చేసే వరకు పోరాటాన్ని ఉధృతం చేస్తామని పేర్కొన్నారు.

# రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా అంతర్గత బదలీలు

### - అస్తవ్యస్తమౌతున్న పరిపాలన - ఇలా అయితే విధినిర్వహణల్లో పారదర్శకత ఉంటుందా?

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 18 ప్రభాతవార్త**

శ్రీకాళహస్తీశ్వరాలయ పరిపాలన రోజు రోజుకు ఒక్కొక్క సంచలనం సృష్టిస్తుంది. ఆంధ్ర రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా శ్రీకాళహస్తీశ్వరాలయంలో నెలకొక మారు బదలిలు చోటు చేసుకుంది. సాధారణంగా ఏ ఆలయంలో అయినా ఏడాదికో రెండేళ్ళకో ఓ సారి అంతర్గత బదిలీల సంప్రదాయంఉంది. కానీ శ్రీకాళహస్తీశ్వరాలయంలో 15 రోజులకొక మారు పరిపాలనా సౌలభ్యం కోసమని బదిలీలు చేయటం చర్చనీయాంశంగా మారింది. ఒక్కొక సీటు ఉంటేనే పనులు అంతంత మాత్రం: ఒక్కొక్క సీటులో ఒక్కరు పని చేస్తుంటే అంతంత మాత్రంగా ఉంటుంది. అయితే ఒక్కొక్కరికి బహుబాధ్యతలు అప్పగిస్తే ఏ పనికీ న్యాయం చేయని స్థితి చోటు చేసుకుంటుందని చర్చ జరుగుతుంది. అయితే పలుకుబడి ఉంటే ఒక్కొక్క సీటు లేకుంటే వెట్టి చాకిరి పరిస్థితి చోటు చేసుకుంది. ముఖ్యంగా శ్రీశైలం నుంచి వచ్చిన వారిపై పని భారం పెరుగుతుంది. దాంతో వారు స్వామీ మేము పని చేయలేం సెలవులో వెళతాము అని ఇటకు మొరబెట్టుకుంటున్నారు.

శ్రీకాళహస్తీశ్వరాలయంలో వారానికి, 15రోజులకు, నెలకొక మారు బదిలీలు చేస్తున్నారు. అయితే పరిపాలనా నిర్వహణ, పారదర్శకత, జవాబుదారితనం, క్రమశిక్షణ పేరుతో బదిలీల జాతర సాగుతుంది. ఏ దేవస్థానంలో అయినా మూడు నెలలకొకమారు ఆర్నెల్ల కొక మారు బదిలీలు చేయటం ఆనవాయితిగా మారింది. అయితే ఇలా చేస్తే పరిపాలన సజావుగా సాగుతుందా? అనే చర్చ చోటు చేసుకుంది. దేవాలయాల్లో అందరికి సమ న్యాయం, నీతి, నిజాయితి అంటూ మన పూర్వీకులు చెబుతారు. అయితే శ్రీకాళహస్తీశ్వరాలయంలో పలుకుబడి ఉంటే ఒకే డ్యూటీ' లేదంటే బహుడ్యూటీలు నిర్వహిస్తున్నారు. నేడు ఒక్కొక్క ఉద్యోగి 3 నుంచి 6 బాధ్యతలు నిర్వహిస్తున్నారు. దాంతో పలువురు ఉద్యోగులు



పరిపాలనా భవనం

ఇక్కడ విధులు నిర్వహించలేక సెలవుల మీద వెళ్ళి వారు కొందరు అయితే కోర్టును ఆశ్రయించిన శ్రీశైలం ఉద్యోగులు కోర్టు ఉత్తర్వులతో తమ స్వస్థలానికి వెళ్ళటానికి ప్రయత్నాలు చేసుకుంటున్నారు. ఇప్పటికే గత ఏప్రిల్‌లో సాధారణ బదిలీల్లో శ్రీశైలం నుంచి 22 మంది రాగా ఇక ఇక్కడ నలుగురు మాత్రమే మిగిలారు. వారు కూడా వెళ్ళటానికి కోర్టు ఉత్తర్వులను ఉపయోగించుకుంటున్నట్లు చర్చించు కుంటున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఉద్యోగుల పరిస్థితి పరిశీలిస్తే ఒక్కొక్కరు ఎన్ని బాధ్యతలు నిర్వహిస్తున్నారనేది అర్థమౌతుంది. ఇక్కడ పని చేస్తున్న సూపరింటెండెంట్ ఆరుసీట్లను పర్యవేక్షించాల్సి వస్తుంది. అదనంగా మరో రెండు సీట్లు అప్పగించారు. ఒక ఉద్యోగి ఇన్ని బాధ్యతలు నిర్వహించగలరా? ఏ సీటుకు అయినా న్యాయం చేయగలరా? అనేది చర్చనీయాంశంగా మారింది. మరో సూపరింటెండెంట్ కు టెంపుల్, సిఎస్ఓ, అన్నదానం, లడ్డు పోటు పర్యవేక్షణ ప్రస్తుతం అదనంగా మరో మూడు బాధ్యతలు అప్పగించారు. ఒకదానికొకటి సంబంధం లేని బాధ్యతలు ఎలా నిర్వహిస్తారు. మరో సూపరింటెండెంట్‌కు పే బిల్స్, మింట్ నిర్వహిస్తుండగా అదనంగా స్కిట్, నర్సింగ్ స్కూల్ బాధ్యతలను అప్పగించారు. ఇంకోక సూపరింటెండెంట్‌కు ఎనిమిది సీట్లతోపాటు మరో మూడు బాధ్యతలు అప్పగించారు. ఒక సీటు నిర్వహించటానికే సమయం చాలని రోజుల్లో ఒక్కొక్కరికి ఐదారు సీట్లు కేటాయిస్తే వారు ఏ డ్యూటీ అయినా సమర్థవంతంగా పని చేయగలరా? న్యాయం చేయగలరా? అని చర్చించుకుంటున్నారు. దాంతో ఆలయంలో పనుల నిర్వహణలో జాప్యం చోటు చేసుకుంటుంది. జూనియర్ అసిస్టెంట్లను పట్టుమని రెండుమూడు నెలలు కూడా ఒక సీటులో పని చేయనివ్వటం లేదు. దాంతో ఎక్కడి పనులు అక్కడ నిల్చి పోతున్నాయి.

# 2030నాటికి దేశంలో 6జి సేవలు - కేంద్రమంత్రి చౌహాన్



**తిరుపతి,ఏప్రిల్ 18ప్రభాతవార్తప్రతినిధి:** దేశీయ పరిజ్ఞానాన్ని ఉపయోగించి 2030సంవత్సరం నాటికి దేశంలో 6జి బిఎస్ఎన్ఎల్ సేవలు అందుబాటులోకి తీసుకువస్తామని కేంద్ర ప్రసారసమాచార శాఖలమంత్రి దేవుసిన్హ్ చౌహాన్ తెలిపారు. కేంద్రపథకాలకు, నిధులకు ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పెద్దపెద్ద ఫోటోలు వేసుకుని సొంత పథకాలుగా ప్రచారం చేసుకుని లబ్ధిపొందుతున్నారని విమర్శించారు. కేంద్రపథకాల నిధులను పూర్తిగా దారిమళ్ళించి అవినీతికి పాల్పడుతున్నారని దుయ్యబట్టారు. దేశంలో ఎక్కడా లేని విధంగా వాలంటీర్ల వ్యవస్థను తీసుకువచ్చి ప్రభుత్వ ధనాన్ని దోచిపెడుతున్నారని మండిపడ్డారు. వైసిపి పార్టీ నేతలకు, కార్యకర్తలకు తొత్తులుగా వ్యవహరిస్తున్న వాలంటీర్లు ప్రజలను తీవ్ర స్థాయిలో భయాందోళనకు గురిచేస్తున్నారని అన్నారు. క్రిందిస్థాయిలో ప్రభుత్వ వ్యవస్థలను నిర్వీర్యం చేసిన ఘనత సిఎం జగన్మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథం నుంచి దివాళాస్థాయికి దిగజారిందని ఎద్దేవాచేశారు. దేశంలో అన్ని రాష్ట్రాల తరహాలోనే ఏపి కేంద్ర నిధులను, పథకాలను సద్వినియోగం చేసుకుని ప్రజా సంక్షేమానికి కృషి చేయాలన్నారు. లేదంటే ఏపి ప్రజలు భారీ మూల్యంచెల్లించకతప్పదని కేంద్రమంత్రి హెచ్చరించారు. తిరుపతినగర పర్యటనకు వచ్చిన ఆయన తిరుపతిలో మీడియాతో మాట్లాడారు.



## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి

### రైల్వేలో ఘనంగా అంబేద్కర్ 132వ జయంతి

**గుంతకల్లు రైల్వే, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:** దేశానికి.. దేశ అభ్యున్నతికీ దిశా నిర్దేశం చేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు రైల్వేలో ఘనంగా జరిగాయి. దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజనల్ పర్సనల్ బ్రాంచి ఆధ్వర్యంలో, స్థానిక రైల్వే ఇన్స్టిట్యూట్‌లో ఆడంబరంగా జరిగిన కార్యక్రమంలో డాక్టర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకల సందర్భంగా డిఆర్ఎం కె.వెంకటరమణారెడ్డి, అదనపు డిఆర్ఎం సూర్యనారాయణ, ఆయా విభాగాలకు చెందిన సంబంధిత ఉన్నతాధికారులు జయ , ప్రశాంత్‌కుమార్, కుందా ప్రదీప్‌బాబు, అక్కిరెడ్డి, పుష్పరాజ్, మంగాచార్యులు తదితరులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాలులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నాటి వ్యవస్థలో ఆయన ఎదుర్కొన్న కష్టాలను కూలంకుషంగా వివరించారు. అణగారిన వర్గాల అభ్యున్నతికై తన జీవితాన్నే అంకితం చేసిన గొప్ప త్యాగశీలి డాక్టర్ అంబేద్కర్ అని పేర్కొంటూ అంబేద్కర్ చూపిన బాటలో పయనిచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రైల్వేపై అధికారుల వీడియో కాన్ఫరెన్స్, బ్రద్రత, సమీక్ష సమావేశాల కారణంగా సమావేశం ఆలస్యంగా ప్రారంభం కావడంపై రైల్వే కార్మిక సంఘాలు తమ అసంతృప్తిని వ్యక్తం చేశాయి. సమావేశంలో రైల్వేలోని అన్ని విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రూ.35 కోట్లతో లంబసింగి గిరిజన ఫ్రీడం ఫైటర్స్ మ్యూజియం

### ప్రభుత్వ ప్రధాన కారదర్శి డా.కెఎస్.జవహర్‌రెడ్డి

**సచివాలయం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని అల్లూరి సీతారామరాజు జిల్లా లంబసింగిలో సుమారు రూ.35 కోట్ల అంచనాలతో నిర్మిస్తున్న గిరిజన స్వాతంత్ర్య సమరయోధుల మ్యూజియం నిర్మాణాన్ని డిశంబరు నెలఖరులోగా పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార దర్శి డా.కెఎస్.జవహర్‌రెడ్డి తెలిపారు. దేశ వ్యాప్తంగా గిరిజన స్వాతంత్ర్య సమరయోధుల మ్యూజియంల నిర్మాణాల ప్రగతిపై మంగళవారం ఢిల్లీ నుండి ప్రధానమంత్రి సలహాదారు అమిత్‌ఖేర్ వివిధ రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార దర్శులతో వీడియో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న సిఎస్ జవహర్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ మాచింగ్ గ్రాంటు రూ.15 కోట్లు సిఎస్ఎస్ స్కీమ్ గ్రాంటుతో పాటు రాష్ట్ర గిరిజన సంక్షేమ బిల్డింగ్ నిధులు కలిపి సుమారు రూ.35 కోట్లల అంచనాలతో లంబసింగిలో చేపట్టిన ఫ్రీడం ఫైటర్స్ మ్యూజియం నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని వివరించారు. డిశంబరు నెలాఖరు నాటికి పనులను పూర్తి చేసేందుకు అవస రమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఇంటర్నల్ రోడ్లు, నీటి సరఫరా పనులు ప్రగతిలో ఉన్నాయని సిఎస్ వివరించారు. ఈ ఫ్రీడం ఫైటర్స్ మ్యూజియం ఏర్పాటు పనులు నాలుగు కాంపొనెంట్లలో జరుగుతున్నాయ న్నారు. ట్రైబల్ హట్‌తో కూడిన రెస్టారెంట్, ఎంట్రెన్స్ ప్లాజా, యాంపీ థియే టర్, మ్యూజియం, హార్డ్ స్కేపింగ్, ల్యాండ్ స్కేపింగ్ గోడ వంటి పనులు వేగంగా జరుగుతున్నట్లు ప్రభుత్వ ప్రధాన కారదర్శి డా.కె.ఎస్.జవహర్‌రెడ్డి, ప్రధానమంత్రి సలహాదారు అమిత్‌ఖేర్‌కు వివరించారు. ఈ సమావేశంలో ప్రధానమంత్రి సలహాదారు అమిత్‌ఖేర్ మాట్లాడుతూ వివిధ రాష్ట్రాల్లో మం జూరైన గిరిజన స్వాతంత్ర్య సమరయోధుల మ్యూజియంల నిర్మాణాలను సకా లంలో పూర్తిచేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులను కోరారు. ఈ సమా వేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్ భార్గవ, గిరిజన సంక్షేమ శాఖ కార్య దర్శి కాంతిలాల్ దండే, గిరిజన సంక్షేమశాఖ సంచాలకులు జె.వెంకట మురళి, అదనపుసంచాలకులు ఇ.రాంబాబు, ఇఎన్సి ఎస్ శ్రీనివాస్ పాల్గొన్నారు.



అమలాపురంలో మంగళవారం సత్యాగ్రహదీక్షలో మాట్లాడుతున్న గిడుగు రుద్రరాజు

## దేశ సంపదను మోడీ ప్రభుత్వం అదానీకి దోచిపెడుతోంది

### సత్యాగ్రహ దీక్షలో గిడుగు విమర్శ

**అమలాపురం కలెక్టరేట్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:** దేశ సంపదను అదానీ కంపెనీలకు మోడీ ప్రభుత్వం దోచిపెడుతుందని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు విమర్శించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కామన ప్రభాకరరావు అధ్యక్షతన మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట జై భారత్ సత్యాగ్రహ దీక్ష నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్ర రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వంలో జరుగుతున్న అవినీతిపై కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ నిరంతరం పోరాడు తున్నారు కనుకనే ఆయనపై రాజకీయ కక్షతో పార్లమెంట్‌లో బహిష్కరణ వేటు వేశారన్నారు. అదానీ కంపెనీలు అనేక రకాలుగా అక్రమాలకు పాల్పడ్డాయని ఆధారాలతో సహా హైడెన్ బర్గ్ సంస్థ బయట పెట్టిందని గుర్తు చేశారు. మోడీ అదానీ సంబంధాలు పైన, అదానీ కంపెనీల అక్రమాలపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ చేత విచారణ చేయించాలని కాంగ్రెస్ పార్టీతో పాటు ప్రతిపక్ష రాజకీయ పక్షాలన్నీ డిమాండ్ చేస్తున్నాయని రుద్రరాజు తెలిపారు. అవినీతి ప్రభుత్వంపై తిరుగుబాటు చేస్తున్న రాహుల్‌గాంధీ వెంట దేశ ప్రజలు అండగా నిలవాలని గిడుగు కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీసీసీ వర్కింగ్ అధ్యక్షులు సుంకర పద్మశ్రీ, జంగా గౌతమ్, ఏపీసీసీ కోఆర్డినేటర్ కమిటీ నాయకులు కేబిఆర్ నాయుడు, పట్టణ అధ్యక్షులు వంటెద్దు బాబి, ఏఐసీసీ సభ్యులు చీకట్ల అబ్బాయి, యార్లగడ్డ రాజేంద్ర, పీసీసీ అధికార ప్రతినిధి ముషిని రామకృష్ణ, పీసీసీ సభ్యులు అయితబత్తుల సుభాషిణి, ములపర్తి మోహన్‌రావు, మాచవ రాపు శివన్నారాయణ, గోపాలకృష్ణ రాజు, ఇసుకపట్ల సతీష్, దొనిపాటి విజ యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ- విశాఖ నడుమ నిలిచిపోయిన రైళ్ల రాకపోకలు

**విజయవాడ,ఏప్రిల్18,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ-విశాఖ నగరాల నడుమ రైళ్ల రాకపోకలు మంగళవారం దాదాపు ఐదుగంటల పాటు నిలిచిపోయాయి. నిడదవోలు రైల్వే జంక్షన్ సమీపంలో ఎల్‌సి383 వద్ద పవర్ బ్రేక్ కావడంతో రైళ్లరాకపోకలు నిలిచిపోవడానికి కారణంగా మారింది. రైల్వే ట్రాక్‌పై నుంచి 11 కెవి విద్యుత్తు లైన్ తెగి రైల్వే ఓహెచ్ఈప పడడంతో విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. దీంతో సమీపంలో నిలిచిన గూడ్స్ రైలు. రాజమండ్రి వైపు వచ్చే రైళ్ళను ఎక్కడిక్కడ రైల్వే అధికారులు నిలిపివేసారు. సమాచారం అందుకున్న టీఆర్‌డీ సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని విద్యుత్తు లైన్ మరమ్మత్తులు చేపట్టారు. మంగళవారం మధ్యాహ్నం 12.10 గంటల నుంచి రైళ్ల రాకపోకలు నిలిచిపోయాయి. పునురద్దరణకు తొలుత మూడుగంటలు పడుతుందని రైల్వే అధికారులు ప్రకటించారు. అయితే ఇందుకు ఐదుగంటల వరకు సమయం తీసుకున్నట్లు ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేసారు. ప్రకటించిన సమయానికి కొన్ని గంటలు ఆలస్యంగా రాజమండ్రి నుంచి విజయవాడ వైపువెళ్ళే రైళ్లరాకపోకలు రైల్వే అధికారులు ప్రకటించారు.

## రైట్ కెనాల్‌ను పరిశీలించిన కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు ఛైర్మన్

**విజయపురిసౌత్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** ప్రస్తుతం కుడి కాలువ ద్వారా విడుదల చేస్తున్న నీటిని సుమారు 750 కోట్ల విలువ కలిగిన పంటలను కాపాడుకోగలమని ఆంధ్ర సి.ఈ. మురళీధర్‌రెడ్డి తెలిపారు. కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు ఛైర్మన శివనందన్‌కుమార్‌తో కలిసి రెండవ రోజైన మంగళవారం ఆయన రైట్ కెనాల్ హెడ్ రెగ్యులేటర్ పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ సుమారు 1.50 వేల ఎకరాలలోని మిరప, వరి పంటలను ఆరు టిఎంసీల నీటిని విడుదల చేయటం ద్వారా రైతులకు మేలు చేకూర్చినట్లు అయ్యిందన్నారు. మన ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వాన్ని ఒప్పించి బోర్డు అనుమతులతో నీటిని అదనంగా ఉపయోగించుకుంటున్నారన్నారు. నీటి అవసరం ఉన్న వారికే నీటిని విడుదల చేయాలని ఆయన అధికారులకు సూచించారు. క్షేత్రస్థాయిలో నీటి అవసరాలు ఉన్న రైతులను అధికారులు గుర్తించాలన్నారు. అంతేకాకుండా రైతులు కూడా నీటిని వృధా చేయకుండా అవసరం మేరకు వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఆయన వెంట కెనాల్స్ యస్.ఈ.వరలక్ష్మి, ఈ.ఈ.లు మురళీధర్‌రెడ్డి, శ్రీహరి, డి.ఈ. మురళీధర్, డి.ఈ. వెంకట సుబ్బయ్య, ఏ.ఈ.ఈ.లు శివరాంరెడ్డి, బాబూమియా, భారతి, ఖాశిం తదితరులు ఉన్నారు.



## జగనన్నకాలనీల్లో గృహాలు నిర్మించుకోవాలి

**కొల్లిపర,ఏప్రిల్ 18 ప్రభాతవార్త:** జగనన్నకాలనీల్లో లబ్ధిదారులు వెంటనే గృహాలు నిర్మించుకోవాలని ఎంపిడిఓ శ్రీనివాసులు అన్నారు.మంగళవారం మండల పరిధిలోని మున్నంగి సచివాలయంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు,సచివాలయ సిబ్బందితో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ జగన్నకాలనీల్లో గృహ నిర్మాణాలు నిర్మించుకున్న వెంటనే నగదు వారి ఖాతాల్లో జమ చేస్తున్నట్లు చెప్పారు.సమావేశంలో హౌసింగ్ ఏఈ సుబ్బారావు,పంచాయతీ కార్యదర్శి ఉమామహేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలు పరిష్కరించేందుకే గ్రామసభలు

**కొల్లిపర,ఏప్రిల్ 18 ప్రభాతవార్త:** ప్రజా సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకే గ్రామసభలు ఏర్పాటు చేయటం జరిగిందని సర్పంచ్ బాణావత్ అరుణాబాయ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని తూములూరు పంచాయతీ కార్యాలయంలో మండల స్థాయి అధికారులు గ్రామసభలు నిర్వహించారు.ఈ సందర్భంగా అరుణాబాయ్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగించుకోవాలన్నారు.ఎంపిడిఓ శ్రీనివాసులు మాట్లాడుతూ జగనన్నకాలనీల్లో స్థలం పొందిన ప్రతి ఒక్కరూ గృహ నిర్మాణం చేపట్టాలన్నారు.గ్రామసభలో తహశీల్దార్ నాంచారయ్య,హౌసింగ్ ఏఈ సుబ్బారావు,ఉప సర్పంచ్ మర్రెడ్డి బ్రహ్మారెడ్డి,ఎంపీటీసీలు అవుతు బసవపున్నారెడ్డి,మర్రెడ్డి మాధవి వివిధ శాఖాధికారులు తదితరులు పాల్గొన్నారు.



## నందివెలుగులో రంజాన్ తోఫా పంపిణీ

**తెనాలి, ఏప్రియల్ 18, ప్రభాత వార్త :** సమాజంలోని అన్ని వర్గాల ప్రయోజనాలకు గత తెలుగుదేశ ప్రభుత్వం పెద్దపీట వేసిందని ముఖ్యంగా పవిత్ర రంజాన్ మాసంలో ప్రభుత్వ పరంగా రంజాన్ తోఫా పంపిణీ చేయడం ద్వారా ఆ సామాజిక వర్గానికి చేదోడుగా నిలిచిందని నేడు తెలుగుదేశం పార్టీ తరపున రంజాన్ తోఫా పంపిణీ చేసుకోవడం సంతోషంగా ఉందని మాజీ మంత్రి పొలిట్‌బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు అన్నారు. తెనాలి మండలం నందివెలుగు గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు ముఖ్య అతిధిగా పాల్గొని పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెనాలి నియోజకవర్గ పరిధిలోని వివిధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## దాతల సహకారంతో అన్నదాన సేవలను కొనసాగిస్తూనే ఉంటాం

**తెనాలి,ఏప్రియల్ 18, ప్రభాత వార్త :** శ్రీ శివలింగేశ్వరస్వామి భక్త బృంద సేవా సమితి ఆవిర్భవించి నాలుగు సంవత్సరాలు అవుతుందని దాతల సహకారంతో అన్నదాన సేవలకు తగు ప్రాధాన్యం కల్పిస్తున్నామని ఆ సంస్థ తెనాలి అధ్యక్షులు కుర్రా శ్రీను పేర్కొన్నారు. మంగళవారం రైల్వే స్టేషన్ సెంటర్‌లో శ్రీ శివలింగేశ్వరస్వామి భక్త బృంద సేవా సమితి అధ్యక్షులు కుర్రా శ్రీను పర్యవేక్షణలో వృద్ధులకు, వికలాంగులకు, నిరాశ్రయులకు అన్నదాన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కుర్రా శ్రీను మాట్లాడుతూ దాతల సహకారంతో గత నాలుగు సంవత్సరాలుగా అన్నదాన సేవలను కొనసాగిస్తున్నామని ఆ క్రమంలోనే ప్రియథియేటర్ మేనేజింగ్ పార్టనర్ బండ్లమూడి వెంకట నారాయణ, యమున రాణిల వివాహ దినోత్సవ సందర్భంగా వారందించిన ఆర్థిక ప్రోత్సాహంతో అన్నదాన సేవలను ఏర్పాటు చేసినట్లు శ్రీను తెలిపారు. కార్యక్రమంలో శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, పూజిత శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



## ప్రకృతి వ్యవసాయంలో పలు విధానాల ప్రయోజనాలు

**తెనాలి, ఏప్రియల్ 18, ప్రభాత వార్త :** ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించే పంటల ద్వారా ఆదాయ వనరులు మెండుగా ఉంటాయని ఆరోగ్యదాయకమైన ఉత్పత్తులు ప్రజలకు చేరువవుతాయని ఆర్‌బికె జిల్లా ప్రాజెక్టు మేనేజర్ వాణిశ్రీ పేర్కొన్నారు. మండల కేంద్రమైన చుండూరులోని రైతు భరోసా కేంద్రం వద్ద మంగళవారం జిల్లా ప్రాజెక్టు మేనేజర్ వాణిశ్రీ రైతుల నుద్దేశించి మాట్లాడారు. పిఎంబిఎస్ దాని ప్రాధాన్యత 30రకాల విత్తనాల గురించి వివరించారు. రైతులు ఈ పద్ధతి పాటించి ఆరోగ్య దాయకమైన ఉత్పత్తులను దిగుబడులుగా పొంది మరింత ఆదాయాన్ని పొందే అవకాశాన్ని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డిపిఎం మండల ఇన్‌చార్జి పుట్ల సువర్ణరావు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.



## చిన్నతరహా పరిశ్రమల్లో అగ్ని ప్రమాదాల నియంత్రణపై డెమో

**తెనాలి, ఏప్రియల్ 18, ప్రభాత వార్త :** అగ్నిమాపక వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా ఐదవ రోజు అయిన మంగళవారం స్థానిక ఆటోనగర్‌లోని చిన్న తరహా పరిశ్రమల నిర్వాహకులకు అగ్నిమాపక సిబ్బంది ఆధ్వర్యంలో అగ్నిప్రమాదాలు వాటి నివారణ చర్యల గురించి విపులీక రించారు. అనంతరం తెనాలి పట్టణం లోని గౌతమ్ గ్రాండ్ ప్రాంగణంలో ఫైర్ మార్‌డిల్ ఏర్పాటు చేశారు. గౌతమ్ గ్రాండ్ యాజామాన్యానికి పని చేసే సిబ్బందికి అగ్ని ప్రమాదాలు జరగకుండా అనుకోని పరిస్థితుల్లో అగ్ని ప్రమాదం ఏర్పడితే తీసుకోవాల్సిన నివారణ చర్యల గురించి వివరించారు. హోటల్ ప్రాంగణంలో అగ్ని ప్రమాదాల నియంత్రణ, నివారణ పరికరాలు ఉపయోగించే దానిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తెనాలి అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.



## ఆర్యవైశ్య సంఘ చలివేంద్రం సేవలు అభినందనీయం

### లీగల్ సెల్ ఛైర్మన్ దర్శి శివకోటేశ్వరరావు

**తెనాలి, ఏప్రియల్ 18, ప్రభాత వార్త :** పట్టణ ఆర్యవైశ్య సంఘం అనుబంధ సంఘాలు సమాజం పట్ల బాధ్యతగా ఆయా సందర్భాలకు అవసరమైన సేవలను అందించడంలో విశేష కృషి చేస్తున్నాయని వేసవిని దృష్టిలో ఉంచుకుని పట్టణంలోని పలు ప్రాంతాల్లో చలివేంద్రం ద్వారా మంచినీటి సరఫరా చేయాలని సంకల్పానికి నాంది పలకడం శుభసూచికమని ఆర్యవైశ్య లీగల్ సెల్ ఛైర్మన్ దర్శి శివకోటేశ్వరరావు అన్నారు. స్థానిక గంగానమ్మపేట ఐసిఐసిఐ బ్యాంకు ఎదుట మంగళవారం పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బాస్కరుని శ్రీనివాసరావు పర్యవేక్షణలో ఆర్యవైశ్య అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని దర్శి శివకోటేశ్వరరావు ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా పాదచారులకు మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమానుద్దేశించి శివకోటేశ్వరారవు మాట్లాడుతూ గత సంవత్సరం కూడా చలివేంద్రం సేవలను పట్టణంలో విశేషంగా నిర్వహించారని, అదే స్ఫూర్తితో మరలా ఈ వేసవిలో చలివేంద్రం సేవలను సమర్ధ వంతంగా కొనసాగించాలని ఆకాంక్షించారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు భాస్కరుని శ్రీనివాసరావు మాట్లాడుతూ పట్టణ ఆర్యవైశ్య సంఘం అనుబంధ సంధాల అండదండలతోసమాజం పట్ల బాధ్యతగా తమ వంతు సేవలను కొనసాగిస్తున్నామన్నారు. ఆర్యవైశ్యుల లీగల్ సెల్ ద్వారా అందించే సేవనలు అవసరమైన వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదే విధంగా పట్టణంలో వివిధ కూడళ్ళలో చలివేంద్రాల ఏర్పాటుకు అవసరమైన వాటర్ క్యాన్లు, అవసరమైన కూలర్లు సిద్ధంగా ఉన్నాయని, ఆసక్తి ఉన్న వారు తమ సంస్థను సంప్రదిస్తే ఆ సెంటర్లలో చలివేంద్రాల ఏర్పాటుకు సహకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘాల కో ఆర్డినేటర్ మద్దాలి శేషాచలం, వంకదార శివసుధాకర్, మాలేపాటి తిరుమల్లేశ్వరరావు, సివి రమణ, కొల్లా గురునాథ గుప్తా, వెచ్చా నాగరాజారావు, కర్పూరపు రఘునాధగుప్తా, చుండూరు శివప్రసాద్, ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు కొండవీటి లక్ష్మీపద్మావతి, నాగసుధ తదితర ఆర్యవైశ్య సంఘీయులు పాల్గొన్నారు.



## నాటక కళాకారుడు కుటుంబరావుకు ఎన్టీఆర్ పురస్కారం

**తెనాలి ఏప్రియల్ 18, ప్రభాత వార్త :** శకపురుషుడు శత జయంతి మహోత్సవాల్లో భాగంగా సంవత్సర కాలం పాటు ఎన్టీఆర్ నటించిన చిత్రాలను ఉచితంగా ప్రదర్శించడంతో పాటు కళాకారులను ఎన్టీఆర్ పురస్కారంతో సత్కరించే కార్యచరణకు మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ప్రోత్సాహాన్ని అందించిన క్రమంలో శకపురుషుడు శత జయంతి మహోత్సవాల కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమాలను విశేషంగా కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో మంగళవారం స్థానిక పెమ్మసాని థియేటర్‌లో ఎన్టీఆర్ నటించిన భట్టి విక్రమార్క చిత్రాన్ని ప్రదర్శించారు. చిత్రవిరామ సమయంలో శత జయంతి సత్కారాల పండుగలో భాగంగా ప్రముఖ పౌరాణిక నాటక కళాకారుడు బోడేపూడి కుటుంబరావును ఎన్టీఆర్ పురస్కారంతో ఘనంగా సత్కరించారు. పార్టీ సీనియర్ నాయకులు శాఖమూరి నారాయణ ప్రసాద్, సోమవరపు నాగేశ్వరరావు, సుద్దపల్లి వెంకట సాంబశివరావు, పెదబాబు, ఫణిదపు దుర్గ, రావిపాటి ప్రసాద్‌లు సత్కార కార్యక్రమాన్ని నిర్వహించగా కార్యక్రమంలో పెమ్మసాని పోతురాజు, దేవరపల్లి భవాని, ఈదర శ్రీనివాసరావు, రావి సూర్యకిరణ్‌తేజ, ఎన్టీఆర్ జగన్, ఎం.రాఘవరావు, గుమ్మడి ప్రసాద్, నల్లూరి శ్రీనివాస్, ముళ్ళపూడి వెంకట్, దాసరి నరసయ్య, నరసింహారావు, ప్రసాద్‌రెడ్డి, పోతురాజు, వీరశేఖరరావు తదితరులు పాల్గొన్నారు. కాగా బుధవారం ఎన్టీఆర్ నటించిన పౌరాణిక చిత్రరాగం నర్తనశాల చిత్రాన్ని ప్రదర్శించనున్నట్లుగా నిర్వాహకులు తెలిపారు.



## మతోన్మాద బిజెపిని సాగనంపుద్దాం

**తెనాలి, ఏప్రియల్ 18, ప్రభాత వార్త :** కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మతాల మధ్య, కులాల మధ్య చిచ్చు పెడుతూ విడదీసే స్థాయికి దిగజారిందని సిపిఎం నాయకులు ములకా శివసాంబిరెడ్డి అన్నారు. వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో తెనాలి నియోజకవర్గ పరిధిలో మంగళవారం స్థానిక చెంచుపేటలోని ఉమేష్ చంద్ర బొమ్మ వద్ద ప్రచార బేరీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శివసాంబిరెడ్డి మాట్లాడుతూ అధికారంలో ఉన్న బిజెపి సమస్యలను పరిష్కరించకుండా కొత్త సమస్యలను సృష్టిస్తుందన్నారు. వారే దేశభక్తులైనట్లు హిందువులంతా ఐక్యం కావాలని, ఇతర సామాజిక వర్గాల పట్ల వివక్షతో వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. స్వాతంత్ర్యం కోసం నాడు పోరాడింది కమ్యూనిస్టులే తుప్ప ఆర్ఎస్ఎస్, బిజెపి వాళ్ళు కాదని నాటి పోరాటంలో ముస్లింలు కూడా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పాశం వెంకటేష్, సిపిఐ పట్టణ కార్యదర్శి కిరణ్, ఎఐవైఎఫ్ నియోజకవర్గ పట్టణ కార్యదర్శులు పల్నాటి నాగరాజు, బిల్లా రాజేష్, సిపిఎం నాయకులు షేక్ హుస్సేన్‌వలి తదితరులు పాల్గొన్నారు.




## ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలన్నదే సిఎం లక్ష్యం

**తెనాలి, ఏప్రియల్ 18, ప్రభాత వార్త :** రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తాడికొండ నియోజకవర్గ సమన్వయ కర్త కత్తెర సురేష్‌కుమార్ అన్నారు. మోతడక గ్రామంలో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని కొనసాగించారు. ఆ ప్రాంతంలోని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సురేష్‌కుమార్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రతి కుటుంబానికి ఎంతో కొంత మేలు జరిగిందన్నారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో పెన్షన్ తీసుకోవాలంటే రోజుల తరబడి నిరీక్షించే పరిస్థితి ఉండేదని జగన్ ప్రభుత్వంలో వాలంటీర్ల వ్యవస్థ ద్వారా వారి ఇంటి వద్దకే పెన్షన్ చేరుతుందన్నారు. సచివాలయాల ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలను చేరువ చేసినది జగన్ ప్రభుత్వమేనన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు తాళ్ళ శివనాగరాజు, వెంకటయ్య, నిమ్మగడ్డ రాజేంద్రప్రసాద్, బోయపాటి సాంబశివరావు పాల్గొన్నారు.



## ట్రాఫిక్ నియంత్రణపై దృష్టిపెట్టిన డిఎస్పీ

**తెనాలి, ఏప్రియల్ 18, ప్రభాత వార్త :** పట్టణంలో ట్రాఫిక్ సమస్యను నియంత్రించే దిశగా పోలీసుశాఖ అధికారులు కసరత్తును ముమ్మరం చేశారు. పవిత్ర రంజాన్ మాస సందర్భంగా పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ఇఫ్తారు విందులు జరుగుతున్న క్రమంలో ప్రధాన కూడళ్ళలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించే దిశగా మంగళవారం డిఎస్పీ స్వయంగా రంగ ప్రవేశం చేశారు. గాంధీచౌక్ సెంటర్ నుండి మున్సిపల్ కార్యాలయం వరకు డిఎస్పీ స్రవంతిరాయ్ పాదయాత్రగా వెళ్ళి ట్రాఫిక్ సమస్యకు కారణమైన చిరు వ్యాపారులకు పలు సూచనలు చేశారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు అందరూ సహకరించాలని కోరారు. ఆమె వెంట ఒన్‌టౌన్ సిఐ కె.చంద్రశేఖర్, టూటౌన్ సిఐ వెంకట్రావు, పిసిఆర్‌సిఐ కాటూరి వెంకటేశ్వరరావు, ట్రాఫిక్ ఎస్ఐ జోగి శ్రీనివాస్, సిబ్బంది ఉన్నారు.



## నకిలీ,నాసిరకం మందుల వ్యాపారంపై ఉక్కుపాదం మోపాలి

**గుంటూరు కల్చరల్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త :** మందుల్లో నాసిరకం,నకిలీ మందులు జనారోగ్యాన్ని పతనం అంచుకు తీసుకుపోవడమే కాక ఆర్థికంగా కోలుకోకుండా చేస్తున్నాయని,ఈ తరహా మందులు విచ్చలవిడిగా సరఫరా అవుతున్నా సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని అవగాహన సంస్థ విమర్శిస్తుంది.భారత్‌లో నకిలీ మందుల వ్యాపారం విలువ దాదాపు రూ.20వేల కోట్లకు పైగా ఉండవచ్చని అవగాహన సంస్థ ప్రకటిస్తుంది.ఈ వ్యాపారం పై ఉక్కుపాదం మోపాలని అవగాహన సంస్థ డిమాండ్ చేస్తుంది.

## బ్రహ్మారెడ్డి జన్మదిన వేడుకలకు హాజరైన టీడీపీ నేతలు

**కారంపూడి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:** మాచర్ల నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి జన్మదిన వేడుకల్లో టీడీపీ మండల నేతలు మంగళవారం పాల్గొన్నారు. బ్రహ్మారెడ్డి అడుగుజాడల్లో నడిచేందుకు టీడీపీ శ్రేణులు కంకణం కట్టుకున్నారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి ప్రత్యేక వాహనంలో మాచర్ల సమీపంలో జరిగిన బ్రహ్మారెడ్డి జన్మదిన వేడుకలకు హాజరయ్యారు. పార్టీని భలోపేతం చేసి వచ్చే ఎన్నికల్లో అధికార పగ్గాలు చేపట్టాలని నేతలు, కార్యకర్తలు కోరుకున్నారు. ఒప్పిచర్ల, చింతపల్లి, నరమాలపాడు, కారంపూడి, పెదకొదమగుండ్ల, పేటసన్నిగండ్ల తదితర గ్రామాల నుంచి పార్టీ నేతలు ర్యాలీగా బ్రహ్మారెడ్డి జన్మదిన వేడుకలకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు ఉన్నం లక్ష్మీనారాయణ, పంగులూరి అంజయ్య, గోళ్ల సురేష్ యాదవ్, చప్పిడి రాము, పంగులూరి పుల్లయ్య, తండా మస్తాన్‌జాని, కటికల బాలకృష్ణ, గమిడి పూర్ణయ్య, షేక్ జానీబాషా, రబ్బాని తదితరులు నాయకత్వం వహించారు.



## మత సామరస్యానికి ప్రతీక రంజాన్

### ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పీఆర్కే

**కారంపూడి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:** మత సామరస్యానికి ప్రతీక రంజాన్ మాసమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన కారంపూడిలోని సీపీఐ ఆదినారాయణ కాలనీలో ఈద్గా వద్ద జరిగిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొన్నారు. తొలుత బస్టాండ్ సెంటర్లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభిచారు. ఈద్గా ప్రహరీగోడ నిర్మాణానికి తగిన నిధులు కేటాయిస్తామని ముస్లింలకు హామీనిచ్చారు. ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లిం పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగి ఇఫ్తార్ విందులో వడ్డన చేశారు. ఆయన మాట్లాడుతూ ముస్లిం మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం ఎప్పుడూ కృషి చేస్తుందన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు చేసినా తట్టుకునే శక్తి, ధైర్యం ప్రభుత్వానికి ఉందన్నారు. రంజాన్ పండుగను సంతోషకరంగా జరుపుకోవాలన్నారు. ముస్లిం మత పెద్దలతో కలిసి ఇఫ్తారు విందులో భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ షేక్ షఫి, ఎంపీపీ మేకల శారదా శ్రీనివాసరెడ్డి, వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ షేక్ అక్బర్ జానీబాషా, మిత్తింటి సాంబశివరావు, గుండా శ్రీనివాసరావు, బొమ్మిన అల్లయ్య, చిలుకూరి చంద్రశేఖరరెడ్డి, షేక్ ఆరీఫ్, చీతిరాల వెంకట కోటేశ్వరరావు, షేక్ షాజన్, అంతరగడ్డ ఏసోబు తదితరులు పాల్గొన్నారు.



## జై భారత్ సత్యాగ్రహ సభను జయప్రదం చేయండి

**మాచర్ల, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:** బీజేపీ అరాచక పాలనను నిరసిస్తూ ఈనెల 24వ తేదీన నిర్వహించనున్న జై భారత్ సత్యాగ్రహ సభను జయప్రదం చేయాలని కాంగ్రెస్ పార్టీ మాచరల నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ యరమల రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఛలో విజయవాడ పేరిట రూపొందించిన గోడ ప్రతులను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఆదానికి బినామీగా ఉన్న మోదీ, ఆర్ఎస్ఎస్‌కు వ్యతిరేకంగా జరుగుతున్న బహిరంగ సభకు వేలాదిగా తరలిరావాలి కోరారు. ఈ కార్యక్రమంలో జీవీ సత్యనారాయణ, కొమ్ము కోటేశ్వరరావు, దొడ్డా శ్రీనివాసరావు, వంగపాటి నాగరాజు, కిన్నెర అచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.



## చెన్నకేశవస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

### పాల్గొన్న ఎమ్మెల్యే పీఆర్కే

మాచర్ల, ఏప్రిల్ 18 ప్రభాతవార్త: మాచర్ల పట్టణంలో వేంచేసియున్న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామి వారి కల్యాణం నిర్వహించి 16 రోజులు గడిచినందున మంగళవారం 16 రోజుల పండుగ నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులకు ఏర్పాటు చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. భక్తులకు స్వయంగా భోజనం వడ్డించారు.





**ముస్లిం పెద్దలకు రూ. 75 వేల చెక్కు అందజేత**

రంజాన్ పండుగను పురస్కరించుకొని పురపాలక సంఘం ఆధ్వర్యాన రూ. 75 వేల చెక్కును ఎమ్మెల్యే పీఆర్కే మంగళవారం ముస్లిం పెద్దలకు అందించారు. అలాగే పట్టణంలోని 23వ వార్డులో ఈద్గాలో నూతనంగా రూ. 33 లక్షలతో నిర్మించిన ప్రహరీగోడ పనులను పరిశీలించారు. అనంతరం 26వ వార్డులోఇ రెహమానియా మసీదు వద్ద నూతనంగా నిర్మించిన రోడ్డుతోపాటు నూతనంగా ఏర్పాటు చేసి ఆర్వోప్లాంట్‌కు స్థలానిన పరిశీలించారు. ఆయన వెంట ముస్లిం పెద్దలు ఉన్నారు.

## మాచర్లకు కదలిన పసుపుదండు

**రెంటచింతల, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:** టీడీపీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని మాచర్ల మండలం గోపాలపురంకు పసుపుదండు తరలింది. టీడీపీ మండల అధ్యక్షుడు చప్పారపు అబ్బిరెడ్డి ఆధ్వర్యాన పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో ర్యాలీగా బయలుదేరారు. వేడుకలకు విచ్చేస్తున్న గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావుకు యువత బైకు ర్యాలీగా స్వాగతం పలికింది. మండల కేంద్రమైన రెంటచింతల శివారు నుంచి మాచర్ల వరకు బైకు ర్యాలీ సాగింది. బ్రహ్మారెడ్డిని గజమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు నారాయణపురం శ్రీనివాసరావు, గొట్టం శివారెడ్డి, బోయిన మల్లయ్య, గొంటు సుమంత్‌రెడ్డి, గొట్టం వెంకట మల్లారెడ్డి, శ్రీనివాసరెడ్డి, లక్ష్మీ మల్లారెడ్డి, నాగిరెడ్డి, శేఖర్, డి శ్రీను, శీలం శివ తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ సాహిత్య పురస్కారానికి ఎంపికైన ఆళ్ళ

**తెనాలి, ఏప్రియల్ 18, ప్రభాత వార్త :** తెలంగాణా రాజధాని హైదరాబాద్‌లో తెలుగు వెలుగు సాహిత్య వేదిక ఎస్‌వి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 30న నిర్వహించనున్న జాతీయ సాహిత్య సంబరాలు, పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమానికి తెనాలికి చెందిన కవి, రచయిత, వృత్తిరీత్యా ఆర్టీసి కండెక్టర్ ఆళ్ళ నాగేశ్వరారవును ఎంపిక చేసినట్లుగా ఆ సంస్థ నిర్వాహకులు పంపిన ఆహ్వాన పత్రికను నాగేశ్వరరావు మంగళవారం అందుకున్నారు. నాగేశ్వరరావు వ్రాసిన ఆహ్వానించు, ఆస్వాదించు కవితను జాతీయ సాహిత్య సంబరాల సందర్భంగా ప్రచురించి ఆ రోజున ఆవిష్కరించనున్న కవితా సంకలనంలో ప్రచురించడమే కాకుండా ఉత్తమ కవిగా, రచయితగా ఎంపిక చేసి జాతీయ సాహిత్య పురస్కారం బిరుదును ప్రధానం చేయనున్నట్లు నాగేశ్వరరావు తెలిపారు. ఈ నెల 30న హైదరాబాద్ పఠాన్ చెరువు వద్ద నిర్వహించనున్న జాతీయ సాహిత్య సంబరాల్లో నాగేశ్వరరావు అవార్డు అందుకోనున్నారు.



## తండ్రి ఓటమికి భోరున ఏడ్చేసిన అశ్విన్ కూతురు


**అహ్మదాబాద్:** ఐపిఎల్ 2023లో భాగంగా ఈనెల 16వ తేదీ గుజరాత్ టైటాన్స్‌తోజరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ మూడు వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈమ్యాచ్ అయిపోయినరెండురోజుల తర్వాత ఓ ఆసక్తికర విడియో



నెట్టింట వైరల్ అయింది. ఇందులో అశ్విన్ చిన్నకూతురు బోరున ఏడుస్తూ కనిపించింది. ఆ చిన్నారి ఏడుపునకు కారణం తన తండ్రి అశ్విన్ ఔట్‌కావడం. అంతకుముందు అశ్విన్ బౌండరీ సిక్సర్ బాదినపుడు ఫ్లైయింగ్‌కిస్‌లు ఇస్తూ కేరింతలు కొట్టిన ఆ చిన్నారి తండ్రి ఔట్‌కాగా బాధ తట్టుకోలేక బోరున విలపించింది. ఈ మొత్తం తంతును తొలుత అశ్విన్‌భార్య ప్రీతినారాయణన్ తన ఇన్‌స్టాస్టోరీలో పోస్టుచేయగా ఇపుడు సోషల్‌మీడియాలోవైరల్ అవుతోంది. మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ ఆల్‌రౌండర్ అశ్విన్‌కీలక తరుణంలో క్రీజులోకివచ్చి షమీ బౌలింగ్‌లో వరుసగా బౌండరీ, సిక్సర్‌బాది తర్వాతి బంతికే ఔట్ అయ్యాడు. తర్వాత హెట్‌మెయిర్ సిక్సర్‌బాది మ్యాచ్‌ను లాంఛనంగాముగించాడు.

## రోహిత్ ఔట్‌తో నిరాశపడిన భార్య రితికాశర్మ!

**హైదరాబాద్:** ఐపిఎల్ 16వ సీజన్లఓభాగంగా సన్‌రైజర్స్, ముంబయి ఇండియన్స్ మధ్య జరిగే మ్యాచ్‌ను తిలకించేందుకు భర్తతో కలిసి హైదరాబాద్ వచ్చిన రితికా శర్మ భర్త త్వరగా ఔట్ అవడంతో ఎంతో నిరాశకు గురయింది. టాస్ గెలిచి సన్‌రైజర్స్ పీల్డింగ్ ఎంచుకుంది. తొలి ఇన్నింగ్స్ ఆడేందుకు వచ్చిన ముంబయి ఇండియన్స్‌కు కెప్టెన్



రోహిత్‌శర్మమంచి బోణీ ఇచ్చాడు. 18 బంతుల్లో ఆరుఫోర్లసాయంతో 28 పరుగులుచేసాడు. మంచి టచ్‌లో ఉన్న రోహిత్ ఇన్నింగ్‌సలో ఐదో ఓవర్‌లో నటరాజన్ బౌలింగ్‌లో షాట్‌కు యత్నించి మిడాఫ్‌లో మార్‌క్రమ్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. భాగ్యనగరంలో భర్త ఆటను ఎంజాయ్‌చేసేందుకు వచ్చిన రితికాకు రోహిత్ ఔట్ నిరాశపరిచింది. రోహిత్ ఔట్ కాగానే బుంగమూతిపెట్టింది. ఇపుడు ఈమె ఫోటో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. కాగా మూడు వికెట్ల నష్టానికి 15.4 ఓవర్లలో ముంబయి ఇండియన్స్ 136 పరుగులచేసింది.




## కోహ్లీ, గంగూలీ మధ్య కోల్డ్‌వార్!

**న్యూఢిల్లీ:** బిసిసిఐమాజీ బాస్ సౌరబ్ గంగూలీ, విరాట్‌కోహ్లీలమధ్య గొడవ మరోసారి చర్చకు దారితీసింది. ఐపిఎల్ 2023లో భాగంగా ఢిల్లీకేపిటల్స్ ఆర్సీబీ జట్లమధ్య జరిగిన మ్యాచ్‌లో గంగూలీని విరాట్‌కోహ్లీ అవమానించినట్లు కొన్ని విడియోలు బయటకు వచ్చాయి. ఈ మ్యాచ్‌లో బెంగళూరు టీమ్ గెలిచింది. ఢిల్లీక్యాపిటల్స్‌కు మెంటార్‌గా గంగూలీ వ్యవహరిస్తుండగా ఆర్సీబీ జట్టుకు కోహ్లీ ప్రాతినిధ్యం వహిస్తున్న సంగతి తెలిసిందే. మ్యాచ్‌సమయంలో ఢిల్లీ డగౌట్‌లో కూర్చుని ఉన్న గంగూలీవైపు కోహ్లీ గుర్రుగా చూస్తూ కనిపించాడు. తర్వాత ఇన్నింగ్స్ బ్రేక్‌సమయంలో డ్రెస్సింగ్‌రూమ్‌కివెళ్లి మళ్లీ డగౌట్‌లోకి వచ్చిన ఢిల్లీ టీమ్‌తోకలిసి గంగూలీ వెళ్లేటపుడు విరాట్‌కోహ్లీ కాలుమీద కాలేసుకుని ఆతని ముందు దర్జాగా కూర్చుని కనిపించాడు. అలాగే గంగూలీ తన ముందు వెళుతున్నపుడు చాలా సీరియస్‌గా ఆతనివైపు చూస్తున్న విడియోలు వైరల్ అయ్యాయి. మ్యాచ్‌ముగిసాకా కూడా గంగూలీని కోహ్లీఅవమానించాడు. ఇరుజట్ల ఆటగాళ్ల కోచ్‌లు సహాయ సిబ్బంది కరచాలనంచేసుకుంటున్న తరుణంలో గంగూలీకి కోహ్లీషేక్ హ్యాండ్ ఇచ్చేందుకు నిరాకరించాడు. కోహ్లీ ఉద్దేశ్యపూర్వకంగానేచేసినట్లు కనిపించింది. దాంతో కోహ్లీ గంగూలీ అభిమానులమధ్యపెద్ద ఎత్తున సోషల్‌మీడియాలో వార్ నడుస్తోంది. 2021చివరిలో విరాట్‌కోహ్లీ వన్డే, టి20 కెప్టెన్సీ నుంచి తప్పుకోడానికి అప్పగి బిసిసిఐ అధ్యక్షుడిగా ఉన్న సౌరవ్ గంగూలీయే కారణమని పెద్ద ఎత్తున దుమారం లేచింది. తర్వాత ఇరువుడూ బహిరంగంగానే విమర్శలుచేసుకున్నారు. అక్కడినుంచి ఒకరంటే ఒకరికి పడటంలేదు. కోహ్లీ తనని అవమానించడంతో గంగూలీ తాజాగా ఇన్‌స్టాగ్రామ్‌లో కోహ్లీని అన్‌ఫాలోచేసాడు. దాంతో దాదా హర్ట్ అయ్యాడని తెలుస్తోంది.

## ముంబయి ఇండియన్స్‌కు తిలక్‌వర్మ ఆతిథ్యం

**హైదరాబాద్:** ఐపిఎల్ 2023 సీజన్‌లో భాగంగా హైదరాబాద్‌కు వచ్చిన ముంబయి ఇండియన్స్ జట్టుకు హైదరాబాదీ క్రికెటర్ తిలక్‌వర్మ తన ఇంట్లో ఆతిథ్యం ఇచ్చాడు. టీమ్‌సభ్యులు మొత్తంగా ఈ విందుకు హాజరయ్యారు. సచిన్ టెండూల్కర్, రోహిత్‌శర్మ, సూర్యకుమార్ యాదవ్, ఇషాన్‌కిషన్ తదితర ఆటగాళ్లకు తన ఇంట్లో ఆతిథ్యం ఇచ్చిన ఫోటోలు తిలక్‌వర్మ తన ట్విట్టర్‌ఖాతాలో పోస్టుచేసాడు. తిలక్‌తోపాటు ఆతడి కుటుంబసభ్యులుక్రికెటర్లతో కలిసి దిగినఫోటోలు సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయి. నాముంబయి ఇండియన్స్ ఫ్యామిలీకి నా ఇంట్లో డిన్నర్ ఇవ్వడం గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపాడు. ఈ అద్భుతమైన రోజును నేను నాకుటుంబం ఎప్పటికీ మరిచిపోలేమని టీం సభ్యులంతా మా ఇంటికి వచ్చినందుకు ధన్యవాదాలు అంటూ తిలక్‌వర్మ ఫోటోలకు క్యాప్షన్ ఇచ్చాడు. ఈ సీజన్‌లో ముంబయి ఇండియన్స్ ఇప్పటివరకూ నాలుగు మ్యాచ్‌లో ఆడింది. నాలుగింటా కూడా తిలక్‌వర్మ పాల్గొన్నాడు. 59 సగటుతో 150 స్ట్రైక్‌రేట్‌తో 177 పరుగులుచేసాడు. సన్‌రైజర్స్ ప్రత్యర్థిజట్టుగా ఉన్న ముంబయి ఇండియన్స్‌తో బరిలోకి దిగుతున్నాడు. క్రికెట్‌క్యాంప్‌నుంచి 70 మంది పిల్లలు తిలక్‌వర్మ కుటుంబసభ్యులు స్టేడియంలో ఆడికి మద్దతుఇస్తున్నారు. కాగా సన్‌రైజర్స్, ముంబయి ఇండియన్స్ రెండూ కూడా హ్యాట్రిక్ విజయాలు సాధించాలన్న




పట్టుదలతో ఉన్నాయి. ముంబయి ఇండియన్స్‌లో ఇషాన్‌కిషన్‌తోపాటు తిలక్, రోహిత్, సూర్య కీలకం అవుతున్నారు. తొలిరెండుమ్యాచ్‌ల్లో ఓడిన హైదరాబాద్ తర్వాత పుంజుకుంది. కోల్‌కత్తాలోజరిగిన మ్యాచ్‌లో హ్యారీబ్రూక్ సెంచరీతో చెలరేగిపోయాడు. కెప్టెన్ మార్‌క్రమ్, అభిషేక్‌వర్మమంచి ఫామ్‌లో ఉన్నారు.

## సూర్య, హర్మన్‌ప్రీత్‌లకు 'విజ్డన్ క్రికెటర్' అవార్డులు

**న్యూఢిల్లీ:** టీమిండియా టి20 స్టార్‌క్రికెటర్ సూర్యకుమార్‌యాదవ్, మహిళల కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌కౌర్‌ప్రతిష్టాత్మక విజ్డన్ క్రికెటర్ అవార్డును గెలుచుకున్నారు. గత ఏడాది టి20 క్రికెట్‌లో సూపర్‌ప్రదర్శనతో చెలరేగినందుకుగాను సూర్యకుమార్ విజన్ అల్మానిక్ లీడింగ్ టి20 క్రికెటర్ ఇన్‌వరల్డ్ అవార్డు గెలుచుకోగా హర్మన్‌ప్రీత్‌కౌర్ విజ్డన్ క్రికెటర్ ఆఫ్‌ది ఇయర్‌గా నిలిచింది. దీనితో విజ్డన్ అవార్డు గెలిచిన తొలి భారత మహిళా క్రికెటర్‌గా చరిత్ర సృష్టించింది. 2022లో సూర్యకుమార్ టి20 క్రికెట్‌లో అద్భుత ప్రదర్శన చేసాడు. 2022 ఏడాదిలో 187.43స్ట్రైక్‌రేట్‌తో సూర్య 1164 పరుగులుసాధించాడు. ఇందులో రెండు సెంచరీలు తొమ్మిది హాఫ్ సెంచరీలు ఉండగా 68 సిక్సర్లు బాదాడు. సూర్యబ్యాటింగ్ మాయాజాలంతో టీమిండియా 40 మ్యాచ్‌ల్లో 28 మ్యాచ్లఉ గెలవడం విశేషం. నాటింగ్‌హామ్ వేదికగా జరిగిన టి20 మ్యాచ్‌లో 55 బంతుల్లోనే 117 పరుగులుచేసిన సూర్యకు టి20ల్లో తొలిశతకం. హర్మన్‌ప్రీత్ గత ఏడాది కెప్టెన్‌గానే కాక బ్యాటర్‌గాను చెలరేగింది. వన్డేల్లో 754 పరుగులు, టి20ల్లో 524 పరుగులుసాధించింది. ఇంగ్లండ్‌పై వన్డే మ్యాచ్‌లో 143 పరుగులు చసి నాటౌట్‌గా నిలిచింది.సుడిగాలి ఇన్నింగ్స్‌లో కెరీర్‌బెస్ట్ నమోదుచేసింది. ఇక కెప్టెన్‌గా కామన్వెల్త్ గేమ్స్‌లో సిల్వర్‌మెడల్‌సాధించడంలో కీలకపాత్రపోషించింది. ఇక మరిన్ని అవార్డులపరంగాచూస్తేగత ఏడాది టెస్టుల్లో టాప్‌ప్రదర్శనతో చెలరేగిన ఇంగ్లండ్ ఆటగాడు జానీ బెయిర్‌స్టో



ఔట్‌స్టాండింగ్ టెస్ట్ పెర్ఫార్మెన్స్ ఆఫ్‌ది ఇయర్ అవార్డు గెలిచాడు. ఇంగ్లండ్ టెస్టుకెప్టెన్ బెన్‌స్టోక్స్ వరుసగా మూడోసారి లీడింగ్‌క్రికెటర్ ఇన్‌ది వరల్డ్‌అవార్డు సొంతంచేసుకున్నాడు. గత ఏడాది బెన్‌స్టోక్స్ నాయకత్వంలో పది టెస్టుల్లో తొమ్మిదింటిలో గెలవడం విశేషం. అలాగే 2022 టి20 ప్రపంచకప్ ఫైనల్‌లో పాకిస్థాన్‌పై కీలక ఇన్నింగ్స్ ఆడి ఇంగ్లండ్‌ను విశ్వవిజేతగా నిలిపాడు. ఇక ఆస్ట్రేలియా బ్యాటర్ బెత్‌మూనీవరల్డ్ టాప్ వుమన్స్ క్రికెటర్ అవార్డును రెండోసారి కొల్లగొట్టింది.




## ఆర్సీబీ మాజీ కెప్టెన్‌కు మ్యాచ్‌ఫీజులో కోత

**బెంగళూరు, ఏప్రిల్ 18:** రాయల్‌ఛాలెంజర్స్ మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీకి ఐపిఎల్ నిర్వాహక కమిటీ జరిమానా విధించింది. చెన్నైసూపర్‌కింగ్స్‌తో బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో జరిగినమ్యాచ్‌లో విరాట్ మైదానంలోక్రమశిక్షణ తప్పాడు. సిఎస్కే బ్యాటర్ శివమ్ దూబే ఔట్ అయిన సమయంలో అతిగా సంబరాలుచేసుకుంటూ నోరుజారాడు. దాంతో ఆతని మ్యాచ్‌ఫీజులో 10శాతం కోతవిధించారు. మ్యాచ్‌లో ఇన్నింగ్స్ 17వ ఓవర్‌వేసిన పోర్నెల్ బౌలింగ్‌లో శివమ్‌దూబె 52పరుగులుచేసాడు. 27 బంతుల్లో రెండుఫోర్లు, ఐదు సిక్సులు కొట్టేందుకు యత్నించాడు. కానీ బాగా ఎత్తు వెళ్లిన బంతి బౌండరీలైన్‌కి సమీపంలో పీల్డింగ్‌లో ఉన్న మహ్మద్ సిరాజ్‌చేతుల్లోపడింది. బౌండరీలైన్‌క ఇసమీపంలో జాగ్రతగా నిలుచుని సిరాజ్ ఆక్యాచ్‌ను అందుకున్నాడు. దాంతో అప్పటివరకూ దూబేకి ధారాళంగా పరుగులు ఇచ్చిన ఆర్సీబీ బౌలర్లు ఊపిరితీసుకోగా కోహ్లీ గాల్లోకి పంచ్‌లు విసురుతూ అతిగా సంబరాలుచేసుకున్నాడు. ఈక్రమంలోనే ఆతడు నోరుజారినట్లు ఐపిఎల్ కమిటీ దృష్టికివెళ్లి

## తొలి ఆపిల్ స్టోర్ ప్రారంభం..

**ముంబై, ఏప్రిల్ 18:** భారత్‌లో ఆపిల్ తొలి రిటైల్ స్టోర్ ప్రారంభమైంది. కంపెనీ సిఇఒ టిమ్ కుక్ స్వయంగా తలుపులు తెరిచి కస్టమర్లను ఆహ్వానించారు. ముంబైలోని బాంద్రా కుర్లా కాంప్లెక్స్‌లో 'ఆపిల్ బీకేసీ' పేరిట ఈ స్టోర్‌ను ఏర్పాటు చేసిన విషయం విదితమే. భారత్‌లో వేగంగా విస్తరించేందుకు సిద్ధమైన ఆపిల్, అందులో భాగంగా రిటైల్ స్టోర్లను అందుబాటులోకి తీసుకొస్తోంది. రెండో స్టోర్ 'ఆపిల్ సాకేత్'ను ఢిల్లీలో తెరవనున్నారు. ముంబైలోని బాంద్రా కుర్లా కాంప్లెక్స్‌లోని రిలయన్స్ జియో వరల్డ్ డ్రైవ్ మాల్‌లో ఆపిల్ బీకేసీని ఏర్పాటు చేశారు. 20,800 చదరపు అడుగుల స్థలంలో ఏర్పాటు చేసిన ఈ స్టోర్‌లో కస్టమర్లు ఆపిల్ ఉత్పత్తులన్నింటినీ కొనుగోలు చేయొచ్చు. అలాగే ఇతర సేవలను కూడా పొందొచ్చు. ఈ స్టోర్‌ను ప్రారంభించడం కోసం కుక్ సోమవారమే ముంబైకి చేరుకున్నారు.



ఆపిల్‌కు ప్రపంచవ్యాప్తంగా 500 రిటైల్ స్టోర్లు ఉన్నాయి. భారత్‌లో విస్తరణకు భారీ అవకాశాలు ఉన్న నేపథ్యంలో ఆపిల్ ఇక్కడి మార్కెట్‌పై దృష్టిసారించింది. అందులో భాగంగా తయారీని చైనా నుంచి భారత్‌కు తరలిస్తోంది. విక్రయాలు సైతం భారీగా పుంజుకుంటున్న నేపథ్యంలో స్టోర్లను ప్రారంభించడం వల్ల మరింత మంది కస్టమర్లను ఆకర్షించే ప్రయత్నం చేస్తోంది. గత యేడాది సెప్టెంబరు నాటికి భారత్‌తో ప్రీమియం స్మార్ట్‌ఫోన్ విక్రయాల్లో ఆపిల్ వాటా 40శాతం. శాంసంగ్, వన్‌ప్లస్ కంటే కూడా ఇది అధికం. మరో వైపు మొత్తం ఆపిల్ ఉత్పత్తుల్లో మూడు శాతం భారత్‌లోనే తయారవుతున్నాయి. వీటిని వచ్చే కొన్నేళ్లలో ఐదు శాతానికి పెంచాలని కంపెనీ వ్యూహాలు రచిస్తోంది. భారత్‌లో ఫాక్స్‌కాన్, పెగాట్రాన్, విస్ట్రాన్ ఐఫోన్లను తయారు చేస్తున్న విషయం విదితమే. త్వరలో ఎయిర్‌పాడ్స్, ఐప్యాడ్స్‌ను కూడా ఫాక్స్‌కాన్ తయారు చేసే యోచనలో ఉంది.

## చాట్‌జిపిటికి పోటీగా ట్రూత్‌జిపిటి

**వాషింగ్టన్, ఏప్రిల్ 18:** కృత్రిమ మేధతో మానవాళికి ముప్పు పొంచి ఉందని బిలియనీర్ ఎలాన్ మస్క్ మరోసారి హెచ్చరించారు. చాట్‌జిపిటి తరహా చాట్ బాట్‌లు పక్షపాతంగా వ్యవహరించే ప్రమాదం ఉందని



హెచ్చరించారు. ఏఐ సాంకేతికత అభివృద్ధి కోసం మస్క్ ఎక్స్‌డాట్‌ఏఐ కార్ప్ పేరిట ఓ సంస్థను కూడా రిజిస్ట్రేషన్ చేసినట్లు నెవాడా బిజినెస్ ఫైలింగ్ ద్వారా తెలుస్తోంది. దీనికి ఆయన డైరెక్టర్‌గా, ఆయన సలహాదారు జేర్డ్ బిర్చల్ సెక్రటరీగా వ్యవహరించనున్నారు. ఏఐపై మార్క్ జుకర్‌బర్గ్, బిల్‌గేట్స్ వంటి టెక్ దిగ్గజాలతో పోలిస్తే మస్క్ భిన్నమైన అభిప్రాయాలను వ్యక్తంచేస్తూ వస్తున్నారు. చాట్‌జిపిటిని రూపొందించిన ఓపెన్ ఏఐలో తొలినాళ్లలోఇన్వెస్ట్‌చేసిన వాళ్లలో మస్క్‌కూడా ఒకరు.

తెలిపారు. ఇలాంటి వాటిని సమర్థంగా ఎదుర్కొనేందుకు తాను కూడా కృత్రిమ మేధ ఆధారిత చాట్‌బాట్‌ను తీసుకురానున్నట్లు వెల్లడించారు. ట్రూత్‌జిపిటి పేరిట తాను తీసుకురాబోయే ఏఐ చాట్‌బాట్, ప్రకృతి తత్వాన్ని అర్థం చేసుకుని వ్యవహరిస్తుందని తెలిపారు. ఇలా మానవాళిని అర్థం చేసుకునే ఏఐ వల్ల ఎలాంటి ముప్పు ఉండదని తెలిపారు. చాట్‌జిపిటికి సరైన పద్ధతిలో శిక్షణనివ్వడం లేదని, తద్వారా అది పక్షపాతంగా వ్యవహరించే అవకాశం ఉందని ఆరోపించారు. ఓపెన్‌ఏఐ ఇప్పుడు మైక్రోసాఫ్ట్‌కు అనుబంధంగా పనిచేస్తోందన్నారు. ఇక ఆ కంపెనీ ఏమాత్రం లాభాపేక్షలేని సంస్థ కాదని అన్నారు. ఏఐని కచ్చితంగా నియంత్రించాల్సిందేనని అభిప్రాయపడ్డారు. మొత్తం మానవాళినే నాశనం చేసే శక్తి ఏఐకి ఉందని

## తగ్గిన ప్రైవేట్ ఈక్విటీ పెట్టుబడులు

**ముంబై, ఏప్రిల్ 18:** దేశీయంగా ప్రైవేట్ ఈక్విటీ (పిఇ), వెంచర్ కేపిటల్ (విసి) ఫండ్స్ పెట్టుబడులు గత నెలలో 4 శాతం నీరసించాయి. 5.3బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. 2022 మార్చితో పోలిస్తే లావాదేవీలు కూడా 125 నుంచి 82కు పడిపోయాయి. ఐవిసిఎ, కన్సల్టెన్సీ సంస్థ ఇవై సంయుక్తంగా రూపొందించిన నివేదిక వెల్లడించిన అంశాలివి. వీటి ప్రకారం జనవరి–మార్చి త్రైమాసికంలో డీల్స్ 21శాతం తగ్గాయి. పెట్టుబడుల విలువ 13.3 బిలియన్ డాలర్లకు చేరింది. యుఎస్‌లో సిలికాన్ వ్యాలీ బ్యాంకు దివాలా అనిశ్చితికి దారితీసినట్లు ఇవై పార్టనర్ వివేక్ సోనీ పేర్కొన్నారు. దీంతో స్టార్టప్‌లకు నిధుల లభ్యత కఠినతరమైనట్లు తెలియచేశారు. అనిశ్చిత వాతావరణంలో స్టార్టప్‌ల విభాగంలో కన్సాలిడేషన్‌కు తెరలేచే వీలున్నట్లు అభిప్రాయపడ్డారు. నగదు అధికంగా ఖర్చయ్యే కంపెనీలు నిధులసమీకరణలో సవాళ్లు ఎదుర్కోవలసి వస్తుందని పేర్కొన్నారు. వెరసి సంస్థల మధ్య విలీనాలు, కొనుగోళ్ల వంటివి నమోదుకావచ్చని తెలియచేశారు. ప్రధానంగా వాటాల మార్పిడి ద్వారా బిజినెస్‌లు, కంపెనీల విక్రయాలు జరిగే అవకాశమున్నట్లు వివరించారు.



గత నెలలో డీల్స్ నీరసించడానికి కారణాలున్నట్లు నివేదిక పేర్కొంది. ప్రమోటర్లు ఆశించే ధర, ఇన్వెస్టర్లు ఆకస్తి చూపిన బిడ్స్ మధ్య వ్యత్యాసాలు ప్రభావం చూపినట్లుతెలియచేసింది. 2023 మార్చిలో 10 కోట్లకుపైగా విలువ గల 14 భారీ డీల్స్ జరిగాయి. వీటి విలువ 4.3బిలియన్ డాలర్లు. 2022 మార్చిలో 2.9 బిలియన్ డాలర్ల విలువై 13లార్జ్ డీల్స్ నమోదయ్యాయి. తాజా డీల్స్‌లో గ్రీన్‌కోఎనర్జీలో జిఐసి, ఎడిఐఎ, ఒరిక్స్ చేపట్టిన 70కోట్ల డాలర్ల పెట్టుబడులు, అదానీ గ్రూప్ కంపెనీలలో జీక్యూసి పార్టనర్స్ 1.3బిలియన్‌డాలర్ల ఇన్వెస్ట్‌మెంట్స్ ఉన్నాయి.

## కొరియన్ కంపెనీలతో వేదాంత గ్రూప్ టైఅప్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 18:** డైవర్సిఫైడ్ దిగ్గజం వేదాంతా గ్రూప్ తాజాగా 20 కొరియన్ కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకుంది. డిస్‌ప్లే గ్లాస్ తయారీ పరిశ్రమకు మద్దతుగా ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు వేదాంతా పేర్కొంది. తద్వారా




దేశీయంగా ఎలక్ట్రానిక్స్ తయారీ కేంద్రం అభివృద్ధికి తెరతీయనున్నట్లు తెలియ చేసింది. కొరియా ప్రభుత్వ నిధులతో అక్కడ ఇటీవల ఏర్పాటైన 2023 కొరియా వాణిజ్య షోకు వేదాంతా హాజరైంది. వాణిజ్యం, పెట్టుబడుల ప్రోత్సాహక సంస్థ కోట్రా ఏర్పాటు చేసిన ట్రేడ్ షలో భాగంగా కొరియన్ డిస్‌ప్లే గ్లాస్ కంపెనీలతో అవగాహనా ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు వేదాంతా సెమీకండక్టర్ విభాగం గ్లోబల్ ఎండి తెలియచేశారు. 50 కంపెనీలకుపైగా తమతో భాగస్వామ్యానికి ఆసక్తి చూపినట్లు వెల్లడించారు. ఇవి ఎలక్ట్రానిక్ మాన్యుఫాక్చరింగ్ వేల్యూ చైన్‌కు ఉపకరించనున్నట్లు వివరించారు.

## సెన్సెక్స్, నిఫ్టీలకు తప్పని నష్టాలు

**ముంబై, ఏప్రిల్ 18:** దేశీయ స్టాక్ మార్కెట్లుమంగళవారం కూడా నష్టాల్లోనే ముగిసాయి. ఉదయం స్వల్ప లాభాలతో ప్రారంభమైన సూచీలు కాసేపటికే నష్టాలోకిజారుకున్నాయి. ఏ దశలోనూ కొనుగోళ్ల మద్దతు లభించకపోవడంతో ఇంట్రాడే కనిష్టాలకు పడిపోయాయి. విద్యుత్, టెలికం రంగ షేర్లు సూచీలను కిందకు లాగాయి. చివరికి సెన్సెక్స్ 183.74 పాయింట్లు క్షీణించి 59,727.01 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 46.70 పాయింట్లు నష్టపోయి 17,660.15 పాయింట్ల వద్ద నిలిచింది. హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఇండస్ ఇండ్ బ్యాంకు, విప్రో, నెస్లే ఇండియా, సన్‌ఫార్మా, మారుతీ సుజుకీ, ఎల్అండ్‌టి, ఏసియన్ పెయింట్స్, టాటా స్టీల్, ఎస్‌బిఐ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, అల్ట్రాటెక్ సిమెంట్స్, రిలయన్స్, టైటాన్ కంపెనీ, బజాజ్ ఫైనాన్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఐసిఐసిఐ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, టెక్ మహీంద్రా, ఐటిసి షేర్లు నష్టాల్లో ముగిసాయి.

# వాణిజ్యం

## అవలోన్ టెక్నాలజీస్ ఐపిఒ డల్

**ముంబై, ఏప్రిల్ 18:** కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభమైన తర్వాత మార్కెట్లోకి వచ్చిన తొలి ఐపిఒ దేశీయ ఇన్వెస్టర్లను నిరాశపరచింది. మంగళవారం స్టాక్ ఎక్చేంజీల్లో అడుగు పెట్టిన స్టాక్ ఐపిఒ ధర కంటే తక్కువకు లిస్ట్ కావడంతో పెట్టుబడిదారులు నష్టాలపాలయ్యారు. దేశీయ స్టాక్ మార్కెట్లోకి ఎంట్రీ ఇచ్చిన అవలోన్ టెక్నాలజీస్ ఐపిఒ ఇన్వెస్టర్లను నిరాశపరచింది. ఈ క్రమంలో బిఎస్‌ఇలో కంపెనీ రూ.431 వద్ద లిస్ట్ అయింది. అవలోన్ టెక్నాలజీస్ షేర్లు లిస్టింగ్ ధర కంటే 1.16 శాతం తగ్గి రూ.426 వద్ద ట్రేడవుతున్నాయి. మధ్యాహ్నం సమయంలో అవలోన్ షేరు ధర రూ.396.65 వద్ద ట్రేడవుతోంది. ప్రీ–ఓపెనింగ్ సెషన్‌లో కంపెనీ షేర్లు 5శాతం వరకు పడిపోయాయి. కంపెనీ షేర్ల పరిస్థితిపై మార్కెట్ నిపుణులు మాట్లాడుతూ, కంపెనీ బలమైన, స్థిరమైన ఆర్థిక పరిస్థితులు కలిగి ఉందని వెల్లడించారు. అయితే పన్నుల తర్వాత ఆదాయాల్లో క్షీణత ఉందని తెలిపారు. పెట్టుబడుల విషయంలో ఎక్కువ రిస్క్ తీసుకునేందుకు సిద్ధంగా ఉన్న ఇన్వెస్టర్లు షేర్లను దీర్ఘకాలిక పెట్టుబడిగా పరిగణనించవచ్చని సూచించారు. వివరాల్లోకి వెళితే, అవలోన్ టెక్నాలజీస్ ఐపిఒ ఏప్రిల్ 3, 2023, తెరవబడుతుంది. రిటైల్ పెట్టుబడిదారుల కోసం ఏప్రిల్ 6 వంకు తెరచిఉంది. కంపెనీ తన ఐపిఒ కోసం ఒక్కో షేరు ధరను రూ.415 నుంచి రూ.436గా ప్రైస్‌బ్యాండ్‌ను నిర్ణయించింది. ఒక్కో లాట్‌లో రూ.2 ఫేస్ వ్యాల్యూ కలిగిన 34 షేర్లను కంపెనీ అందించింది. సబ్‌స్క్రిప్షన్ చివరి రోజున ఐపిఒ 2.34 సార్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. రిటైల్ కేటగిరీలో 0.88 రెట్లు, సంస్థాగత ఇన్వెస్టర్ల కేటగిరీలో 3.77 రెట్లు,




నాన్–ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లకేటగిరీలో 0.43 రెట్లు సబ్‌స్క్రిప్షన్ పొందింది. అయితే మంగళవారం మాత్రం షేర్లు 9శాతానికిపైగా క్షీణించాయి.

## 2 శాతం పెరిగిన పెట్రోల్, డీజిల్ అమ్మకాలు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 18:** వ్యవసాయ పనులు, పరిశ్రమల అవసరాలు, ట్రక్కుల ద్వారా రవాణా పెరగడంతో ఏప్రిల్ ప్రథమార్థంలో డీజిల్‌కు భారీ డిమాండ్ ఏర్పడింది. గతేడాది ఏప్రిల్ ప్రథమార్థంతో పోలిస్తే ఈ సారి డీజిల్ విక్రయాలు 15 శాతం పెరిగి 3.45 మిలియన్ టన్నులుగా నమోదయ్యాయి. నెలలవారీగా చూసినప్పునడు మార్చి ప్రథమార్థంలో నమోదైన 3.19 మిలియన్ టన్నులతో పోలిస్తే 8.4శాతం పెరిగాయి. ఇక పెట్రోల్ విషయానికి వస్తే ఏప్రిల్ 1–15 మధ్య కాలంలో అమ్మకాలు 2 శాతం పెరిగి 1.14 మిలియన్ టన్నులకు చేరాయి. నెలవారీగా చూస్తే మాత్రం 6.6శాతం మేర తగ్గాయి. కోవిడ్ పూర్వంతో 2020 పోలిస్తే ఏప్రిల్ ప్రథమార్థంలో పెట్రోల్ అమ్మకాలు 128 శాతం, డీజిల్ అమ్మకాలు 127 శాతం పెరిగాయి. వార్షికంగా వంట గ్యాస్ విక్రయాలు 5.7శాతం పెరిగి 1.1 మిలియన్ టన్నులకు చేరాయి. మరోవైపు ఏవియేషన్ కార్యకలాపాలు తిరిగి యథాప్రకారం ప్రారంభమైన నేపథ్యంలోగతేడాది ఏప్రిల్ ప్రథమార్థంతో పోలిస్తే తాజాగా విమాన ఇంధనం అమ్మకాలు 14 శాతం పెరిగి 2,84,600 టన్నులకు చేరాయి. నెలల వారీగా చూస్తే 3.8శాతం తగ్గినప్పటికీ, 2020తో పోల్చినప్పుడు 468 శాతం పెరిగాయి. పారిశ్రామిక కార్యకలాపాలు గణనీయంగా పుంజుకోవడం దేశీయంగా ఆయిల్ డిమాండ్‌కు ఊతమిస్తోందని పరిశ్రమవర్గాలు తెలిపాయి. ఇటుసర్వీసులు, అటు పరిశ్రమల నుంచి మద్దతుతో భారత్ స్థిరమైన వృద్ధి సాధించగలుగుతోందని తెలిపారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14